రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 | సంచిక : 08 | ఫిబ్రవరి - మార్చి 2022 | పేజీలు : 68



సాహిత్యవనంలో "మల్లి" 5

జంగారెడ్డి గారికి "అశ్రునివాళి" 8

కర్ణాటక రాజకీయ దిగ్గజం 14

## తొలి స్వాతంత్ర పోరాట యోధుడు

# ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి



**KOLANU VENKATESHWAR REDDY**
Honorable President
REDDY JAGRUTHI
RBN Founder



**BUTTEMGARI MADHAVA REDDY**
Founder President
REDDY JAGRUTHI
Contact : 9533099999

## REDDY JAGRUTHI FOUNDER MEMBERS



**KOTTAM MADHUSUDHAN REDDY**
Contact : 9000465027



**AKULA THIRUMAL REDDY**
Contact : 9000619911



**YEDLA UPPAL REDDY**
Contact : 9640663366



**YEDDANDI MADHUSUDHAN REDDY**
Contact : 9603059594



**NEERUDU DAYAKAR REDDY**
Contact :9494549806



**KOTHA VIDHYA REDDY**
Contact : 9121865877



**KANDADI RAJI REDDY**
Contact : 9052011115

## REDDY JAGRUTHI DISTRICT INCHARGE



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**MENDU SRIKANTH REDDY**
Contact : 9490906777



**PINNITI RANADHEER REDDY**
MEDCHAL INCHARGE



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781




**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE
Contact : 7997179133



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099



**VENNAM RAJITHA REDDY**
Karimnagar - Mahila Inhcarge



**KETHI REDDY SATHISH REDDY**
Contact : 7799855055



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE
Contact : 9618247111



**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599

# రెడ్డి జాగృతి
రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 06 ఫిబ్రవరి-మార్చి 2022



**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి
సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి
సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి
సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి
సెల్ : 94945 49806


**రెడ్డి బంధువులకు విన్నపం**

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మాసన పత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/–
3 సంవత్సరాలు – రూ. 1000/–

మరింత సమాచారం కోసం సంప్రదించండి.
ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439


Printed, Published & Owned By : **SWAPNA**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.


## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయ వ్యాసం | 04 |
| 2. | సాహిత్యవనంలో గుభాలించిన నేదురుమల్లి | 05 |
| 3. | జంగారెడ్డిగారికి అశృనివాళి (కవర్‌పేజీ కథనం) | 08 |
| 4. | ప్రజానాయకుడు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి | 09 |
| 5. | తొలి స్వతంత్ర్య పోరాటయోధుడు | 11 |
| 6. | రెడ్లవారసత్వ వెలుగు రామచంద్రారెడ్డి | 12 |
| 7. | కర్ణాటక రాష్ట్ర రాజకీయ దిగ్గజం | 14 |
| 8. | దేవిరెడ్డిగ్రామం వెనుక కథ | 16 |
| 9. | రెడ్డితనం పుణికిపుచ్చుకున్న సూరా | 17 |
| 10. | రాష్ట్రాల పాలనలో తెలుగు రెడ్లు | 19 |
| 11. | యువతకు ఆదర్శప్రాయుడు | 23 |
| 12. | తెలంగాణ సిగలో సమతా తరంగిణి | 24 |
| 13. | ప్రజాబంధూ...మేకపాటి గౌతమ్ రెడ్డి | 28 |
| 14. | ప్రజల మనిషి " ఎలిమినేటి" | 29 |
| 15. | వాలెంటైన్స్ డే కాదు | 30 |
| 16. | సామాజికాంశాలే నా నృత్య కళ | 31 |
| 17. | సెల్యూట్ శ్రీనివాస్ రెడ్డి | 34 |
| 18. | నిజాయితీకి నిలువెత్తు రూపం | 35 |
| 19. | మహిళాతేజం డికె.వెంకటేశ్వరమ్మ | 37 |
| 20. | మన కట్టమంచి రామలింగా రెడ్డి | 39 |


....ఇంకా మరెన్నో...కథనాలు


Send your Emails to Us
E-mail : reddyjagruthieditor2021@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

# అణచాలని చూస్తే...మరింత వేగంతో దూసుకొస్తాం...

"మీరు ఊహించినట్లు జరగలేదు...మేము తీసుకున్న పర్మీషన్లు రద్దు అయ్యాయి. అనుకొని ఉంటారేమో ఎవరొస్తారూ రోడ్లమీదకి...ఏం జరుగుతుంది ఈ ఉడత ఊపులకి అని...కానీ, మీ ఆలోచనలన్నీ తలకిందులయి...ప్రతీ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెడ్ల దండు కదిలింది. రాత్రి లేదు, పగలు లేదు... అహోరా త్రాదులు... పల్లె పల్లెలో ఉన్న రెడ్డి బంధువులతో మమేకమవుతూ.ప్రతి కార్యక్రమంలో మా ఆత్మీయుల బలాన్ని కూడగడుతూ సాగిన పోస్టర్ ఆవిష్కరణకే...మా సత్తా ఊహించి ఉంటారు...

హో.. కార్యక్రమం మా ఒక్కరికోసం కాదు..భవిష్యత్తు తరాల కోసం...మీ మెడలు వంచడం కోసం..పాదయాత్రతో మహోన్నత ఆశయాలను సాధించుకున్న మహాత్ముని దండియాత్ర స్ఫూర్తిగా పాదయాత్ర ద్వారా కార్యక్రమాలను, కార్యాచరణను మార్చుకుంటూ...

మన హక్కుల సాధనకోసం చేసే తొలి అంకంగా ఉప్పల్ నుండి జనగాం సభ వరకు జరిగేందుకు గ్రామస్థాయి మండల స్థాయి వరకు ,

గ్రామపంచాయితీ మొదలు జిల్లా స్థాయి వరకు ప్రతీ గ్రామంలోకి మా రెడ్డి జాగృతి టీమ్ సందర్శించి మద్ధతు కూడగట్టుకొని, ప్రశాంతమైన వాతావరణంలో, శాంతి యుతంగా ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన విధంగానే, మీ మాటను నిలబెట్టుకొని రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాదయాత్ర చేయాలనుకుంటే...ఒకప్పటి అసెంబ్లీ ముట్టడి, రెడ్డి సమర భేరికి కదిలివచ్చిన 5 లక్షలపైగా రెడ్డి బంధువులతో నిర్వహించిన కార్యక్రమాల గురించి గుర్తొచ్చి ఉంటుంది.



మేమేం అసాధ్యమైనది కోరడంలేదు... అందని ఆశల కోసం అర్రులు చాస్తున్నామా...? మీరు ఎన్నికలకు ముందు అచ్చోత్తిన ఎన్నికల మ్యానిఫెస్టోలో విషయాలన్నీ గుర్తు తెచ్చుకుంటే...ఈ విషయం అందులో భాగమే కదా...

అయినా ప్రజాస్వామ్య ప్రభుత్వపు నిర్ణయాన్ని గౌరవిస్తూ...మేము మా "ఆత్మగౌరవపు పాదయాత్ర"ను విరమించుకొని, జనగామ సభను శాంతియుతంగా నిర్వహించడానికి సన్నద్ధమయ్యాము.

దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఇచ్చే ర్యాజ్యాంగం మిగిలిన వారికి విస్తర్లేసి భోజనం వడ్డిస్తూ...మమ్ముల్ని మాత్రం చేయి విదిలించినట్లుగా...చూస్తున్నప్పుడు...అందరి ఫీజులు కూడా మేమే చెల్లించి మరి మీకు ఉద్యోగాలను సంపాదించి పెడుతున్నప్పుడు...మరి మా ఓట్ల లెక్కకు మాత్రం 1 కాకుండా 0.25 చొప్పున నాలుగు రెడ్డి ఓట్లను మిగిలిన వారి ఒక్క ఓటుగా ఎందుకు పరిగణించరనేది... నా డౌటనుమానం...ఓ... ఈ అనుమానం ఇప్పటిది కాదు..చదువుకునేప్పుడు పాత పుస్తకాలు ఇచ్చినప్పుడే మొదలయింది. ❊

# సాహిత్యవనంలో గుబాళించిన నేదురు మల్లి

నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 1935, ఫిబ్రవరి 20న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వాకాడులో జన్మించారు. భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలలో ఒకరైన జనార్ధన్ రెడ్డి 1992-94 కాలంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 లోకసభ ఎన్నికలలో విశాఖపట్నం లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.



ఇటీవల 2009, మార్చి 16న రాజ్యసభకు ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎన్నికయ్యారు. ఆయన భార్య నేదురుమల్లి రాజ్యలక్ష్మి 2004 శాసనసభకు ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొందారు.

నేదురుమల్లి జనార్దనరెడ్డి 1935, ఫిబ్రవరి 20న శేషమ్మ, సుబ్బరామిరెడ్డి దంపతులకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాకాడు గ్రామంలో జన్మించారు. నెల్లూరులో బి.ఏ., బి.ఎడ్. వరకు విద్యనభ్యసించారు.

1962, మే 25న రాజ్యలక్ష్మితో వివాహం జరిగింది. వారికి నలుగురు కుమారులు. భార్య రాజ్యలక్ష్మి 2004లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కూడా పొందినది.

1972లో రాజ్యసభ సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన జనార్ధనరెడ్డి ఆరేళ్ళ పాటు ఆ పదవిలో కొనసాగి ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (పిసిసి) కార్యదర్శిగా నియమించబడ్డాడు. 1978లోనే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో పదవి కూడా పొందినాడు. 1983లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చేవరకు ఆ పదవిలో ఉన్నాడు. 1988లో ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు.

1989లో మళ్ళీ రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, మంత్రిమండలిలో చోటు సంపాదించాడు. మర్రిచెన్నారెడ్డి రాజీనామా తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు జనార్దనరెడ్డి చేపట్టినాడు. 1992లో రాజీనామా చేసే వరకు ఈ పదవిలో ఉండి, 1998లో 12వ లోక్‌సభకు ఎన్నికయ్యాడు.

1999లో 13వ లోక్‌సభకు మళ్ళీ ఎన్నికయ్యాడు. ఈ కాలంలో అనేక పార్లమెంటరీ కమిటీలలో సభ్యుడిగా పనిచేశాడు. అతిముఖ్యమైన పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీకి 1999 నుండి మూడేళ్ళ వరకు ప్రాతినిధ్యం వహించాడు.

2004లో 14వ లోక్‌సభకు విశాఖపట్నం

నియోజకవర్గం నుండి ఎన్నికై మూడవసారి లోక్‌సభకు వెళ్ళినాడు. ఇదివరకు తన స్వంత నియోజకవర్గం రిజర్వ్‌డ్‌గా ఉండటంతో నెల్లూరు నుండి పోటీచేయడానికి వీలులేకపోగా, తాజాగా పునర్వి భజనలో జనరల్ స్థానంగా మారిన నెల్లూరు నుండి పోటీచేయాలని తలచిననూ జనార్ధనరెడ్డికి సీటి లభించలేదు. దీనితో కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా వెళ్ళవలసి వచ్చింది.

1991లో హైదరాబాదులో జరిగిన మతకల్లోలాలకు నైతిక బాధ్యత వహిస్తూ మర్రి చెన్నారెడ్డి రాజీనామా చేయగా ఆయన స్థానంలో కాంగ్రేస్ అధిష్టానం నేదురుమల్లి జనార్ధనరెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించింది.

పార్టీలో వివిధ ముఠాలను అదుపులో పెట్టడంలో సమర్ధుడైన జనార్ధనరెడ్డి పార్టీలో అసమ్మతిని అదుపుచేయటానికి అనేక చర్యలు చేపట్టాడు.

శాసనసభా సభ్యుల మద్దతు కూడగట్టుకోవటానికి వాళ్ళకు హైదరాబాదులోని సంపన్న ప్రదేశాలలో స్థలాలు మంజూరు చేశాడు.

టెలిఫోను బిల్లులకై ప్రత్యేక అలవెన్సులు, కార్లు కొనుక్కొవడానికి సులువైన ఋణాలు ఇప్పించాడు.

1992 జూన్‌లో సీటుకు ఐదు లక్షల చొప్పున కాపిటేషన్ ఫీజు వసూలు చేసుకునే ప్రైవేటు యాజమాన్యంలోని 20 ఇంజనీరింగు, వైద్య కళాశాలలకు పర్మిట్లు ఇవ్వాలని నిర్ణయించాడు.

ఈ విధంగా కళాశాలలను స్థాపించడానికి పర్మిట్లు పొందిన అనేక సంస్థలు సారా వ్యాపారులు, ఎక్సైజు కాంట్రాక్టర్లు, మంత్రులు పెట్టుబడి పెట్టినవే. వీటికి అనుమతులు మంజూరు చేయడానికి జనార్ధనరెడ్డి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశాడని వదంతులు వ్యాపించాయి.

ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యానికి తీర్పుగా ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం కళాశాలకు అనుమతులు మంజూరు చేయడంలో అనేక అవకతవకలు జరిగినట్టు నిర్ణయించి, అనుమతి జారీ చేస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వును రాజ్యంగ విరుద్ధమని కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత ప్రతిపక్షాలతో సహా సొంత పార్టీలోని అసమ్మతి వర్గాల నుండి తీవ్ర ఒత్తిడి రావడంతో జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. ఈయన స్థానంలో కోట్ల విజయభాస్కరరెడ్డిని కాంగ్రేసు అధిష్టానం ముఖ్యమంత్రిగా నియమించింది.

సెప్టెంబర్ 7 2007లన రిమోట్ కంట్రోల్ ద్వారా మావోయిస్టులు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కారు పేల్చివేయడానికి కుట్రపన్నగా జనార్ధన్ రెడ్డి, ఆయన భార్య రాజ్యలక్ష్మి ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు.

ఈ దుర్ఘటనలో ముగ్గురు కార్యకర్తలు మృతిచెందారు. నేదురుమల్లి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1992 మేలో తొలిసారిగా నక్సలైట్లపై నిషేధం విధించబడినందుకు ఆయన నక్సలైట్ల హిట్‌లిస్టులో ఉన్నారు. 2003లో కూడా ఇదే తరహా దాడి జరుపగా తప్పించుకున్నాడు.

2007 డిసెంబరులో తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం జనార్ధన రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేసింది.

♦1972లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు.

♦1978 నుంచి 84వరకు ఎమ్మెల్సీగా పనిచేశారు.

♦1978 నుంచి 83 వరకు రాష్ట్ర రెవెన్యూ, పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు.

♦1978-83 మధ్య విద్యుత్, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు.

♦1989లో వెంకటగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు

♦1989-90లో వ్యవసాయ, అటవీ, ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు.

♦1990 నుంచి 92 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

♦1998-99లో బాపట్ల నుంచి తొలిసారిగా ఎంపీగా ఎన్నికయ్యారు.

♦1999 ఎన్నికల్లో నరసరావుపేట ఎంపీగా ఎన్నికయ్యారు.

♦2004 ఎన్నికల్లో విశాఖ ఎంపీగా ఎన్నికయ్యారు.

♦2009లో రాజ్యసభకు ఎంపికయ్యారు.

♦2007లో నక్సల్స్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నారు.

నేదురుమల్లి జనార్దన్ రెడ్డి...పరిచయం అక్కర్లేని పేరు. నెల్లూరు జిల్లాలో ఓ మారుమూల గ్రామం వాకాడు నుంచి మొలకెత్తి అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయికి ఎగబాకి పరిమళించి సువాసనలు వెదజల్లిన నేదురు"మల్లి"..

రాష్ట్రంలో వివిధ పదవులతో పాటు ,ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవిని సైతం సమర్థంగా నిర్వహించారు. జనార్దన్ రెడ్డి గారితో నాకు మూడున్నర దశాబ్దాల అనుబంధం.ఆయనతో సాన్నిహిత్యం నెల్లూరునుంచి మొదలైంది.

1982 లో ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ గా వున్నప్పుడు ఆయన రెవెన్యూ మంత్రిగా వున్నారు. ఈనాడు అప్పట్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా వుండింది.సహజంగానే మేం కూడా ఆయనకు వ్యతిరేక వార్తలు రాయడానికి ఉత్సాహం చూపించే వాళ్ళం. అయినా ఆయన అవేవి మనసులో వుంచుకునే వారు కాదు.

నెల్లూరు వదిలి హైదరాబాద్ కు వచ్చాక కూడా మా మధ్య సాన్నిహిత్యం అలానే వుండింది.ఆయనకు ఎంత వ్యతిరేక వార్తలు రాసినా కూడా మీరేంచేస్తారయ్య..

మీ మేనేజ్ మెంట్ పాలసీ ప్రకారం నడవాల్సిందే కదా అనేవారు. ఆయన ముఖ్యమంత్రి అయినపుడు మొట్టమొదటి అపాయింట్మెంట్ నాదే..సిఎం ప్రత్యేక పౌరసంబంధాల అధికారిగా నా పేరు సూచించారు.

అది ఆయన విశాలదృక్పథానికి నిదర్శనం. ఆయన సిఎంగా వున్నది 17 నెలలే అయినా..పరిపాలన మీద పట్టు చూపించారు. నేదురుమల్లి దార్శనికతకు ఇదినిదర్శకంగా నిలిచింది. రాజకీయంగా కంటే బ్యూరోక్రసీలో ఆయనకు గట్టి పట్టువుండేది.

ఐఏఎస్ అధికారులంతాఆయనకు సన్నిహితంగా వుండేవారు. ఎంత పెద్ద అధికారైనా పొట్టి పేర్లతో పిలవడం ఆయనకు అలవాటు. అయినాఎవరూ ఏమనుకునేవారు కాదు.

❈

కవర్ పేజీ కథనం


## బీజేపీ తొలితరం నేత మాజీ ఎంపీ

# జంగారెడ్డి గారికి అశ్రు నివాళి

బీజేపీలో తీవ్ర విషాదం నెలకొంది. బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల జంగా రెడ్డి మృతి చెందారు. భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందారు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించారు జంగారెడ్డి.

బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల జంగా రెడ్డి యసు 87 సంవత్సరాలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జంగారెడ్డి తుదిశ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మృతికి పలువురు సంతాపం తెలిపారు.

వరంగల్ జిల్లాలో చందుపట్ల జంగారెడ్డి 18 నవంబర్ 1935 న జన్మించారు. ప్రస్తుతం హన్మకొండలో నివాసం వుంటున్నారు. సుదేష్మాను 1953లో వివాహం చేసుకున్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. ఈ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయినా జంగారెడ్డి విజయం సాధించారు.

భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి. రాజకీయాల్లోకి రాకముందు కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ టీచర్ గా పనిచేశారు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసంపై గెలిచి శాసనససభలో అడుగుపెట్టారు జంగారెడ్డి.

అనంతరం భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందారు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించారు జంగారెడ్డి.

పరకాలకు బదులుగా ఆయన శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎంచుకున్నారు. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం రిజర్వ్ కావడంతో ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన

పరకాల పక్కనేఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు.

1984 లో బీజేపీ 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం నుంచి ఏకే పాటిల్ అనే బీజేపీ నేత గెలిచారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి.

దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుంచే ఎంపికయ్యారు చందుపట్ల జంగారెడ్డి.

దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు.

ఆ విజయం చరిత్రపుటల్లో భద్రంగా ఉంది. 1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి మరణం పట్ల బీజేపీ నేతలు తీవ్ర సంతాపం తెలిపారు. ❋

## రెడ్డి బంధువులు చదవగలరు.

**2022 కొత్త సంవత్సరం నుండి మన రెడ్డి జాగృతి వెబ్‌సైట్‌లో మన గ్రంధాలయం పేరుతో ఉచితపుస్తకాలను అందుబాటులోకి తేవడం జరిగింది.**

## రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచ కుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.

2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❋

# ప్రజానాయకుడు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంకు చెందిన రాజకీయ నాయకుడు, మంత్రి. తెలంగాణ రాష్ట్ర సమితి తరపున నిర్మల్ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

2019 నుండి తెలంగాణ దేవాదాయ, న్యాయ, అటవీ శాఖల మంత్రిగా ఉన్నాడు. 2014 జనరల్ ఎన్నికల్లో బి.ఎస్.పి. అభ్యర్థిగా నిర్మల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. తర్వాత టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాదు లోకసభ నియోజకవర్గం నుండి 10వ, 14వ లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశాడు.

ఇంద్రకరణ్ నిర్మల్ జిల్లా, నిర్మల్ మండలం ఎల్లపల్లిలో 1949 ఫిబ్రవరి 16న జన్మించాడు. ఈయన తండ్రి నారాయణరెడ్డి. ఇంద్రకరణ్ నిజామాబాదులోని గిరిజ ప్రభుత్వ కళాశాలలో బి.కాం, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి చదివాడు.

1975 మే 4న విజయలక్ష్మితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు. ఉపాధ్యాయుడు, వ్యవసాయదారుడు. 1980ల ప్రారంభం నుండి క్రియాశీల రాజకీయాలలో ఉన్న ఇంద్రకరణ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ కూడా పనిచేశాడు. 1999 నుండి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ తరపున నిర్మల్ శాసనసభ నియోజకవర్గం సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2008లో ఉపఎన్నికల తర్వాత 14వ లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 10వ లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్నాడు. 2018లో నిర్మల్ శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.

భారత జాతీయ కాంగ్రెస్ తరపున ఆదిలాబాదు లోకసభ నియోజకవర్గం ఎమ్.పి.గా 10వ లోక్ సభ (1991-96), 2008లో 14వ లోక్ సభ ఉపఎన్నికలలో ఎన్నికయ్యాడు.

2 వే 1987-1 జూలై 1991ల మధ్య ఛైర్మన్ జిల్లా ప్రజా పరిషత్, అదిలాబాద్. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 2014లో కేసీఆర్ తొలి మంత్రివర్గంలో దేవాదాయ, గృహ నిర్మాణ, న్యాయశాఖల బాధ్యతలు నిర్వర్తించాడు.

2019లో కెసీఆర్ రెండవ మంత్రివర్గంలో దేవాదాయ, గృహ నిర్మాణ, న్యాయశాఖల, అటవీశాఖ మంత్రిగా ఉన్నాడు. ప్రత్యేక ఆసక్తి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు.

ఎమ్మెల్యే అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి రెండోసారి మంత్రివర్గంలో స్థానం లభించింది. నిర్మల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇంద్రకరణ్ రెడ్డి.. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీ గెలిచారు. 1981 లో ఆయన రాజకీయ ప్రస్థానం

( తరువాత భాగం 35 వ, పేజీలో )

# తొలి స్వతంత్ర్య పోరాటయోధుడు ఉయ్యాలవాడ

సుదీర్ఘకాలం పాటు సాగిన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో 1857 సిపాయిల తిరుగుబాటుకి ప్రత్యేక స్థానం ఉంది. అంతకు దశాబ్దకాలం ముందే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని తొలి స్వతంత్ర్య పోరాట యోధుడిగా కేంద్రం గుర్తించింది.

ఆయన 170వ వర్ధంతి సందర్భంగా 2017లో ఓ పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారని ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా తులసమ్మ 'బీబీసీ'కి తెలిపారు. ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ఈ స్టాంప్ విడుదలయ్యిందన్న ఆమె అది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగానికి గుర్తుగా చెబుతున్నారు.

అదే సమయంలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి తిరుగుబాటుని తొలి స్వతంత్ర్య పోరాటంగానూ, ఆయన్ను తొలి స్వతంత్ర్య సమరయోధుడిగానూ పేర్కొనడం పట్ల కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంశంపై రిటైర్డ్ చరిత్ర ప్రొఫెసర్ కోటేశ్వరరావు తన అభిప్రాయాన్ని బీబీసీతో పంచుకుంటూ.. "నారసింహ రెడ్డిగానే ఆయన్ని పిలవాలి. వాగ్గేయకారులందరూ అలానే ప్రస్తావించారు. ఆయన హక్కులు తొలగించిన మూలంగానే తిరుగుబాటు చేశారు.

ఉయ్యాలవాడ అనేది ఊరు పేరు. ఆయన ఇంటి పేరు మజ్జరి. అంతేగాకుండా ఆయన కన్నా ముందే అనేకమంది పాలెగాండ్రు తిరగబడ్డారు. బళ్లారిలో హరి నాయకన్ వారిలో ఒకరు. అంతేగాకుండా దివాకర్ నాయర్, కుద్రిత్ ఉల్లాఖాన్ వంటి అనేక మంది బ్రిటీష్ వారిని ఎదురించారు.

గురువప్ప నాయర్ కూడా కంపెనీ సైన్యానికి ఎదురుతిరిగారు. అలాంటి వారిలో కొంతమందిని ఉరితీసిన సైన్యం, పాలెగాండ్ర పోరాటాలను అణచివేసింది. కానీ నారసింహ రెడ్డికి [illegible]



(తరువాతి భాగం 21 వ, పేజీలో)

# రెడ్ల వారసత్వ వెలుగులు నింపిన రామ చంద్రా రెడ్డి

రామచంద్రారెడ్డి నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జన్మించారు. తండ్రి సుబ్బారెడ్డి, తల్లి కమలమ్మ. భార్య కమలమ్మ. తండ్రి మరణించగా మేనమామ దొడ్డా వెంకటస్వామి రెడ్డి గారింట పెరిగాడు. కావలిలో పాఠశాల విద్య మొదలు పెట్టాడు.

మద్రాసులోని పచియప్ప కాలేజీలో చదివి బి.ఎ. పట్టా పొందాడు. చిన్నవయసులోనే రాజకీయాలలో ప్రవేశించాడు. అప్పటికే బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ పార్టీగా జస్టస్ పార్టీ ఆవిర్భవించి వున్నది. ఆ పార్టీ కార్యకర్తగా బ్రిటీషు వారికి చేరువైనాడు.

**1919**లో వల్వేరు గ్రామ మునసుబుగా పని ప్రారంభించాడు. తరువాత బుచ్చిరెడ్డి పాలెం గ్రామమునసబుగా పని ప్రారంభించాడు. తరువాత బుచ్చిరెడ్డిపాలెం గ్రామ ప్రెసిడెంటుగా ఎన్నికైనాడు. తాలూకా బోర్డు మెంబరుగా పనిచేశాడు.

**1929**లో నెలూరు జిల్లా బోర్డు అధ్యక్షుడైనాడు. జిల్లా ఎడ్యుకేషన్ బోర్డు అధ్యక్షుడై చాలా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేశాడు. మద్రాసులో చదివే రోజులలో పెరియార్ రాచుస్వామి నాయకర్ ఉపన్యాసాలకు ఆకర్షితుడైనాడు. రామచంద్రారెడ్డి కాంగ్రెస్ కాకున్నా స్వరాజ్యవాది.

కళలు, సంస్కృతి పరిరక్షణకు తన జీవితంలో ప్రాముఖ్యతనిచ్చాడు. ఆయన మానవతావాది, దేశభక్తుడు. అన్నింటినీ మించి దయాళువు. భావ స్వేచ్ఛావాది. ప్రేమ, సత్యం, ఆయున ప్రాణవాయువులు.

**1924**లో జస్టిన్ పార్టీ తరపున మద్రాసు శాసనసభకు ఎన్నికలలో పోటీచేసి గెలుపొందాడు. జస్టిస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా ఎదిగాడు. మద్రాసు ప్రెసిడెన్సీలో ముఖ్యవ్యక్తిగా ఎదిగాడు.

**1930–87** మధ్యకాలంలో మద్రాసు రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిలుకు అధ్యక్షుడైనాడు. ఆయన నిష్పక్షపాతిగా వ్యవహరించి సభా సభ్యులందరి నుండి మన్ననలు పొందాడు.

ప్రభుత్వంలో ముఖ్యవ్యక్తిగా విషయ నిర్ణయాలలో ప్రముఖ వ్యక్తియైనాడు. విద్యా సంబంధిత విషయాలలో చొరవ చూపించాడు. విశాఖపట్టణంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తు స్థాపించి 10 అధ్యక్షునిగా చేసి నాటక కళారంగానికి సేవచేశాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ మెంబరుగా వ్యవహరించాడు మరియు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మొదటి పరిపాలక సంఘ సభ్యుడుగా పనిచేశాడు.

**1937**లో ల్యాండ్ రెవిన్యూ కమిటీ మొబరుగా నియమించబడి ప్రభుత్వ ల్యాండ్ రెవిన్యూ రికార్డుల నిర్మాణంలో కృషిచేశాడు. భూయాజమాన్య రికార్డుల నిర్మాణంలో శ్రద్ధచూచి ప్రభుత్వ భూములు, వ్యక్తుల భూముల విభాగ వివరాలను నమోదు చేయించుటలో ప్రభుత్వానికి మార్గదర్శకమైనాడు.

**1943**లో మద్రాను అగ్రికల్చరల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చేస్తూ సోమశిల, కావలి–కనుపూరు కెనాల్ సాధనకు కృషిచేశాడు. **1952** నాటికి ఆచార్య రంగా

రంగప్రవేశం, స్వతంత్ర పార్టీ ఆవిర్భావం జరిగింది. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రోద్యమం నడవటంలో ముందుండగా రాజకీయ కారణాల వలన స్వతంత్ర పార్టీ ఆవిర్భవించింది.

సి. రాజగోపాలాచారి, యు.ఆర్. మసాని, ప్రొఫెసర్ యన్.జి. రంగా స్వతంత్ర పార్టీ ముఖ్యనాయకులు. ఈ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు రామచంద్రారెడ్డి. మెటూరు ప్రాజెక్టు నేత పరిశ్రవుల కమిటీలలో సభ్యుడిగా వ్యవహరించారు. గోదావరి, కృష్ణా జిల్లాల్లోని ప్రజల ఆర్థిక విచారణ సంములో సభ్యులుగా పనిచేశాడు.

1952లో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి ఇండిపెండెంటుగా ఎన్నిక కాబడ్డాడు. పార్లమెంటులో నేషనల్ డెమోక్రాటిక్ పార్టీకి డిప్యూటీ లీడరైనాడు. నెల్లూరు ప్రజల వక్షాన నాలుగుసార్లు శాసనసభకు ఎన్నుకోబడ్డారు. శాసన సభా ధ్యక్షులుగా పనిచేసి పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రజలకు సేవ చేశాడు.

1969లో జపాన్‌కు వెళ్ళి అక్కడి వ్యావసాయిక విషయాలను అధ్యయనం చేశాడు. రామచంద్రారెడ్డి లలిత కళాభిమాని. ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు అధ్యక్షులుగా (విశాఖపట్టణం) కొంతకాలం పనిచేశాడు.

రామచంద్రారెడ్డి వ్యాపార రంగంలో కూడ ఉన్నాడు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ, నేషనల్ కెమికల్ ఇండస్ట్రీని మచిలీపట్నంలో స్థాపించాడు. ఇండియా సిమెంట్స్, మద్రాను వనస్పతి స్థాపించాడు. రెడ్డి వారసత్వాన్ని వెలుగులతో నింపిన రామచంద్రారెడ్డిని రెడ్డి సమాజం మరవదు. ❊

## సాహిత్యసేవలో రెడ్డి రాజులు

వనపర్తి సంస్థానంలో చాలామంది కవులు తమ పాండిత్యాన్ని ప్రదర్శించి, సన్మాన సత్కారాలు పొందారు. వారిలో ఒక కవి అక్షింతల సింగర శాస్త్రి. ఇతడు అక్షింతల సుబ్బాశాస్త్రి రెండవ కుమారుడు. ఇతని స్వస్థలం రేపర్ల అనీ, జటప్రోలు వద్ద అయ్యవారిపల్లె అనీ వేరువేరు చోట్ల వ్రాయబడింది.

ఇతను వనపర్తి స్థానాధీశుల ఆశ్రయంలో ఉండేవాడు. ఇతని రచనలు – అన్నపూర్ణాష్టకము, భాస్కర ఖండము, ద్వాదశ మంజరి, శ్రీశైల మల్లికార్జున పంచరత్నము మొదలగునవి.

ఇతడు తర్క వేదాంత పండితుడు. వెంకటగిరి, గద్వాల, అనంతగిరి, ఆత్మకూరు ఆస్థానాలలో కూడా సన్మానాలు పొందాడు. .స్వయంగా పాలకులైన బహిరీ పెద్ద గోపాలరావే గొప్ప విద్వాంసుడు.

' రామచంద్రోదయం ' అను శ్లేషకావ్యాన్ని, 'శృంగార మంజరి' అను భాణాన్ని సంస్కృతంలో రచించాడు. ' చంద్రాంగదోపాఖ్యానం ' రచించిన చింతలపల్లి సంజీవి, ' యాదవ భారతీయం ' రచించిన చెన్న కృష్ణయ్య, ' జగన్నాటకం ' అను యక్షగానాన్ని రచించిన ఏదుట్ల శేషాచలం అను కవులు ఈ ఆస్థానానికి చెందినవారే.

దక్కను సామ్రాజ్యంలో నిజాం పరిపాలనకు ముందు నుండి అంటే గోల్కొండ నవాబుల కాలం నుండి తెలంగాణలో దోమకొండ, బండలింగాపూర్, గద్వాల లాంటి తొమ్మిది సంస్థానాలు మనుగడలో వున్నాయి. ఈ సంస్థానాలన్నీ స్వాతంత్ర్యంగానే ఆయా ప్రాంతాల్లో స్థానిక పరిపాలనను కొనసాగించాయి.

**(తరువాత భాగం 18వ పేజీ )**

# కర్ణాటక రాష్ట్రంలో రాజకీయ దిగ్గజం..గాలి జనార్దన్ రెడ్డి

గాలి జనార్ధన్ రెడ్డి కర్ణాటకలో భారతీయ జనతా పార్టీకి చెందినవాడు, కర్ణాటకలో అత్యంత ధనవంతులైన రాజకీయ నాయకులలో ఒకడు. అతను బళ్లారి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా పనిచేశాడు. 2006 లో ఆయన శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు.



బి.ఎస్. యడ్యూరప్ప మంత్రివర్గంలో పర్యాటకం కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. బళ్లారి, ఓబులాపురం అక్రమ మైనింగ్ కుంభకోణంలో చిక్కుకున్నాడు. జ్యుడీషియల్ కస్టడీలో ఏళ్ల తరబడి జైల్లో ఉన్నారు.

జనార్ధన రెడ్డికి ఇద్దరు సోదరులు కరుణాకర రెడ్డి, సోమశేఖర రెడ్డి, ఒక సోదరి రాజేశ్వరి ఉన్నారు. అతను, అతని సోదరులు పారిశ్రామికవేత్తల నుండి ఒక దశాబ్దం కంటే తక్కువగా బళ్ళారి జిల్లాలోని స్థానిక ప్రభుత్వాన్ని ఆధిపత్యం వహించే రాజకీయ నాయకులలో తమని తాము మార్చుకున్నారు, వారికి రాష్ట్రంలో అత్యంత ధనవంతులైన ఇనుము ధాతువు నిక్షేపాలు కలిగిన భూమి ఉంది.

1999 లో జరిగిన లోకసభ ఎన్నికలలో రెడ్డి సోదరులు, సోనియా గాంధీ పై బళ్లారిలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సుష్మా స్వరాజ్ కోసం ప్రచారంలో పనిచేసినప్పుడు జనార్ధన రెడ్డి బాగా వెలుగులోకి వచ్చారు.

స్వరాజ్ ఓడిపోయినప్పటికీ, భారతీయ జనతా పార్టీ రాజకీయ నాయకుడుగా యొక్క పోషకుడిగా ఉన్నాడు, సుష్మా స్వరాజ్ బళ్లారిని తరచూ సందర్శించేవారు.

రెడ్డి సోదరులు ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో, ఛార్జిషీట్ దాఖలు చేసి, న్యాయవ్యవస్థకు పంపారు, స్వరాజ్ వారి నుండి దూరమయ్యారు, కానీ ప్రజల అవగాహన భిన్నంగా ఉంది. కర్నాటకలో బిజెపికి చెడ్డపేరు తెచ్చి, రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలను బహిర్గతం చేశారు.

2001 లో, బిజెపి మొదటిసారి బళ్లారిలో స్థానిక మున్సిపల్ ఎన్నికలను గెలుచుకుంది, 2004 లో కర్నాటక చరిత్రలో మొదటిసారి బిజెపి ఎంపీ, బిజెపి ఎమ్మెల్యేలు బళ్లారి నుండి గెలిచారు.

2005 లో బిజెపి మొదటిసారి బళ్లారిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేసింది. వరుసగా మూడుసార్లు విజయం సాధించింది. బిజెపి ఎంపీ సీట్లపై వరుసగా 3 సార్లు నిరంతరాయంగా గెలుపొందగా, జనార్ధనారెడ్డి చురుకుగా పాల్గొన్నారు.

2006 లో బిజెపి–జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని జనతానారెడ్డి, బి. శ్రీరాములు ప్రయత్నాలతో కేబినెట్

మంత్రిగా నియమించారు. 2006 లో జనార్దనా రెడ్డి తన చురుకైన పాత్ర కోసం, ఎమ్మెల్సీగా నియమించబడ్డారు. తరువాతి రోజు ముఖ్యమంత్రి హెచ్. డి. కుమారస్వామికి వ్యతిరేకంగా పోరాడారు.

ఆరోపణలు చేస్తూ, బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేసిన ఒక అవినీతి రాజకీయ నాయకుడని హెచ్.డి కుమారస్వామికి వ్యతిరేకంగా సాక్ష్యాలు ఇచ్చారు. బి.ఎస్.యడ్యూరప్పతో పాటు 2008 లో అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి ప్రచారం చేశారు.

బిజెపి ఒక పెద్ద పార్టీగా 110 సీట్లతో ఆవిర్భవించింది. మరోసారి జిజెఆర్ చొరవతో 5 స్వతంత్ర ఎమ్మెల్యే బిజెపి మద్దతుతో దక్షిణాదిలో ప్రభుత్వం ఏర్పడింది.పర్యాటక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మంత్రిగా జనార్ధన రెడ్డికి కేటాయించబడింది.

కడపలోని వెనుకబడిన జిల్లాలో బ్రాహ్మణి ఇండస్ట్రీస్ ( స్టీల్ ఉత్పాదక విభాగం) ఏర్పాటు చేసిన గాలి జనార్ధన్ రెడ్డి 10000 మంది వ్యక్తులకు నేరుగా, పరోక్షంగా ఉపాధి కల్పించాలని తలచారు.

గాలి జనార్ధన్ రెడ్డి కుటుంబం, వారి గ్రూప్ కంపెనీలు బ్రహ్మని ఇండస్ట్రీస్ యొక్క ప్రధాన ప్రమోటర్లు. బ్రహ్మని ఇండస్ట్రీస్ స్థాపించటం కూడా కడప జిల్లా వెనుకబడిన ఆ ఏరియా అభివృద్ధికి ఒక మంచి ఉద్దేశంతో, ఉద్దేశపూర్వకంగా ఏర్పాటు చేసిన గాలి జనార్ధన్ రెడ్డి ఉపాధి కల్పించాలని తలచారు.

బళ్లారి ప్రాంతంలోని ఈ ఇనుము ధాతువు చట్టవిరుద్ధంగా ప్రభుత్వానికి అతి తక్కువ రాయల్టీలు చెల్లించిన తరువాత అక్రమంగా ఖనిజాలుకరుణాకర రెడ్డి, జనార్ధన రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రధాన అక్రమంగా అటవీ భూములను, అటవీ భూములను ఆక్రమించటం, ఇనుప ఖనిజం యొక్క మార్కెట్ ధరలకు సంబంధించి రాష్ట్ర గనుల రాయల్టీలు భారీగా చెల్లించటం, ప్రభుత్వం గనుల సంస్థల క్రమబద్ధమైన బళ్లారీ మైదానంలోని లోకాయుక్త ఎక్కువ మొత్తంలో ఉల్లంఘనలు కారణమైన ఒక నివేదిక ఖరారు చేయబడింది, సెంట్రల్ సర్కిల్లో ఆదాయపన్ను శాఖ యొక్క కమిషనరేట్ నుండి ఇన్పుట్లతో తయారు చేయబడింది.

2009 లో, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా నియమించిన సెంట్రల్ సాధికారత కమిటీ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి వ్యతిరేకంగా చర్య తీసుకుంది.

మైనింగ్ కుంభకోణాల నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేసి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గాలి దగ్గర నుంచి రెండు హెలికాప్టర్లు, రూ. 10 కోట్ల రెండు లగ్జరీ కార్లను పోలీసులు సీజ్ చేశారు. కేసులో ఎఫ్ఐఆర్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసింది.

ఓఎంసీ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ హైదరాబాద్ విభాగం గాలి జనార్ధనరెడ్డి అరెస్టు చేయడం ఆంధ్ర సరిహద్దు దాటి కర్ణాటకలో కూడా మైనింగ్ తవ్వకాలు జరిపారనే ఆరోపణలపై గాలి జనార్ధన్ రెడ్డి దాదాపు 4 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై విడుదలైడు.

బాగేపల్లి సుంకులమ్మ ఆలయం తొలగించిన తరువాత నుంచి కష్టాలు అన్నీ వచ్చాయి అని ప్రచారంలో ఉంది.

❊

# దేవిరెడ్డిగ్రామం వెనుక కథ తెలుసుకుందాం...రండి

నల్గొండ జిల్లా నారాయణ్ పూర్ మండలం దేవిరెడ్డి బంగ్లా. దేవిరెడ్డి గూడెం అని కూడా పిలుస్తారు. రెడ్లపేర్లతో తెలుగు ప్రాంతాల్లో వేలకొలది గ్రామాలు ఉన్నాయి. వివిధ కాలాల్లో కొందరు రెడ్లు నిర్వర్తించిన న్యాయం , కొనసాగించిన ధర్మ పాలన, చేసిన త్యాగాలు, గ్రామ నిర్మాణాలకు దోహదపడ్డాయి.

ఈ క్రమంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భూదానశీలి, మద్ది నారాయణరెడ్డి గారు తన తాత దేవిరెడ్డి గారి పేరు మీద " దేవిరెడ్డి గూడెం " నిర్మించారు.



తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థగా పేరొంది, ఐఏఎస్ ఎపిఎస్ లను డాక్టర్లను ఇంజనీర్లను తయారుచేసిన చౌటుప్పల్ సర్వేల్ గురుకుల పాఠశాల కోసం 45 ఎకరాలు దానంగా ఇచ్చిన మద్ది నారాయణరెడ్డి

తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, మునుగోడు మండలం వెల్మకన్నె గ్రామం మద్ది నారాయణరెడ్డి సొంత ఊరు . వీరు స్వతహాగా 400 ఎకరాల భూస్వామి. తల్లి తరుపున 120 ఎకరాలు, భార్య తరుపున 100 ఎకరాలు సంక్రమించాయి. తల్లిదండ్రులకి ఒక్కటే కొడుకు కావడంతో మొత్తం 600 ఎకరాల ఆసామీ అయ్యాడు.

ఈ 600 ఎకరాలులో 550 ఎకరాల వరకు వివిధ సందర్భాలు పురస్కరించుకుని దాన ధర్మాలే చేసాడు. వెలమకన్నె గ్రామానికి చెందిన మద్ది నారాయణరెడ్డి మొదటి నుండి సామజిక సేవలు దానధర్మాలు కొనసాగిస్తూ వస్తున్నాడు.

అమ్మమ్మ గారి ఊరుతో కూడా వీరికి అనుబంధం ఉన్నది. తాతగారి గారి ఆస్తి తన వాటగా 120 ఎకరాలు సంక్రమించిగానే ఒక ప్రయోజనార్థం ఉపయోగించాలి అనుకున్నాడు.

గ్రామంలో ఇండ్లు లేని పేదలు ఆరుబయట తాత్కాలిక గుడిసెలు వేసుకుని నివసించడం, వారి ఇబ్బందులు, గ్రామాలను వదిలి వెళ్తున్న పరిస్థితులు చూసాడు.

వాళ్ళకోసం ఇంటికి ఇంత స్థలాన్ని కేటాయిస్తూ తాత గారి పేరు మీద గ్రామం నిర్మించాలి అనుకున్నాడు. తన సంకల్పానికి శ్రీకారం చుట్టాడు. అదే ఇప్పుడు దేవిరెడ్డి గూడెం. ❇



# రెడ్డి తనం పుణికి పుచ్చుకున్న వ్యక్తి నూరా పాపిరెడ్డి

నూరా పాపిరెడ్డి గారిది ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం, నూరావారిపాలెం గ్రామము. తండ్రి మాలకొండయ్య, తల్లి కొండమ్మ, భార్య సీతారావమ్మ. పాపిరెడ్డి తండ్రి వెలిగండ్లలో 1937లో "హిందూ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల" నెలకొల్పి అందులో హెడ్మాస్టరుగా కొన్నాళ్ళు ఆ గ్రామంలో పోస్ట్ మాస్టరుగా కొన్నాళ్ళు గ్రామమునసబుగా కొన్నాళ్ళు పనిచేశాడు. కనుక వెలిగండ్లలో స్థిరపడ్డారు.



పాపిరెడ్డికి ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులున్నారు. అందరిలోకి పెద్దవాడు పాపిరెడ్డి. పాపిరెడ్డి 1939లో ఎలిమెంటరీ స్కూలు విద్య, 1942 నుండి కనిగిరిలో హైస్కూలు విద్య, 1945లో ఎస్.ఎస్.ఎల్.సి. 1947లో నెల్లూరు వి.ఆర్. కాలేజిలో కాలేజి విద్య (యన్.ఎ.), ఆ తరువాత మద్రాసులో ఇంజనీరింగ్ చదివాడు.

చిన్నతనం నుండి వామపక్ష భావజాలంతో వుండి, విద్యార్థిగా వున్న రోజుల్లో కమ్యూనిస్టు నాయకులతో, సంఘాలతో పరిచయాలు కలిగి 1945లో కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం తీసుకున్నాడు.

కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలే ఆయనకు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, గుజ్జుల యల్లమందా రెడ్డి, ఎ.కె. గోపాలన్, పుచ్చలపల్లి సుందరయ్య వగైరా పెద్దలతో పరిచయాలు కలిగాయి. ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేశాడు.

యువకులతో, పేదప్రజలతో కలిసి ఉద్యమాలు చేశాడు. ఫ్యూడల్ వ్యవస్థపై పోరాటం చేశాడు. కమ్యూనిస్ట్ పార్టీ చీలిన తర్వాత సి.పి.ఐ.(యమ్)కు చెంది ఉద్యమాలు చేశాడు. ప్రకాశం జిల్లా సి.పి.ఐ.(యం) సెక్రెటేరియట్ సభ్యుడైనాడు. కనిగిరి తాలుకా కమిటీ సభ్యుడైనాడు.

ప్రతి సెకండను పార్టీ కోసం వెచ్చించాడు. గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలతో సంచరించాడు. ముఖ్యంగా యువకులు, రైతులు. ఈ క్రమంలో పోలీసులు, అరెస్టులు, నిర్బంధాలు, జైలుజీవితం అనుభవించాడు. పార్టీ కోసం పర్యటనలు, పోరాటాలు చేశాడు. ఆ పార్టీ సంప్రదాయాల ప్రకారమే 7-8-1952న వివాహం చేసుకున్నాడు.

1962లో ఉదయగిరి శాసనసభా నియోజకవర్గం నుండి, 1967లో కనిగిరి శాసనసభా నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీకి పోటీచేసి ఓడిపోయాడు. కాని అలుపెరుగక ప్రజల్లో మమేకమై వారి బాధలు పంచుకున్నాడు.

1972లో కనిగిరి శాసనసభా నియోజకవర్గం

నుండి స్వతంత్రుడుగా పోటీచేసి గెలిచాడు. అప్పటి ప్రాంతీయ రాజకీయాలలో ఆ చర్య అవసరమైంది. 1978 వరకు యం.ఎల్.ఎ.గా పనిచేశాడు. ఆయా ఎన్నికల సందర్భాలలో ఇల్లు తప్ప మిగతా ఆస్తి మొత్తం కరిగి పోయింది.

శాసనసభ్యుడు కాకముందున, ఆ తరువాత కూడ కృష్ణా జలాల కోసం, వెలుగొండ ప్రాజెక్టు కోసం, మార్కాపురం, కంభం, కనిగిరి, పొదిలి తదితర ప్రదేశాలకు త్రాగునీరు, సాగునీటికోసం ఉద్యము చేశాడు. పత్తి, పొగాకు రైతుల బాధలపై ప్రభుత్వాలను ప్రశ్నించాడు.

యు.ఎల్.ఎ.గా తనకు సాతవని ఏమీలేదు. ఆ సమయంలో కనిగిరికి ఆర్.టి.సి. బస్సు డిపో తెచ్చాడు. మోపాడు రిజర్వాయర్ క్రింద అనాయకట్టు భూముల వారికి అవరాధం లేకుండా ఆయకట్టు భూములకు వలె సాగునీరివ్వంచాడు.

కావూరు రోడ్డు పనులు, మైనర్ ఇరిగేషన్ పనులు, దళితుల భూముల పట్టాల పనులు చేపట్టాడు. బి.సి. మరియు యస్.సి. సంక్షేమ కమిటీల సభ్యుడుగా చేశాడు. జిల్లా అభివృద్ధి సంస్థ సభ్యునిగా ప్రభుత్వం పై రైతులు, కూలీల సంక్షేమానికి వత్తిడి తెచ్చి సాధించాడు.

శాసనసభ్యునిగా తనకు వచ్చే పెన్షన్ ను కూడ పార్టీకోసం త్యాగం చేశాడు. ఒంగోలులోని సుందరయ్య భవనం పై అంతస్తు నిర్మాణానికి సొంత డబ్బు వినియోగించాడు.

పార్టీ ఏదైనా త్యాగం తన విధానం. ఆస్తి, డబ్బ, కాలం, ఆరోగ్యం అన్నింటినీ ప్రజలకోసం వినియోగించాడు. ఆ సంతృప్తే ఆయన ధనం. అందుకే ఆయన రెడ్డి తనం వుణికి పుచ్చుకున్న వ్యక్తిగా గౌరవ మర్యాదలు పొందాడు. ఆయన ప్రజల మనిషి. రెడ్డి మనిషి.

(13 వ,పేజీ తరువాత...)

ప్రజల నుండి అన్ని రకాలయిన పన్నులు వసూలు చేసే అధికారం పూర్తిగా సంస్థానాధీశులకే వుండేది.

అసఫ్‌జాహీల పాలనలో కూడా సంస్థానాధీశులు వారితో మంచి సంబంధాలు కొనసాగించడంతో నిజాం రాజు వారి అధికారాలను తగ్గించలేదు, వారిని కదిలించలేదు. నిజాంకు కట్టాల్సిన కప్పాన్ని టంచనుగా ఏయేటికాయేడు వారు కట్టడం వల్ల ప్రత్యేక పోలీస్, రెవెన్యూ పాలనకు సంబంధించిన ముఖ్య అధికారాలన్నీ వారి చేతుల్లోనే వుండేవి.

'వనపర్తి' సంస్థానం నిజాం రాజ్యంలోని అన్ని సంస్థానాల్లోకెల్లా అత్యంత కీలక సంస్థానం. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి కీర్తి కిరీటం.

500 సంవత్సరాల గొప్ప వైభవోపేతమైన చరిత్రను తనలో ఇముడ్చుకున్న వనపర్తి సంస్థానంలో పాతపల్లె, సూగూరు, కొత్తకోట, శ్రీరంగపురం, పెద్దగూడెం, వెంకటాపురం, జంగమాయి సహా 178 గ్రామాలు వుండేవి.

కొన్ని వందల సంవత్సరాల పాటు సంస్థానంగా వున్నా 1807వ సంవత్సరంలోనే 'వనపర్తి' జిల్లాకు మూలకేంద్రంగా మారింది. నాటికే వనపర్తి సంస్థానం 605 చ.మైళ్ళ విస్తీర్ణంలో వుండేదంటే ఆ సంస్థానం ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. 178 గ్రామాలకు మూల కేంద్రమైన ఈ సంస్థానానికి ఉత్తరాన నిజాం పాలన కింద వున్న నాగర్‌కర్నూల్ ప్రాంతం,

# తెలంగాణ – ఆంధ్రప్రదేశ్‌లో పాలనలో మన రెడ్లు

**తెలంగాణ మంత్రివర్గంలో రెడ్లు :**

ఇంద్రకరణ్ రెడ్డి అల్లోల (నిర్మల్), విఠల్ రెడ్డి గడ్డం(ముథోల్),ఆశన్నగారి జీవన్ రెడ్డి(ఆర్మూర్), పోచారం శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ), రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ (నిజామాబాదు), వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ), దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి),పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్), భూపాల్ రెడ్డి (నారాయణ్ ఖేడ్), మదన్ రెడ్డి (నర్సాపూర్), జగ్గారెడ్డి (సంగారెడ్డి), మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), సీహెచ్ మల్లారెడ్డి (మేడ్చల్), బేతి సుభాష్ రెడ్డి(ఉప్పల్), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), దేవిరెడ్డి సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్), సబితా ఇంద్రా రెడ్డి (మహేశ్వరం)కె.మహేష్ రెడ్డి(పరిగి), పి.రోహిత్ రెడ్డి(తాండూర్), పట్నం నరేందర్ రెడ్డి(కొడంగల్),ఎస్.రాజేందర్ రెడ్డి(నారాయణపేట), సీహెచ్.లక్ష్మారెడ్డి(జడ్చర్ల), ఆలె వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(వనపర్తి), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి(గద్వాల్), మర్రి జనార్దన్ రెడ్డి (నాగర్ కర్నూల్), బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్), శానంపూడి సైదిరెడ్డి (హుజూర్ నగర్), జి.జగదీశ్ రెడ్డి(సూర్యాపేట), కంచర్ల భూపాల్ రెడ్డి (నల్గొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), పైళ్ల శేఖర్ రెడ్డి(భువనగిరి), ఎం.యాదగిరి రెడ్డి(జనగాం), పెద్దిసుదర్శన్ రెడ్డి (నర్సంపేట), చల్లా ధర్మా రెడ్డి(పరకాల), గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి), కె.ఉపేందర్ రెడ్డి(పాలేరు).

**ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో రెడ్లు :**

రెడ్డి శాంతి (పాత పట్నం ), తిప్పల నాగి రెడ్డి (గాజువాక ), అన్నం రెడ్డి అదీప్ రాజ్(పెందుర్తి ), డాక్టర్ సతి సూర్యనారాయణ రెడ్డి (అనపర్తి ), ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (కాకినాడ ), చర్ల జగ్గి రెడ్డి (కొత్తపేట్ ), ఆదిరెడ్డి భవాని ( రాజమండ్రి సిటీ ), ఆళ్ళ రామకృష్ణ రెడ్డి ( మంగళ గిరి), గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( నరసరావుపేట ), కాసు మహేష్ రెడ్డి (గురజాల), పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి (మాచర్ల), బాలినేని శ్రీనివాస్ రెడ్డి (ఒంగోలు), మాగుంట మహీధర్ రెడ్డి (కందుకూర్), కుందూర్ నాగార్జున రెడ్డి (మార్కాపురం), రామిరెడ్డి ప్రతాప కుమార్ రెడ్డి (కావలి), మేకపాటి గౌతమ్ రెడ్డి (ఆత్మకూర్ ), నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి (కోవూర్), కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూర్ రూరల్ ), కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి (వెంకట గిరి), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి),మేడ వెంకట మల్లికార్జున రెడ్డి (రాజంపేట), గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి), వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల), పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(కమలాపురం), మూలే సుదీర్ రెడ్డి (జమ్మలమడుగు), రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (పోద్దుటూర్), సెట్టిపల్లి రఘురామి రెడ్డి (మైదుకూరు), గంగుల బ్రిజేంద్ర రెడ్డి( ఆళ్లగడ్డ), శిల్ప చక్రపాణి రెడ్డి(శ్రీ శైలం), కాటంసాని రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), శిల్ప రవిచంద్ర రెడ్డి (నంద్యాల), కాటసాని రామి రెడ్డి ( బనగానపల్లె), బుగ్గన రాజా

రెడ్డి (ధోన్), కె. చెన్నకేశవ రెడ్డి (ఎమ్మిగనూర్), వై. బాలనాగి రెడ్డి (మంత్రాలయం), వై. సాయి ప్రసాద్ రెడ్డి (ఆధోని), కాపు రామచంద్ర రెడ్డి (రాయదుర్గ్),వై. వెంకటరమణ రెడ్డి (గుంతకల్), అనంత వెంకట్రామి రెడ్డి (అనంతపూర్ అర్బన్), తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి (రాప్తాడు), దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి (పుట్టపర్తి), కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి (ధర్మవరం), పివి సిద్దా రెడ్డి (కదిరి), పెద్దిరెడ్డి ద్వారకానాద్ రెడ్డి (తంబల్లపల్లె ), చింతల రామచంద్ర రెడ్డి (పీలేరు), పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి (పుంగనూర్), డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి), భూమన కరుణాకర్ రెడ్డి (తిరుపతి), బియ్యపు మధుసూదన్ రెడ్డి (శ్రీకాళహస్తి). ❉

# ప్రజాకవి యోగివేమా రెడ్డికి అక్షరాల గుడి

ఆయన పద్యాలు చదువుకోని తెలుగు విద్యార్థి ఉండరు. అప్పట్లో చదువురాని వారికి కూడా అలవోకగా ఆయన పద్యాలు కంఠస్తం. ఎన్నో జీవనసత్యాలను పద్యాలుగా మనకందించిన యోగి "వేమన".

వందల ఏళ్ల నాడే అన్నిమతాల డాంబికా చారాలనూ, మూఢనమ్మకాలనూ కడిగిపారేసిన యోగులు కలకలాం పూజ్యనీయులే. అలాంటి యోగికి గుడికట్టి ఆరాధిస్తున్న ఊరి గురించి తెలుసుకుందాం.అనంతపురం జిల్లా గాండ్లపెంట మండలం కటారుపల్లి వాసులు 'వేమన గుడి' నిర్మించారు. 1789 ప్రాంతంలో ఆయన తమ ఊరిలోనే జీవ సమాధి అయ్యారన్నది అక్కడివారి విశ్వాసం. దీనిపై చాలా అభ్యంతరాలున్నప్పటికీ, ఆ ఊరిజనం మాత్రం వేమనకు గుడి కట్టి ఆరాధిస్తున్నారు ఇది యదార్ధం.

అందుకే కటారుపల్లిలో దాదాపుగా ప్రతీ ఇంటిలో ఒక్కరికైనా వేమన పేరు పెట్టుకొని అభిమానాన్ని చాటుకుంటారు. ఆలయ ప్రాంగణంలోని భవన ప్రాకారాలపై 150కు పైగా వేమన పద్యాలు చెక్కారు. వాటిలో మనకు తెలియని చాలా పద్యాలూ ఉంటాయి.

ఇక్కడిలాగే కదిరికి 13కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రం నల్లచెరువులో కూడా వేమనకు ఒక ఆలయం ఉంది. కటారుపల్లిలో సజీవ సమాధి అయిన తరువాత లేచి ఆయన ఇక్కడికి వెళ్లినట్లు నమ్మకం. అందుకే అక్కడ గుడి కట్టినట్టు చెబుతారు. బెంగుళూరుకు చెందిన నారాయణ రెడ్డి వేమన తత్వం, వేమన భావాలు ప్రజలకు దగ్గర చేయటానికి ఎంతో కృషి చేస్తున్నారు. అందులో భాగంగా బెంగళూరులో, అలాగే కటారుపల్లి గ్రామంలో కూడా 'యోగివేమన ఆశ్రమం' నిర్మించారు. దీనికి 'విశ్వవేమన కొండ' అని నామకరణం చేశారు.

కదిరి శ్రీ లక్ష్మీనరసింహుని దర్శించుకోవడానికీ, పుట్టపర్తికీ వచ్చే భక్తులూ పర్యాటకులూ ఇక్కడికీ వస్తున్నారు. ఆ సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో రాష్ట్ర పర్యాటక శాఖ కూడా ఈ ఊరిపై దృష్టి సారించింది. 2కోట్ల రూపాయలతో కటారుపల్లిలో కాలేజీ, హోటల్, పార్క్ నిర్మాణాలు పూర్తి చేసింది.

ఈ ఆలయానికి నిత్యం అనంతపురం కర్నూలు, కడప, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, కృష్ణా జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆదివారం, మంగళవారం వీరి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రతీ యేడాది శ్రీరామనవమి సమయంలో మూడు రోజుల పాటు వేమన తిరునాళ్లు వైభవంగా సాగుతాయి. ❉

(11వ, పేజీలోని భాగం తరువాత )

కంపెనీ బాధిత పాలెగాండ్రు కూడా కలిసి వచ్చారు. దాంతో పోరాటం గిద్దలూరు ప్రాంతం వరకూ విస్తరించినా చివరకు కడప కలెక్టర్ కాక్రేన్ కుయుక్తులకు అరెస్టయ్యి, నారసింహ రెడ్డి
ఉరి తీయబడ్డారు.

కనీసం తొలి పాలెగాండ్ర పోరాటం కూడా కాని విషయాన్ని తొలి స్వతంత్ర్య పోరాటం అనడం సరి కాదు. అప్పటి వరకూ ప్రస్తావనలో కూడా లేని అంశాన్ని 'భారత మాత' అంటూ ప్రస్తావించడం సమంజసం కాదు" అన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రపై పలు పరిశోధనా గ్రంథాలు వచ్చాయి. హంగేరికి చెందిన కేథరిన్ గెగ్ అనే చరిత్ర పరిశోధకురాలు భారతీయ రైతాంగ ఉద్యమాలపై చేసిన పీహెచ్‌డీ గ్రంథంలో
ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గురించి ప్రస్తావించినట్టు తంగిరాల రచనలో పేర్కొన్నారు.

అంతకుముందు గత ఒకటిన్నర శతాబ్దం పాటు ఆయన చరిత్ర పూర్తిగా జానపదుల పాటల రూపంలో ప్రచారంలో ఉంది. రేనాటి ప్రాంతంగా పిలుచుకునే నంద్యాల ప్రాంతంలో పలువురు కళాకారులు వివిధ పాటల్లో నరసింహారెడ్డి వీరత్వాన్ని కీర్తించడం నేటికీ కనిపిస్తుంది.నరసింహారెడ్డికి పంచకళ్యాణి గుర్రం
ఉండేది.

ఈస్ట్ ఇండియా కంపెనీతో యుద్ధానికి దిగిన నరసింహారెడ్డి తన పరిపాలనను గిద్దలూరు మండలం కొత్తకోట నుంచి సాగించారని స్థానికులు చెబుతున్నారు.

80 ఏళ్ల వృద్ధురాలు సుబ్బమ్మ బీబీసీతో మాట్లాడుతూ "కొత్తకోటలో నరసింహారెడ్డి చుట్టూ కందకం నిర్మించి, 12 ఫిరంగులతో బ్రిటిష్ వారితో యుద్ధం చేశారు. కోటలో ఉన్న ఫిరంగులు కాలక్రమంలో పోయాయి.

ప్రస్తుతం ఒకటి మాత్రమే మా ఊరిలో మిగిలి ఉంది. నల్లమల అడవుల మధ్యలో మరో కోట కూడా ఉండేది. నరసింహారెడ్డి దగ్గర బలమైన జాగిలాలు, పంచ కళ్యాణి గుర్రం ఉండేవి. వాటి సాయంతో యుద్ధాలలో శత్రువులకు దొరక్కుండా దూసుకెళ్లేవారు. ఆ విషయాలను మా తాతలు మాకు ఎన్నోసార్లు చెప్పార"న్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టింది రూపన్ గుడి అనే గ్రామంలోనని ఆయన వారసులుగా చెబుతున్న నారాయణ రెడ్డి బీబీసీకి వివరించారు. "కుందూ నదికి ఇటువైపు మా గ్రామంలో ఆయన జన్మించారు.

ఆ తర్వాత ఆయనను దత్తతకు ఇచ్చారు. దాంతో ఉయ్యాలవాడకు వెళ్లారు. నరసింహారెడ్డికి ముగ్గురు భార్యలుండేవారు. వారిలో రెండో భార్య కుటుంబ వారసులం మేము. నరసింహారెడ్డి చరిత్రను సినిమాగా రూపొందించడం ఆనందంగా ఉంది. నరసింహారెడ్డి విగ్రహం పార్లమెంట్‌లో కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం" అన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సాగించిన పోరాటాన్ని తక్కువగా భావించలేం అంటున్నారు చరిత్ర పరిశోధకులు శివ నాగిరెడ్డి. ఆయన బీబీసీతో

మాట్లాడుతూ, "ఉయ్యాలవాడ ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీపై సాగించిన పోరాటం అసామాన్యం. దానిపై భిన్న వ్యాఖ్యానాలున్నాయి. అయినా నాటి గ్రామీణ ప్రాంత ప్రజలను సమీకరించి చేసిన యుద్ధాన్ని తక్కువగా చూడకూడదు.

కోటలో ఆయన తలకాయను వేలాడదీసి, భవిష్యత్తులో మరెవరూ అలాంటి తిరుగుబాటు చేయకుండా హెచ్చరించే ప్రయత్నం జరిగింది. అది ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేశారా లేక కంపెనీ ఆధిపత్యం మీద సాగించారా అన్నది పరిశీలించే కోణాన్ని బట్టి ఉంటుంది.కానీ, ఆయన నాటి కంపెనీ పెత్తనం మీద ఎదురుతిరిగిన విషయం మాత్రం మరచిపోకూడదు" అని అభిప్రాయపడ్డారు.

నరసింహారెడ్డితో పాటు 901 మందిపై కేసు పెట్టారు. వీరిలో 412 మందిపై నేరం రుజువు కాలేదు. 273 మందిని పూచీకత్తుపై వదిలిపెట్టారు. 112 మందికి 14 నుంచి 5 ఏళ్ళ దాకా శిక్షలు పడ్డాయి.

నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమే కాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు. 1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు. ❊

## సాహితీ లోకపు కె.వి.ఆర్.

**కె.వి.ఆర్. జన్మస్థలం నెల్లూరు జిల్లాలో రేబాల గ్రామం. మధ్యతరగతి రైతు కుటుంబం. భార్య శారద. నెల్లూరులో వెంకటగిరి రాజా కాలేజీలో ఇంటర్ చదివి, విశాఖపట్టణంలో బి.ఎ. ఎకనామిక్స్ (ఆనర్సు) చదివాడు.**

**ప్రథమంగా ఒంగోలు సి.యస్.ఆర్. శర్మ కాలేజిలో, తదువరి కావలి జవహర్ భారతిలో చరిత్ర అధ్యాపకులుగా చేరి కొంతకాలం తర్వాత రాజనీతి శాస్త్రం అధ్యాపకులుగా 1985లో పదవీ విరమణ వరకు చేశాడు.**

**విద్యార్థి స్థాయిలో సుభాష్ చంద్రబోస్ వైపు ఆకర్షితులై ఐ.ఎన్.ఎ. బ్యాడ్జి ధరించి క్లాసులకెళ్ళేవాడు. అయితే క్రమేన వామపక్ష భావజాలం వైపు ఆకర్షితుడై స్వాతంత్ర్య ధృవంలో అతివాద భావాలవైపు మొగ్గాడు.**

**కాలేజిలో చదివే రోజుల్లో విద్యార్థి రాజకీయాల వైపు వచ్చాడు. విద్యార్థి ఫెడరేషన్ కార్యక్రమాల్లో పాల్గొనటమేకాక నిర్వహించాడు.**

**'కమ్యూనిస్టు గాంధీ'గా పేరుగాంచిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఖండవల్లి కృష్ణారావు వగైరా కమ్యూనిస్టు నాయకుల ప్రభావం కె.వి.ఆర్.ను వామపక్షాలవైపు తిప్పాయి. ఆంధ్ర, ఆంగ్ల భాషా సాహిత్యం లోతుగా అధ్యయనం చేసేవాడు.**

**కె.వి.ఆర్. విశాఖపట్టణంలో బి.ఎ. (ఆనర్స్) చదివేటప్పుడు మార్క్సిస్ట్ సిద్ధాంత అధ్యయనం, తెలుగు సాహిత్యంలో కృషి మొదలైంది. విశాఖపట్నం రేవు**

**( తరువాత భాగం 26వ, పేజీలో )**

# యువతకు ఆదర్శప్రాయుడు అపోలో ప్రతాప్ సి రెడ్డి విజయగాథ.

**అపోలో హాస్పిటల్స్ గ్రూప్స్ సీఈఓ, మరియు భారతదేశపు అతిపెద్ద హెల్త్‌కేర్ ఎంట్రప్రెన్యూర్ అయిన ప్రతాప్ సి రెడ్డి విజయగాథ. ప్రతాప్ సి రెడ్డి కార్డియాలజిస్ట్ మరియు భారతదేశంలోని మొదటి కార్పొరేట్ గొలుసు హాస్పిటల్స్ అయిన అపోలో హాస్పిటల్స్‌ను స్థాపించిన భారతీయ వ్యవస్థాపకుడు.**

ఇండియా టుడే యొక్క 2017 భారతదేశపు అత్యంత శక్తివంతమైన 50 మంది వ్యక్తుల జాబితాలో డాక్టర్ ప్రతాప్ చంద్రా రెడ్డి 48వ స్థానంలో ఉన్నారు. ప్రతాప్ సి రెడ్డి 1991లో పద్మ విభూషణ్ మరియు పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు.

ఒకే ఆసుపత్రి నుండి, రెడ్డి భారతదేశం యొక్క అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ వ్యవస్థాపకుడు మరియు దేశంలో మరియు విదేశాలలో 50కి పైగా ఆసుపత్రులతో అపోలో హాస్పిటల్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు అయ్యాడు.

## వ్యక్తిగత జీవితం

డా. ప్రతాప్ చంద్రా రెడ్డికి నలుగురు కుమార్తెలు ఉన్నారు: సంగీత రెడ్డి, ప్రీతారెడ్డి, శోభనా కామినేని, మరియు సునీతారెడ్డిబీ అందరూ అపోలో హాస్పిటల్స్ లిమిటెడ్‌లో డైరెక్టర్లుగా పనిచేస్తున్నారు. అపోలో హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి ఎందుకు నిర్ణయించుకున్నారంటే...?

అతను యునైటెడ్ స్టేట్స్‌లో దాదాపు ఒక దశాబ్దం తర్వాత 1970లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత. మద్రాసులో, డాక్టర్ రెడ్డి గుండె బైపాస్ ఆపరేషన్ కోసం అమెరికాలో వనరులను సమీకరించలేక ముప్పై ఎనిమిదేళ్ల రోగిని కోల్పోయాడు.

బ్రెయిన్ హెమరేజ్‌తో బాధపడుతున్న అతని తండ్రి రాఘవ రెడ్డి మరియు అతని తల్లి గర్భాశయ క్యాన్సర్‌తో మరణించారు. తన తండ్రిని కాపాడుకోలేకపోయాడు. అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన తన ప్రియ మిత్రుడు కుమార రాజ ముత్తయ్యను రక్షించలేకపోయాడు. అప్పటికి అపోలో ఉనికిలో ఉండి ఉంటే వారందరి ప్రాణాలు కాపాడబడి ఉండేవి అనే ఆలోచన అతని మదిలో మెదిలింది.

ఇది ఒక ఆలోచన, మరియు ఇది భారతదేశంలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి అధునాతన వ్యవస్థలు మరియు మెరుగైన సాంకేతికతల కోసం నిరంతరం శోధించడానికి అతనిని నడిపిస్తూనే ఉంది.

ఆ సమయంలో అపోలో ఉండి ఉంటే అందరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉండేదన్న ఆలోచన డాక్టర్ రెడ్డికి వచ్చింది. 100 కోట్లకు పైగా జనాభా ఉన్న భారతదేశం వంటి దేశంలో ఆరోగ్య సంరక్షణ ఎలా అందించబడుతుందనే దానిపై డాక్టర్ రెడ్డి నిరంతరం ఈ ఆలోచనను కేంద్రీకరించారు.

అతను ఒక సాధారణ, తెలివైన పద్ధతి గురించి విస్తృత అవగాహన తీసుకురావడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మార్చాడు. – "నివారణ కంటే నివారణ ఉత్తమం"

ఆరోగ్య సంరక్షణ గురించి పాఠ్యాంశాల్లో భాగం కావాలనే నమ్మకంతో అతను గ్రామీణ ప్రాంతాల్లో నర్సులు మరియు పిల్లలకు శిక్షణ కోసం పాఠశాలలు మరియు కళాశాలలను ప్రారంభించాడు. 1983లో,


**( తరువాత భాగం 29 వ, పేజీలో )**

# తెలంగాణ సిగలో సమతా తరంగిణి

సమతామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. 'సమానత్వం విగ్రహం'గా పిలువబడే రామానుజాచార్య 216 అడుగుల భారీ విగ్రహాన్ని శనివారం (ఫిబ్రవరి5) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించనున్నారు.

సమతామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. 'సమానత్వం విగ్రహం'గా పిలువబడే రామానుజాచార్య 216 అడుగుల భారీ విగ్రహాన్ని శనివారం (ఫిబ్రవరి5) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించనున్నారు. శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో 45 ఎకరాల సువిశాల స్థలంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి నిర్మించిన ఆలయంలో ఈ భారీ విగ్రహాన్ని ప్రతిష్టించారు.

ఈ విగ్రహావిష్కరణకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇది ప్రపంచంలోనే రెండవ ఎత్తైన విగ్రహం. కాగా భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' విగ్రహాన్ని గతేడాది అక్టోబర్ 31న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దీని ఎత్తు 182 మీటర్లు. ముచ్చింతల్‌లో ఆవిష్కృతం కానున్న రామానుజ విగ్రహం ప్రపంచంలోనే రెండవ ఎత్తైన విగ్రహం కానుంది. థాయిలాండ్‌లోని బుద్ధ విగ్రహం (301 అడుగులు) కూర్చున్న భంగిమలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహంగా గుర్తింపు పొందింది.



## 45 ఎకరాల సువిశాల స్థలంలో..

తెలంగాణలోని రంగారెడ్డి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో 45 ఎకరాల స్థలంలో ఈ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఏర్పాటుకు 2014లోనే శంకుస్థాపన చేశారు చిన్నజీయర్ స్వామి. ప్రవేశద్వారం రూపకల్పన తెలంగాణలోని ప్రసిద్ధ 'కగాడియా' శైలిలో రూపొందించారు.

ప్రధాన ద్వారం వద్ద 18 అడుగుల ఎత్తైన హనుమాన్, గరుడ విగ్రహాలను కూడా ఉంచారు. ఆలయ గర్భగుడిలో 120 కిలోల బంగారు విగ్రహన్ని ఏర్పాటు చేశారు. ఇది రామానుజాచార్యుల జీవితపు 120 సంవత్సరాలను పురస్కరించుకుంటుంది.

ఈ విగ్రహానికి రోజూ అభిషేకం, పూజలు, రాజభోగ సమర్పణ వంటి అన్ని రకాల సేవలు జరుగుతాయి. ఈ సమతామూర్తి మహా విగ్రహానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తామర పువ్వుపై కూర్చున్న రామానుజాచార్యుని విగ్రహం ఐదు లోహాలతో తయారు చేశారు.

42 అడుగుల ఎత్తులో రాగి ఫౌంటెయిన్ కూడా ఏర్పాటు చేశారు. లోపల 54 అంగుళాల ఎత్తులో 120 కిలోల బంగారంతో చేసిన మరో శ్రీరామానుజాచార్యుల విగ్రహం ఉంటుంది. రామానుచార్య విగ్రహం చుట్టూ నల్లరాతితో చెక్కబడిన 108 చిన్న

ఆలయాలు ఉన్నాయి. వీటిని దివ్య దేశం అంటారు. ఇవి బద్రీనాథ్, ముక్తినాథ్, అయోధ్య, బృందావనం, తిరుమల ఆలయాల తరహాలో రూపొందించడం జరిగింది. లోపల, ఆ ఆలయంలో దేవాగ్రహం కూడా పూజ్యమైన దేవత రూపంలో ఉంటుంది.

ఇక మహా విగ్రహం చుట్టూ 8 పుణ్య క్షేత్రాలు, గర్భాలయాల ఆకృతిలో ఏకంగా 108 ఆలయాలను నిర్మించారు. ఈ ఆలయాలను అనుసంధానిస్తూ మధ్యలో 468 స్తంభాలతో భారీ దివ్యదేశ మండపాన్ని నిర్మించారు.

మరోవైపు దివ్య క్షేత్రంలోకి అడుగుపెట్టగానే అష్టదళ పద్మాకృతిలో ఉండే 45 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఫౌంటెయిన్ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. దాదాపు రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫౌంటెయిన్ పద్మ పత్రాలు విచ్చుకొనేలా రూపొందించారు.

పద్మపత్రాల మధ్య నుంచి నీళ్ళ, రామానుజులను అభిషేకిస్తున్న భావన భక్తులకు కలిగేలా తీర్చి దిద్దారు. అలాగే, రామానుజులు ప్రభోధించిన సమానత్వ ఘట్టాలను సూర్యాస్తమయం తరువాత మ్యూజిక్‌తో త్రీడీ షో ద్వారా ప్రదర్శించనున్నారు.

రాజస్థాన్‌లో మాత్రమే లభించే పింక్ గ్రానైట్‌తో తయారు చేసిన పలు ఆకృతులు క్షేత్రం ఆవరణలో కనువిందు చేస్తున్నాయి. సమతామూర్తి విగ్రహంలో పద్మపీఠంపై పంచలోహాలతో తయారు చేసిన 36 శంఖు, చక్రాలతో పాటు ఏనుగు ఆకృతులు అమర్చారు. రామానుజుల జీవిత విశేషాలు తెలిపే మ్యూజియంను కూడా నిర్మించారు.

దివ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఉద్యానవనాలు, రెండు లక్షల మొక్కలు ఆధ్యాత్మిక శోభను మరింత పెంచేలా దర్శనమిస్తున్నాయి. ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభమయ్యే సహస్రాబ్ది ఉత్సవాల్లో దేశం నలుమూలల నుంచి 5వేల మంది రుత్వికులు పాల్గొననున్నారు. దీనికోసం 120 యాగశాలల్లో ఒక వెయ్యి 35 హోమగుండాలను సిద్ధం చేశారు.

### శ్రీ రామానుజాచార్య స్వామి ఎవరంటే..

1017లోతమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో జన్మించారు శ్రీ రామానుజాచార్య స్వామి. తల్లి పేరు కాంతిమతి కాగా తండ్రి ఆసూరి కేశవ సోమయాజి. కంచి అద్వైత పండితుల వద్ద వేదాంత విద్యను అభ్యసించారు.

అతను దేశవ్యాప్తంగా ప్రముఖ ద్వంద్వవాదాన్ని వ్యాప్తి చేశారు. అదేవిధంగా దేశమంతటా పర్యటించి అన్ని వర్గాల ప్రజల జీవన విధానాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించారు. దేవాలయాలను మత కేంద్రాలుగా నిర్మించారు. ఆయన అనుగ్రహం వల్ల అందరికీ 'ఓం నమో నారాయణ' అనే ముక్తి అష్టాక్షరీ మంత్రంతో పరిచయం ఏర్పడింది.

సమానత్వం, ఆప్యాయత, భక్తి మార్గమే భగవంతుడిని పొందటానికి ఉత్తమ మార్గమని ఆయన బాగా విశ్వసించారు. ప్రకృతి, గాలి, నీరు, నేల వంటి వనరులను కూడా కాపాడుకోవాలని ప్రచారం చేశారు. ఆ రోజుల్లోనే అత్యంత అణగారిన వారికి విద్యను అందుబాటులోకి తెచ్చి 'వసుధైక కుటుంబం' అనే భావనను ప్రజల్లో పెంపొందించారు.

అన్నమాచార్య, భక్త రామదాస్, త్యాగరాజు, కబీర్, మీరాబాయి వంటి ప్రాచీన కవులకు సైతం రామానుజుని బోధనలు స్ఫూర్తినిచ్చాయి. సాంస్కృతిక, లింగ, విద్య, ఆర్థిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన సమాజంలో వివక్షకు గురైన వారికి దేవాలయాల తలుపులు తెరిచాడు. కాగా ఆది భగవానుడే రామానుజాచార్యునిగా అవతరించినట్లు

భక్తులు నమ్ముతారు. పురాతన గ్రంథాల ప్రకారం రామానుజాచార్యులు సుమారు 120 ఏళ్లకు పైగా జీవించాడని తెలుస్తోంది.

జీవించిఉన్నంత సేపు సమానత్వం కోసం పాటుపడ్డ రామానుజునికి నివాళిలో భాగంగానే చిన్న జీయర్ స్వామి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించడానికి నడుంబిగించారు.

13 రోజుల పాటు ఉత్సవాలు..

రామనుజాచార్యుల సహస్రాబ్ది సమారోహ ఉత్సవాల సందర్భంగా 13 రోజుల కార్యక్రమం నిర్వహించనున్నారు. ముచ్చింతల్ క్షేత్రంలో ఫిబ్రవరి 2 న ప్రారంభమైన ఈ ఉత్సవాలు 14వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

సమతా మూర్తి భూమిపై అవతరించి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా.. సహస్రాబ్ది సమారోహ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

పద్మపీఠంపై పద్మాసనంలో కూర్చున్న భంగిమలో ఉన్న 216 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రధాని మోడీ ఆవిష్కరించనున్నారు. అలాగే, ఫిబ్రవరి 13న 120 కిలోల బంగారు రామానుజాచార్య బంగారు విగ్రహాన్నిరాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. ❇

( 22వ, పేజీలోని భాగం తరువాత )

కార్మికులతో, మున్సిపాలిటీ కార్మికులతో సంబంధాలు, సమ్మెలు, ఇంకోవైపు విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనటం, చదువంతటి దినచర్య అయింది. సాహిత్య అధ్యయనం వందల గ్రంథాలకు చేరింది.

**1948**లో అభ్యుదయ రచయితల సంఘంలో చేరాడు. కవిత్వం రాయటం మొదలుపెట్టాడు. ప్రజాశక్తి పత్రిక ప్రోత్సహించింది. ఆయన జీవితం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలతో మొదలై విప్లవ, మార్క్సిస్ట్, లెనినిస్ట్, మావోయిస్ట మౌలిక సిద్ధాంతాలవైపు మారింది. చివరకు విప్లవ రచయితల సంఘం గౌరవాధ్యక్షునిగా చేశాడు.

**1955**లో కమ్యూనిస్టు పార్టీ ఓడిపోయిన తర్వాత అభ్యుదయ రచయితల సంఘం నీరసించిందని అనుకుంటున్నప్పుడు శ్రీశ్రీ, కొడవగంటి కుటుంబరావులతో కలిసి బెజవాడలో అ.ర.సం. మహాసభలు నిర్వహించాడు.

**1955**లో సూరంపూడిలో రైతుపై కాల్పులు జరిపినప్పుడు ఆ సంఘటనలు ఆధారంగా అన్నపూర్ణ నాటకం రాశాడు. తర్వాత వేశ్యాజీవితంపై రాజీవం' నాటకం రాశాడు. ఈ రెండు నాటకాలు బహుళ ప్రదర్శనలు జరిగాయి.

దువ్వూరు రామిరెడ్డి జీవితము, సాహిత్యాలపై 'కవి కోకిల గ్రంథాన్ని వెలువరించాడు. గురజాడ స్థానాన్ని సుస్థిరం చేస్తూ **1969**లో మహోదయం గ్రంథాన్ని వెలువరించాడు. ఆ సమయంలోనే శరచ్చంద్ర ఛటర్జీపై గ్రంథం వెలువరించాడు.

**1970**లో శ్రీశ్రీ షష్టిపూర్తి సందర్భంగా శ్రీశ్రీ సాహిత్యాన్ని ఆరు సంపుటాలుగా వెలువరించినపుడు వాటికి పీఠికలు రాని, సంపాదకత్వం వహించాడు. రవీంద్రుడు, శరత్ లపై గ్రంథాలు ప్రచురించాడు. యాదగిరి, సుద్దాల హనుమంతు, గద్దర్, వంగపండుల పై విశ్లేషణా గ్రంథాలు రాశాడు.

నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల నేపథ్యంలో 4-7-1970 ఏర్పడిన విప్లవ రచయితల సంఘానికి సంస్థానక కార్యదర్శి అయినాడు. 1983 అక్టోబరులో ఏర్పడ్డ అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమితికి సంస్థాపక కార్యదర్శిగా దశాబ్దం కొనసాగాడు. 1974లో ఏర్పడిన భారత్ - చైనా మిత్రమండలికి ప్రధాన కార్యదర్శిగా చేశాడు.

వి.ర.సం. పత్రికలు ఎరువు', 'అరుణతారలకు సంపాదకత్వం వహించాడు. కె.వి.ఆర్. సంపాదకత్వంలో వచ్చిన కవితా సంకలనం ఝంఝ ప్రభుత్వ నిషేధానికి గరైంది. అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమితి పత్రికకు కూడా సంపాదకత్వం వహించాడు.

1974లో సికింద్రాబాదు కుట్ర కేసులో అరెస్టయినవుడు "మూల ముచ్చట" రాశాడు. 1975లో ఎమర్జన్సీలో అరెస్టయినప్పుడు 21 నెలలు జైలు నిర్బంధంలో వుండి "జైలు కోకిల రాశాడు. "అడవి", "భువన ఘోష", "అంగారవల్లరి", "ఎర్రవడికిలి", "మావోదు సూరీడు? సంకలనాలు రాని ప్రచురించాడు.

1995లో "ఆధునిక సాహిత్య చరిత్ర", "సాహిత్య లేఖలు', 1997లో "ప్రాచీన భారతీయ సాహిత్యంలో సామాజిక ప్రతిబింబం", "గేయకవులు రాశాడు. 1998లో "అక్షర తూణీరం", సాహితీ వ్యాసాల సంకలనం వచ్చింది.

ఇంకా "జగన్నాథ రథచక్రాలు", "మార్క్సిస్ట్ కళా సాహిత్య సిద్ధాంతాలు", "కవిలోకం", "నన్నెక్కనివ్వండి బోను", "ఆధునిక భారతీయ సాహిత్యకర్తలు', "కవిత్వంలో నిబద్ధత", "అరసం కాయకల్ప చికిత్స", "విమర్శలు - ఆత్మ విమర్శ' తదితర గ్రంథాలు వెలువరించాడు.

కె.వి.ఆర్. భార్య శారదాంబ కూడ ఆయనకు అర్థాంగే కాదు పూర్ణాంగి. అందుకే ఆ యిద్దరి పేర కె.వి.ఆర్. శారదాంబ స్మారక కమిటీ 12-12-2011న ఏర్పడింది. దీనిద్వారా కె.వి.ఆర్. రచనల సంకలనాలు వస్తున్నాయి. కె.వి.ఆర్. సాహిత్య వ్యాసాలు వస్తున్నాయి. ఇట్టి మహోన్నత సాహితీ ఉద్యమకారుదు రెడ్డికులంలో జన్మించడం రెడ్డికులానికే వన్నె వచ్చింది.

## నాగిరెడ్డి గుర్తింపు-గౌరవాలు

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1987లో), టిఎంఎ పాయ్ అవార్డు, రఘుపతి వెంకయ్య అవార్డు,తమిళనాడు ప్రభుత్వంచే కలైమామణి అవార్డు (1972లో), శ్రీవేంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయాలనుంచి గౌరవడాక్టరేట్లు, నిర్వహించిన పదవులు, ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా రెండు సార్లు, సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా నాలుగుసార్లు, 1980-83 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు, నేషనల్ ఫిల్మ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపకుడు ❄

# ప్రజాబంధూ... మేకపాటి గౌతమ్ రెడ్డికి అశ్రునివాళి

మేకపాటి గౌతమ్‌రెడ్డి (1972 ఆగష్టు 15 – 2022 ఫిబ్రవరి 21) నెల్లూరు జిల్లాకు చెందిన వ్యాపారవేత్త, రాజకీయవేత్త. ఆయన ఆత్మకూరు నియోజకవర్గం నుండి 2014, 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యునిగా గెలుపొందారు. గౌతమ్‌రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి కుమారుడు.

## జననం, విద్యాభ్యాసం

మేకపాటి గౌతమ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా, మర్రిపాడు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో 1972 ఆగష్టు 15న మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మణిమంజరి దంపతులకు జన్మించాడు.

ఆయన ఊటీలోని గుడ్ షెపర్డ్ లో పాఠశాల విద్య, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్లస్ టూ, భద్రుకా కళాశాలలో డిగ్రీ, మాంచెస్టర్లోని యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్లో ఎమ్మెస్సీ (టెక్స్‌టైల్స్) 1994 –1997లో పూర్తి చేశాడు.

## రాజకీయ జీవితం

గౌతంరెడ్డి తన తండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గూటూరు మురళి కన్నాబాబు పై 30,191 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన 2019లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో చేరారు.

## మరణం

మేకపాటి గౌతమ్‌రెడ్డి 2022 ఫిబ్రవరి 21న గుండెపోటుతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

గౌతమ్‌రెడ్డి ఏపీ ఐటీ, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు భార్య మేకపాటి శ్రీకీర్తి, కూతురు సాయి అనన్య రెడ్డి, కుమారుడు అర్జున్ రెడ్డి ఉన్నారు.

ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన బంధువుల నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. సోమవారం ఉదయం 7.16 గంటలకు గౌతమ్‌రెడ్డి ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు.

తీవ్రనొప్పితో సోఫా నుంచి కిందకు ఒరిగిపోయారు. ఆయన సతీమణి శ్రీకీర్తి గట్టిగా అరిచి... సిబ్బందిని అప్రమత్తం చేశారు. డ్రైవర్ నాగేశ్వరరావు పరుగు పరుగున అక్కడికి వచ్చారు.

నొప్పితో ఇబ్బంది పడుతున్న గౌతమ్ రెడ్డి ఛాతీ మీద చేతితో నొక్కి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు. ఛాతీలో నొప్పిగా ఉందని, మంచి నీళ్లు కావాలని గౌతమ్ రెడ్డి అడిగారు.

కానీ... నీళ్లు ఇచ్చినప్పటికీ తాగలేకపోయారు. ఆయనను కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులు

హుటాహుటిన జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రికి తరలించారు. అత్యవసర, కార్డియాక్, క్రిటికల్ కేర్ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు ఆయనను పరీక్షించారు.

ఆస్పత్రికి వచ్చే సరికే గౌతమ్‌రెడ్డికి కార్డియాక్ అరెస్టు జరిగినట్లు నిర్ధారించారు. అయినప్పటికీ... సీపీఆర్‌తోపాటు అధునాతన కార్డియాక్ లైఫ్ సపోర్ట్‌తో గౌతమ్ రెడ్డిని కాపాడేందుకు ప్రయత్నించారు.

దాదాపు గంటన్నరపాటు తమ ప్రయత్నాలు కొనసాగించారు. అయినప్పటికీ... ఫలితం లేకపోవడంతో, 'మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కన్నుమూశారు' అని సోమవారం ఉదయం 9.16 గంటల సమయంలో అధికారికంగా ప్రకటించారు. ❉

రెడ్డి జాగృతి మానస పుత్రిక - రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

రెడ్డి జాగృతి మాసపత్రిక

ప్రతి రెడ్డి బిడ్డ చందాదారులుగా చేరండి

## అపోలో ప్రతాప్ సి రెడ్డి విజయ గాథ

(23 వ, పేజీ తరువాత...)

ప్రారంభించాడు మరియు భారతదేశానికి అంతర్జాతీయ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పరిచయం చేశాడు. అతని ముప్పై సంవత్సరాల వ్యవస్థాపక ప్రయాణంలో, అతను నిజంగా భారతదేశ ఆరోగ్య సంరక్షణ దృశ్యాన్ని మార్చాడు.

నేడు, అపోలో హాస్పిటల్స్ లిమిటెడ్ దేశంలో మరియు విదేశాలలో 50కి పైగా హాస్పిటల్స్‌తో అతిపెద్ద హాస్పిటల్ చైన్. ❉

## ప్రజల మనిషి ఎలిమినేటి

మాధవరెడ్డి గారు నల్గొండ జిల్లా వడవర్తి గ్రామంలో జన్మించాడు. వ్యవసాయదారుల కుటుంబం. తండ్రి నరసారెడ్డి, తల్లి లక్ష్మమ్మ. భార్య ఉమా మాధవరెడ్డి, కుమారుడు సందీప్, కుమార్తెలు సృజన, స్వేత. 1974లో ఉస్మానియా యూనివర్శిటీలో బి.ఇ. - ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివాడు.

1981 నుండి రాజకీయాల్లో ఉన్నాడు. వడవర్తి గ్రామసర్పంచి పదవి నుండి రాజకీయ జీవితం ప్రారంభమై ప్రజలతో సంబంధ బాంధవ్యాలు పెంచుకున్నాడు.

భువనగిరి నియోజకవర్గ ప్రజలకు చేరువయాడు. ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్.టి. రామారావు ప్రభం జనంలో 1985లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తెలుగుదేశం పార్టీ తరవున ఎన్నికైనాడు.

ఆ వరంవరలో భువనగిరి నియోజకవర్గం నుండి నాలుగుసార్లు శాసనసభ్యుడుగా ఎన్నికైనాడు. తన రాజకీయ జీవితమంతా తెలుగుదేశం పార్టీలోనే జరిగింది. తనవల్ల తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ వలన తాను బలపడ్డారు.

యన్.టి. రామారావు, చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉన్నవుడు వలుశాఖలలో మంత్రిగా వనిచేశాడు. 1994-1995లలో యన్.టి. రామారావు కాబినెట్లో హెల్త్ మరియు మెడికల్ ఎడ్యుకేషన్ శాఖకు మంత్రిగా వనిచేశాడు.

(తరువాత భాగం 33 వ, పేజీలో)

# వాలెంటైన్స్ డే కాదు వీరులు అమరులైన రోజు

జమ్మూ కశ్మీర్‌లో 2019 ఫిబ్రవరిలో సరిగ్గా ఇదే రోజున (ఫిబ్రవరి 14) పాకిస్థాన్ ముష్కరులు సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతికి దాడికి తెగబడ్డారు. జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40 సైనికులు బలయ్యారు.

జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై లేథిపుర (అవంతిపురా సమీపం)లో ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుంది. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ముష్కరులు మాటువేసి ఘాతానికి పాల్పడ్డారు.

ఈ ఆత్మహుతి దాడిలో పాల్గొన్న కశ్మీరీ ఉగ్రవాది ఆదిల్ అహ్మద్ దార్ కూడా హతమయ్యాడు. పక్కా ప్రణాళికతోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినట్టు దర్యాప్తులో వెల్లడయ్యింది. సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాది అదిల్ అహ్మద్ దార్.. తన కారును జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు పక్క నుంచి కాన్వాయ్‌కి ఎడమవైపు నుంచి ప్రవేశించాడు.

జాతీయ రహదారికి అనుబంధ మార్గం నుంచి అవంతీపోర సమీపంలో లాటూ గుండా అతడు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాది.. మొదటి బస్సును దాటుకుంటూ ఎడమ వైపు నుంచి ఐదో వాహానాన్ని ఢీకొట్టాడు. ఆత్మాహుతి దాడి జరగడానికి ముందు స్థానిక యువకులు దాదాపు 10 నిమిషాల పాటు సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిపై రాళ్లు రువ్వారు. ఈ సమయంలోనే ఉగ్రవాది అదిల్ పేలుడు పదార్థాలతో ఉన్న కారును నడుపుకుంటూ వచ్చి సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిలోని ఐదో బస్సును ఢీకొట్టాడు.

దాడికి అనువైన ప్రదేశాన్ని కూడా వ్యూహాత్మకంగానే ఉగ్రవాదులు ఎంపిక చేసుకున్నారు. జమ్మూ-శ్రీనగర్ రహదారిలో లెత్‌పోరా వద్ద రోడ్డు చాలా వాలుగా ఉంటుంది.

ఈ ప్రదేశంలో వాహనాలు నెమ్మదిగా వెళ్తాయి. సీఆర్పీఎఫ్ కాన్వాయ్ సైతం నిదానంగా వెళ్తుందని ముందే అంచనా వేసిన ఉగ్రవాది 78 వాహనాల కాన్వాయ్‌లోని 5వ బస్సును లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ప్రదేశంలో ఎటువంటి సీసీ కెమేరాలు లేకపోవడంతో వారి పని మరింత సులువైంది.

సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో 10మందికి పైగా మిలిటెంట్లు హతమయ్యారు. పుల్వామా దాడి తర్వాత భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రకటించడంతో భారత్ మరింత రగిలిపోయింది. ❋



# సామాజికాంశాలే నా నృత్య కళ - డాక్టర్ పద్మజారెడ్డి.

"ఈ అవార్డు నాకు శివుడు ఇచ్చిన ప్రసాదంగా భావిస్తున్నాను. నా కృషిని గుర్తించి నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. మా గురువు శోభానాయుడు, మా అమ్మనాన్నల ఆశీస్సులతో ఈ అవార్డు నన్ను వరించిందనుకుంటున్నాను. రానున్న రోజుల్లో నృత్యకళలో మరింతగా కృషి చేయడానికి ఈ అవార్డు నాకు ఊపిరి పోసిందనుకోవాలి.

ఐదు దశాబ్దాలుగా నృత్యమే ప్రాణంగా జీవిస్తున్నాను. దాదాపు 15 ఏళ్లుగా కంటున్న నా కల ఇప్పుడు నెరవేరింది. ఈ అవార్డును మా గురువైన శోభా నాయుడు గారికి అంకితం చేస్తున్నాను" అన్నారు హైదరాబాద్‌లో ఉంటున్న ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ పద్మజారెడ్డి.

'నేనేం చెప్పాలనుకున్నా నా నృత్యకళ ద్వారానే ప్రదర్శించగలను. సామాజిక సమస్యల పై ప్రజల్లో అవగాహన కలిగించడానికి శాస్త్రీయ నృత్యం ఎంత ప్రభావ వంతమైన సందేశాన్ని ఇవ్వగలదో నా ప్రదర్శన ద్వారా చూపడమే లక్ష్యం.

నా నృత్య కృషి గురించి రాసి, ప్రజలలో మరింత గుర్తింపు తెచ్చిన 'సాక్షి'కి ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ తన మనసులోని ఆనందాన్ని పంచుకున్నారు పద్మజారెడ్డి.

'తెలంగాణకు ప్రత్యేకమైన నాట్యకళ 'కాకతీయం'ను నృత్య దృశ్యకావ్యంగా ఆవిష్కరించి, 2017లో ప్రదర్శించాను. ఇందుకు నృత్యంలోనే కాకుండా కాకతీయుల నాటి వస్త్రధారణకు తగినట్టుగా డ్రెస్సులు, ఆభరణాల ఎంపికలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాను. ఆ తరువాయి భాగం కాకతీయం పేరుతో కిందటి నెలలో ప్రదర్శన ఇచ్చాను.

వంద మంది మా అకాడమీ విద్యార్థులతో చేసిన ఈ ప్రదర్శన ఎంతోమందిని ఆకట్టుకుంది. తెలంగాణకు ఓ నృత్యరీతి ఉందని తెలియపరచడానికే నేను కృషి చేస్తున్నాను. ఈ ప్రాజెక్ట్‌ని ప్రభుత్వం ప్రధానంగా గుర్తించందనుకుంటున్నాను.

కళలు ఉన్నవే ప్రజల్లో అవగాహన కలిగించడానికి. సమాజంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు కళ్లకు కట్టేలా నృత్యకళ ద్వారా చూపడమే నా ధ్యేయం. నా కళ ద్వారా జనాన్ని జాగృతం చేయడం శివాజ్ఞగా భావిస్తాను. సామాజికాంశాలలో బాలికల గురించిన అంశాలు ప్రధానంగా ఉన్నాయి.



ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే చిదిమేసే దారుణ కృత్యాలను నృత్యం ద్వారా చూపగలిగాను. అలాగే, ఎయిడ్స్ మీద అవగాహన కలిగించే అంశాలను, జాతీయ సమైక్యతా స్ఫూర్తిని పెంపొందించే నృత్యరూపకాలను చూపాను.

మా వారు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి నా ఈ కృషిని వెన్నుదన్నుగా నిలిచి అందించిన ప్రోత్సాహాన్ని

మాటల్లో చెప్పలేను. అటు పుట్టిల్లు, ఇటు అత్తింటివైపు వారిలో ఎవరూ నృత్య కళలో లేరు. చిన్ననాటి నుంచి ఇష్టంతో నేర్చుకున్న కళ పెళ్లి తర్వాతా కొనసాగించాను. మా కుటుంబం వ్యాపార రంగంలో ఉంది.

ఇందులో భాగం కావాలని అడిగారు. కానీ, నా ధ్యాస, శ్వాస నృత్యమే అని తెలిసి కుటుంబం నాకు అన్ని విధాలా మద్దతునిచ్చింది" అంటూ ఇన్నేళ్ల తన కృషిని వివరించారు పద్మజారెడ్డి.

జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లికి చెందిన డాక్టర్ పద్మజారెడ్డికి దేశంలోనే నాలుగో అత్యున్నతమైన 'పద్మశ్రీ' పురస్కారం వరించింది. కూచిపూడి విభాగంలో ఆమెకు ఈ అవార్డు దక్కింది.

మాజీ ఎంపీ గడ్డం గంగారెడ్డి చిన్న కుమారుడు శ్రీనివాసరెడ్డి భార్య అయిన పద్మజారెడ్డి ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రులో జన్మించారు. పామర్రు గ్రామం కూచిపూడి కళకు పుట్టినిల్లయిన కూచిపూడి సమీపంలో ఉంటుంది. దీంతో కూచిపూడి సిద్ధేంద్రయోగి స్ఫూర్తితో డాక్టర్ శోభానాయుడు శిష్యరికంలో పద్మజారెడ్డి నృత్య రీతులు నేర్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి, ఇందూరు కోడలిగా జిల్లాకు వచ్చిన పద్మజారెడ్డి తెలంగాణ సంస్కృతిపై మక్కువ పెంచుకున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన రుద్రమదేవిని ఎక్కువగా ఇష్టపడే పద్మజారెడ్డి సత్యభామ, రుద్రమదేవి పాత్రల ద్వారా కూచిపూడిలో గుర్తింపు పొందారు.

ఇందులో భాగంగా డాక్టర్ పద్మజారెడ్డి కూచిపూడిలో 'కాకతీయం' అనే తెలంగాణ క్లాసికల్ ఆర్ట్ ఫాంను రూపొందించి ప్రపంచానికి పరిచయం చేశారు. నృత్య రత్నావళిలోని భ్రమరి, పేరిణి, కందుక నృత్యం, లాస్యంగం వంటి ప్రధాన అంశాలతో నృత్య బ్యాలెట్ రూపొందించారు. అదేవిధంగా సామాజిక అంశాలపైనా నృత్యరూపకాలు రూపొందించి సమాజంలో అవగాహన కల్పించే విషయంలో తనవంతుగా కీలక పాత్ర పోషించారు. భ్రూణహత్యలు, జాతీయ సమైక్యత స్ఫూర్తిని రగిలించే నృత్య ప్రదర్శనలు చేశారు.

❊ భారత ప్రభుత్వం నుంచి సంగీత్ నాటక్ అకాడమీ అవార్డు

❊ 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా కళారత్న (హంస) అవార్డు

❊ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నుంచి 2005లో డాక్టరేట్ పట్టా

❊ 1994లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ నాట్యవిశారద అవార్డు అందజేశారు.

❊ 1990లో కల్కి కళాకార్ అవార్డు

❊ 2001లో డాక్టర్ సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా సంస్కృతి రత్న, అభినయ సత్యభామ అవార్డు అందుకున్నారు.

❊ అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ఏఎన్ఆర్ గోల్డ్‌మెడల్ అందుకున్నారు.

❊ అమెరికన్ తెలుగు అసోసియేషన్ 2014లో అవార్డు పొందారు.

❊ యూరోపియన్ తెలుగు అసోసియేషన్ నుంచి అవార్డు

❊ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా నుంచి ది డ్యాన్సింగ్ క్వీన్ అవార్డు

❊ అమెరికన్ తెలుగు అసోసియేషన్ లైఫ్‌టైమ్

ఆచీవ్‌మెంట్‌తో అవార్డుతో సత్కరించింది.

❉ 1979లో సర్ శ్రీనగర్ సంసద్ నృత్యవిహార్ అవార్డు అందజేశారు.

❉ 2007లో త్యాగరాజ ఫెస్టివల్ కమిటీ విద్వాన్ మంత్‌తో సన్మానించింది.

❉ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్(ఢిల్లీ) జనరల్ అసెంబ్లీ మెంబర్‌గా 2017 వరకు ఉన్నారు.

❉ 2012లో నేషనల్ టూరిజం అడ్వయిజరీ కౌన్సిల్ మెంబర్‌గా వ్యవహరించారు. ❉

**(29వ,పేజీలోనిభాగం తరువాత)**

**1995 -1999లో చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో నాలుగు సంవత్సరాలు హోమ శాఖా మంత్రిగా చేశాడు. ఆ సమయంలో నక్సలైట్ ఎ.డబ్ల్యు.జి. గ్రూవును అణచివేసే ప్రయత్నం చేశాడు.**

**11-10-1999న చంద్రబాబు నాయుడు రెండవసారి ముఖ్యమంత్రి అయినప్పుడు వంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంటు శాఖలకు మంత్రిగా వనిచేశాడు.**

**చివరకు 7-3-2000 తేదీన ఘటకేసర్ వద్ద నక్సలైట్ల మాతుక (ల్యాండ్మైన్) విస్ఫోటనలో మరణించాడు.**

**ఆయన సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా ద్వారా ప్రవహిస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ కాలువకు పేరుమార్చి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుగా నామకరణం చేసింది. మాధవరెడ్డి మరణం రెడ్డి ప్రజకు పూడ్చలేని లోటేనని గుర్తించాలి.** ❉

## సేవరంగం

కోత్వాల్ వెంకట రామారెడ్డి

డా॥ శివా రెడ్డి

బుడ్డా వెంగళ రెడ్డి

గుణంపల్లి పుల్లా రెడ్డి

తిక్కవరపు రామిరెడ్డి

## సాహిత్యరంగం

సురవరం ప్రతాప రెడ్డి

డా॥ కట్టమంచి రామలింగా రెడ్డి

దువ్వూరి రామిరెడ్డి

డా॥ సి. నారాయణ రెడ్డి

రాచమల్లు రామచంద్రా రెడ్డి

తిక్కవరపు పట్టాభిరామి రెడ్డి

కె.వి. రమణా రెడ్డి

మరువూరు కోదండరామి రెడ్డి

బండి గోపాల్ రెడ్డి

డా॥ ఎం.యస్ రెడ్డి ( మల్లెమాల )

యెద్దుల బాలశౌరి రెడ్డి

డా॥ పాకాల యశోధ రెడ్డి

జి. సుందర్ రెడ్డి

చెరబండరాజు ( బద్దం భాస్కర్ రెడ్డి)

కేతువిశ్వనాధ రెడ్డి

వాసిరెడ్డి సీతాదేవి

టి. వాసుదేవ రెడ్డి

ఎం. భూపాల్ రెడ్డి (బాలసాహిత్యం)

## చిత్రకారులు (కళ)

కృష్ణా రెడ్డి

పాకాల్ తిరుమల్ రెడ్డి

# అవయవదానంతో ఐదుగురికి ప్రాణం : సెల్యూట్ శ్రీనివాస్ రెడ్డి

**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి అవయవదానం చేసి ఐదుగురి ప్రాణాలు నిలిపారు. ఆయన భౌతిక కాయం తరలిస్తున్నప్పుడు ఆసుపత్రి సిబ్బంది సెల్యూట్ చేసి నివాళులు అర్పించారు.**

అన్ని దానాలు కన్నా అన్నదానం గొప్పదని పెద్దలు చెబుతుంటారు. అన్నదానం కన్నా అవయవదానం చాలా గొప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎందుకంటే తాను చనిపోతూ మరికొంతమందికి ప్రాణదానం చేయటం చాలా గొప్ప విషయమే కదా.

మనిషి చనిపోతే శరీరంతోపాటు అవయువాలన్నీ శిథిలమైపోతాయి. ఇప్పుడు అవయవదానంపై అవగాహన పెరిగి చాలా మంది అవయవదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు.

బతికున్న కాలం ప్రజాసమస్యలపై పోరాడిన వ్యక్తి అతను. ఓ రాజకీయ పార్టీలో కీలక పదవిలో ఉన్న ఆ యువనేత ప్రజల కోసం నిరంతరం పోరాడాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించినా మరో ఐదుగురి అవయవదానం చేసి వారి ప్రాణాలు నిలిపారు. బతికున్నప్పుడు ఎన్నో సార్లు రక్తదానం చేసిన ఆయన చనిపోయాక కూడా తన అవయవాలను దానం చేయడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగసాని శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన మలక్ పేట యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించారు.

బతికి ఉన్నప్పుడు పలుమార్లు రక్తదానంతో చేసిన శ్రీనివాస్ రెడ్డి మరణించాక కూడా ఆయన అవయవాలు దానం చేయాలని కుటుంబసభ్యులను కోరారు. దీంతో అవయవదానం కోసం ఆయన తమ్ముడు శ్రీకాంత్ రెడ్డి జీవన్ జ్యోతి ట్రస్ట్ కి వివరాలు అందించారు.

ఐదుగురికి ఆయన అవయవాలను దానం చేశారు. శ్రీనివాస్ రెడ్డి మృతదేహం తరలిస్తుండగా యశోదా సిబ్బంది సెల్యూట్ తో నివాళులు అర్పించారు.



# స్నేహానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం : నాగార్జునరెడ్డి

నాగార్జునరెడ్డి గారి తండ్రి ఓబులరెడ్డి, తల్లి గజలక్ష్మీదేవి, సోదరులు హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభువర్ధన్‌రెడ్డి, నాగార్జునరెడ్డి భార్య ప్రమీలాదేవి, కుమారుడు గౌతమ్ నాగిరెడ్డి, కుమార్తె హరిణిరెడ్డి,

నాగార్జునరెడ్డి ముప్పాళ్ళలో అమ్మమ్మ ఇంటిలో జన్మించాడు. ప్రాథమిక విద్య కూడ అక్కడే. 6, 7 తరగతులు హైదరాబాదు కేశవ మెమోరియల్ స్కూలులో చదివాడు. 8, 9 తరగతులు హైదరాబాదు మెథాడిస్ట్ స్కూలులో చదివాడు.

9, 10, 11 తరగతులు కోరుకొండ సైనిక్ స్కూలులో చదివాడు. బి.ఎస్. హైదరాబాదు న్యూసైన్సు కాలేజిలో చదివాడు. ఆ సమయంలోనే స...డెంటు లీడరుగా పనిచేశాడు. మంచి క్రీడాకారుడు.

తండ్రి ఓబులరెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పలుశాఖలలో పనిచేసినందున రాష్ట్రంలోని ముఖ్యమంత్రులందరితో ఆ కుటుంబానికి పరిచయాలున్నవి. ఆ పరిచయాలతోనే పెరిగాడు నాగార్జునరెడ్డి, తండ్రి ఓబులరెడ్డికి రాజకీయ వారసుడైనాడు. కాంగ్రెస్ పార్టీకి, కుటుంబం రాజకీయ పాత్రకు అండగా వున్నాడు.

1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కంభం నియోజకవర్గం నుండి తండ్రి ఓబులరెడ్డికి అండగా కృషిచేశాడు. 1978-83లలో ఓబులరెడ్డి, చెన్నారెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు.

నాగార్శునరెడ్డి 1981లో బేస్తవారిపేట నుండి పంచాయతీ సమితి ప్రెసిడెంటుగా చప్పిడి వెంగయ్యపై పోటీచేసి ఓడిపోయాడు. 1983లో కంభం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరవున శాసనసభకు పోటీచేసి ఎన్.టి.ఆర్. ప్రభంజనంలో గూడ గెలిచాడు. 1986లో మరల కంభం నియోజకవర్గం నుండి ఉడుముల వెంకటరెడ్డిపై పోటీచేసి ఓడిపోయాడు.

1986-87 సంవలో గిద్దలూరు, కంభం, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి, కందుకూరు, దర్శి నియోజకవర్గాల ప్రాంతాలలో వై.యస్. రాజశేఖరరెడ్డి, మైసూరారెడ్డి, గంగుల ప్రతాపరెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి వగైరాలతో కలిసి కరువుయాత్ర చేశాడు.

వెలుగొండ ప్రాజెక్టు కొరకు పాదయాత్ర, ప్రజా ఉద్యమం చేశాడు. 1989లో మరల కంభం అసెంబ్లీ నియోజకవర్గం కాగ్రెస్ అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేసి 28,000 జారిటీతో గెలిచాడు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలతో మమేకమై విస్తృతంగా నాలుగు పశ్చిమ ప్రాంత అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించి రైతుల నాదుకున్నాడు. ప్రభుత్వ కమిటీలలో, సలహామండళ్ళలో సభ్యుడిగా పనిచేశాడు.

1994లో మరల అసెంబ్లీ ఎన్నికలలో కంభం నియోజకవర్గం నుండి చప్పిడి వెంగయ్యపై పోటీచేసి ఓడాడు.

1999 అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసి చప్పడి వెంగయ్యపై 20,000 జారిటీతో గెలిచాడు. ఈయన

మెజారిటీ వలననే నేదురుమల్లి జనార్ధనరెడ్డి పార్లమెంటుకు నరసారావుపేట నుండి గెలవగలిగాడు. కంభం పాలశీతల కేంద్రం కందులవారి వలననే వచ్చింది. రాజకీయాలలో ఎప్పుడూ ప్రజలవక్షంలో వుండి అభివద్ధికై కృషి చేశాడు నాగార్జునరెడ్డి. వ్యవసాయం, పాడి, పరిశ్రమలు, వైద్య, విద్యారంగాలలో విశేషకృషి చేశాడు.

అయితే రాజకీయాలలో చాల మంది నాయకులకు సంభవించినట్లు నాగార్జునరెడ్డిని కూడ కాగ్రెస్ నాయకులు చిన్నచూపు చూసినట్లు భావించి, ఆయన తెలుగుదేశం పార్టీలోకి పోగా అక్కడ జిల్లా ఉపాధ్యక్ష పదవిలో కొంతకాలం పనిచేశాడు.

దురదృష్టవశాత్తు తక్కువ వయసులోనే స్వర్గస్తులైనాడు. నాయకులు, ప్రజలు ఘనంగా నివాళి తెలిపారు. నాగార్జునరెడ్డి తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ రైతు వక్షపాతిగానే పనిచేశాడు. ట్రాన్స్ఫర్మర్లను రైతులకు ఇప్పించగలిగాడు. నాగార్జునరెడ్డి స్నేహానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం.

మననున్న మానవతావాది. ప్రజలతో మమేకంగా వైషమ్యాలకు దూరంగా పనిచేశాడు. రాజకీయాలలో అందరివాడుగా ఉండటం కష్టమైనా సాధ్యం చేసుకున్నాడు. ధైర్యం నాగార్జునరెడ్డికి ఆస్తి.

అట్టి వ్యక్తిని రెడ్డికులం ఎన్నటికీ మరవదు. కంభం, బేస్తవారిపేట, కలుజువ్వలపాడు గ్రామాలలో ఆయన విగ్రహాలను నెలకొల్పి గౌరవించారు.

❊

### తెలుగువారి విజయ పతాక

# క్యాసంబెళ్ళి చెంగలరాయ రెడ్డి

కె.సి. రెడ్డిగారి పూర్తి పేరు క్యాసంబెళ్ళి చెంగలరాయ రెడ్డి. తండ్రి వెంకటరెడ్డి, తల్లి గంగోజమ్మ. వొక్కలిగ కుటుంబం. నేటి కర్నాటక రాష్ట్రం కోలారు జిల్లా బంగారు పేట తాలూకాలోని క్యాసంబెళ్ళి గ్రామం.

అమ్మమ్మ గారిది చిత్తూరు జిల్లా కుప్పం తాలూకా రాజాపేట. అక్కడే అమ్మమ్మ గారింట్లో జన్మించాడు. పాఠశాల విద్య కె.జి. లో చదివాడు. లండన్‌లో ఉన్నత విద్య, **1920** సం॥లో మద్రాసులో బి.ఎ. చదివి బంగారు పతకం సాధించాడు. **1926**లో మద్రాసులోనే లా చదివి లాయరు పట్టా పుచ్చుకున్నాడు. మంచి వక్త.

**1927**లో రాజకీయాలవైపు మొగ్గాడు. ప్రజాపక్ష పార్టీని స్థాపించాడు. అది రైతుపార్టీ. ప్రజామిత్రమండలితో చేయికలిపాడు. పీపుల్స్ ఫెడరేషన్‌గా (ప్రజా సంయుక్త పక్షంగా) పేరు మార్చి **1935** నుండి **1937** వరకు అధ్యక్షుడుగా వున్నాడు.

మహాత్మాగాంధీ కోలారు జిల్లా నందిగిరి వచ్చినప్పుడు ఆయనను కలిసి స్వాతంత్రోద్యమ ప్రేరేపితుడైనాడు. తన పార్టీని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశాడు.

ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని **1933**లో కోలారు జిల్లా బోర్డు అధ్యక్షుడై గ్రామగ్రామాన బీద బిక్కి ప్రజలతో మమేకమై రైతు నాయకుడుగా, పేదల

**(తరువాత భాగం 37వ, పేజీలో)**

# మహిళా తేజం - డికె. వెంకటేశ్వరమ్మ

గద్వాల దగ్గర అనంతపురం గ్రామంలో రంగారెడ్డి రామలింగమ్మ దంపతులకు వెంకటేశ్వరమ్మ 1926 లో జన్మించింది. తల్లిదండ్రులకు వెంకటేశ్వరమ్మ ఏకైక సంతానం. రంగారెడ్డి భూస్వామ్య రైతు. వీరి పూర్వికులు నాడగౌడలుగా పనిచేశారు. నాడగౌడ అంటే మండలాధిపతి అని అర్థం.

గద్వాల, ఆత్మకూరు, సంస్థనాదీశులు మొదట నాడగౌడరికం చేసిన వాళ్ళే. వెంకటేశ్వరమ్మ హిందీలో విశారద పరీక్ష ఉత్తీర్ణురాలు అయ్యింది. రామాయణ మహాభారతం గ్రంథాలు విద్యాభ్యాసంలో భాగంగా కంఠస్తం చేసింది. పురాణాల మీద చిన్నతనం నుండే మంచి పట్టు సాధించింది.

చిన్నతనం నుండి శ్రద్ద దేశ భక్తి, ఈ మూడు నియమాలను అనుసరించిన వెంకటేశ్వరమ్మ, తన జీవితం చివరి వరకు వాటినే అనుసరిస్తూ బతికింది. అందుకే గద్వాల రాజమాతగా నేటికి ప్రజల నాలుకల్లో బతుకుతున్నది.

**డీకే సత్యారెడ్డి జీవన సహచరిగా....**

వెంకటేశ్వరమ్మ వివాహం ధర్మవరపు కొట్టం సత్యారెడ్డితో 1940 వ దశకంలో జరిగింది. వివాహం నాటికి సత్యారెడ్డి నిజాం వ్యతిరేక పోరాటానికి మద్దతుదారుడుగా ఉన్నాడు. ఈ పోరాటాలు మనకెందుకు అంటూ ఆమె ఏనాడు భర్తకు అడ్డు చెప్పలేదు. జనం కోసం పోరాడటమే లక్ష్యంగా భర్తకు అన్నీ విధాలా సహకరించింది.

ఒకవైపు సత్యాపుల్లారెడ్డి,, పాగా పుల్లారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, గడియారం రామకృష్ణశర్మ, తదితరులతో కలిసి నిజాం వ్యతిరేక పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటూ తీరిక లేకుండా గడిపే వాడు.

నిజాం ప్రయివేటు సైన్యం రజాకార్ల ఆగడాలకు అడ్డంకులు సృష్టంచేవాడు. మరోవైపు సత్యరెడ్డిఇంటికి అజ్ఞాతవాసం గడుపుతున్న ఉద్యమ కారులు వచ్చి వెళ్లేవారు.

వచ్చిన ప్రతి ఒక్కరికి సత్యారెడ్డి ఇంట్లో రక్షణ... భోజన వసతి...దొరికేది. వెంకటేశ్వరమ్మ అన్నీ దగ్గరుండి సహనంతో చూసుకునేది. ఆ సమయంలోనే వెంకటేశ్వరమ్మకు తెలంగాణ రాజకీయ సామజిక ఆర్థిక పరిస్థితుల పట్ల ఒక అవగాహన ఏర్పడింది.

తర్వాత ఆ పరిస్థితులపై గట్టి పట్టు ఏర్పడటం మాత్రమే కాదు, కాలక్రమంలో మంచి వాగ్దాటి కూడా ఏర్పడింది. అనేక మంది ఉద్యమకారులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇంటో ఏర్పాటు చేసుకునే సమావేశల్లో పాల్గొనడం మొదలెట్టింది. ❊

నాయకుడుగా పేరు తెచ్చుకున్నాడు. కాంగ్రెస్ పార్టీలో, స్వాతంత్రోద్యమంలో ముఖ్యపాత్ర వహిస్తూ మైసూరు రాష్ట్రంలో ముఖ్యవ్యక్తి అయినాడు. ఉద్యమంలో పోరాట పటిమతో బ్రిటీషు వారికి కొరకరాని కొయ్య అయినాడు. ఈయన చేసిన స్వాతంత్ర పోరాటం ఒక ఎత్తైతే, కార్మికులను కర్షకులను సమీకరించి చేసిన పోరాటాలు మరొక ఎత్తు.

1938లో సత్యాగ్రహ సమరంలో అరెస్టయినాడు. కె.జి.ఎఫ్. బంగారు గని కార్మికుల సత్యాగ్రహంలో పాల్గొని చరిత్ర సృష్టించాడు. 1940లో ప్రజా ప్రతినిధుల సభలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందాడు.

1942 గాంధీజీ పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ప్రాంతీయ నాయకత్వం వహించి 12.8.1942న అరెస్టు కాబడ్డాడు. 1944లో విడుదలైనాడు. 1944లో న్యాయ విధానసభలో పోటీచేసి గెలుపొందాడు.

1946లో మైసూరులో 6వ మైసూరు కాంగ్రెస్ పార్టీ మహాసభకు అధ్యక్షుడై పార్టీకి సమర్ధ నాయకత్వం వహించి మైసూరు రాష్ట్రానికి ముఖ్య నాయకుడైనాడు. భారత రాజ్యాంగ (నిర్మాణ) శాసన సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైనాడు. భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైనాడు.

స్వాతంత్ర్యానంతరం మైసూరు సంస్థానాధిపతి తన సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయటాన్ని వ్యతిరేకించగా మైసూరు సంస్థ దివాన్ రామస్వామి మొదలియార్ తో చర్చలు జరిపి సామరస్యంగా మైసూరును భారతదేశ సార్వభౌమాధికారం క్రిందకు తెచ్చాడు. తదుపరి స్వతంత్ర భారతదేశంలో మైసూరు రాష్ట్రానికి 24.10.1947న ప్రథమ ముఖ్యమంత్రి అయినాడు. 30.03.1952 వరకు పదవి దేదీప్యమానంగా నిర్వహించాడు. రాజధానిని మైసూరు నుండి బెంగుళూరుకు మార్చాడు. 1952-57లో రాజ్యసభ సభ్యుడుగా రాణించాడు.

కేంద్రంలో పారిశ్రామికశాఖా మంత్రిగా చేశాడు. ఎన్నో కర్మాగారాలు ఏర్పాటు చేయించాడు. 1957-62లో కోలారు లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికై కేంద్రమంత్రియై గృహనిర్మాణ శాఖను నిర్వహించాడు. 1961-63లో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖను నిర్వహించారు.

ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ స్థాపింపజేశారు. 1963-64 లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉన్నారు. బెంగళూరులో విధానసౌధ నిర్మాణానికి నెహ్రూ గారిచే 13.07.1951న శంఖుస్థాపన చేయించారు.

తన హయాంలో బెంగుళూరులో హెచ్.యం.టి, బి. హెచ్.ఇ.ఎల్, రాంచి, భిలాయ్, దుర్గాపూర్ ఇనుము-ఉక్కు కర్మాగారాలు, తమిళనాడుకు నైవేలి లిగ్నైటు కర్మాగారాలు ఏర్పాటు చేయించాడు.

కేంద్ర గృహనిర్మాణ శాఖామంత్రిగా, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రిగా పదవులు నిర్వహించి సమర్ధ ప్రజా నాయకుడుగా, పాలనాదక్షుడుగా, రాజతంత్రజ్ఞునిగా, కేంద్ర నాయకులలో పేరుగాంచాడు. ❉

# మార్గదర్శి విద్యావిధాన సంస్కరణాభిలాషి - మన కట్టమంచి రామలింగా రెడ్డి

రామలింగారెడ్డి గారిది చిత్తూరు జిల్లాలోని (ఇవుడు చిత్తూరులో అంతర్భాగమైన) కట్టవుంచి గ్రాము. వ్యవసాయ కుటుంబం తండ్రి సుబ్రహ్మణ్యరెడ్డి ప్రముఖ న్యాయవాది. ఆయనకు కవిగా, వండితునిగా ఎక్కువకీర్తి.

వారి కుటుంబంలోని ప్రతివ్యక్తి రామాయణ భారతాలు చదివిన వారే. రామలింగారెడ్డిని చిన్నప్పటి నుండి మహాభారతం ఎక్కువగా ఆకర్షించి దానిలోని పద్యాలకు వ్యాఖ్యలు చెప్పేవాడు.

స్వగ్రామంలో ప్రాథమిక విద్య. చిత్తూరులో ఉన్నత పాఠశాల విద్య, (1896యస్.యస్.ఎల్.స) మద్రాను క్రైస్తవ కళాశాలలో చరిత్ర తత్వశాస్త్రంలో బి.ఎ. (1902లో) చదివాడు. భారత ప్రభుత్వ ఉపకార వేతనంతో ఇంగ్లండులో ఉన్నత విద్య కోసం వెళ్ళాడు.

కేంబ్రిడ్జిలో సెయింట్ జాన్స్ కళాశాలలో చేరి తన ప్రతిభను చూచి ఎగ్జిబిషన్, రైట్ బహుమతులను గెల్చుకున్నాడు. కళాశాల ధర్మాదాయాన్ని పొందే విద్యార్థిగా అర్హతను పొందాడు. అచట చరిత్రలో బి.ఎ. (ఆనర్సు) చదివాడు. అర్థ, తత్వశాస్త్రాలలో కూడ ప్రవేశం సంపాదించుకున్నాడు.

1905లో రామలింగారెడ్డి కేంబ్రిడ్జ్ లిబరల్ క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైనాడు. తర్వాత కేంబ్రిడ్జ్ యూనియన్ కు ఉపాధ్యక్షుడైనాడు. అదొక గొప్ప గౌరవం.

ఆ గౌరవానికి ఎంపికైన ప్రథము భారతీయుడు కూడ ఆయనే. ఆ తరువాత కొన్ని దశాబ్దాలకు కుమారమంగళం (భారతీయుడు) ఆ యూనియన్‌కు అధ్యక్షుడైనాడు. మేధావులతో వరిచయం పెంచుకున్నాడు. అనలో సంభాషణా చతురుడు. రామలింగారెడ్డి 1908లో భారతదేశానికి తిరిగివచ్చి బరోడా కళాశాలలో అధ్యావకునిగా చేరాడు.

ఆయనకున్న వాక్చాతుర్యము, ఉపన్యాసకేసరీయ వలన అధ్యావకునిగా ఆహ్వానించ బడ్డాడు. లాయరు కావాలనుకుని కొంత ఆలోచించి అధ్యావక వృత్తి స్వీకరించాడు. తరువాత కలకత్తాలో జాతీయ కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్ అయాడు.

ఆచార్యులుగానూ చేశాడు. ఆయనకున్న మాతృభాష, ఇంగ్లీషు భాషా ప్రావీణ్యాల వలన వలుచోట్ల అవకాశాలొచ్చాయి. రామలింగారెడ్డి ఉపన్యాసాల మాయాజాలానికి ఆకర్షితులైన వారిలో కె.ఎమ్.మున్షి గారొకరు.

1909లో విశ్వవిద్యాలయాల సంస్కరణలపై ప్రసంగిచటానికి మైసూరు సంస్థానము దివాన్ సర్ వి.వి.మాధవరావు ఆహ్వానించారు. ఆయన ఉపన్యాసం విన్నంత మైసూరు సంస్థానం ప్రభావితమై మైసూరు సంస్థాన సర్వీసులో చేర్చుకున్నారు.

ఆ సమయంలోనే మైసూరు యువరాజాతో పాటు ఐరోపాలో వివిధ విశ్వవిద్యాలయాల వనితీరు తెలుసు కునేందుకు వెళ్ళి అవకాశం సద్వినియోగం చేసుకున్నాడు. 1915లో ఆ ప్రణాళికతో మైసూరు విశ్వవిద్యాలయం స్థాపించగా 1916లో మైసూరు విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ అయ్యాడు.

ఆ విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖను

ప్రారంభించి శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ గారిని తెలుగు పండితునిగా నియమించాడు. 1918 నాటికి రాష్ట్రేతర వ్యక్తి అయినా గాని మైసూరు రాష్ట్రానికి ఇన్ స్పెక్టరు జనరల్ ఆఫ్ ఎద్యుకేషన్ గా రాజాగారు నియమించారు.

పాఠశాలలు లేని గ్రామాలన్నింటిలో పాఠశాలలు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. పాఠశాలల్లో పారిజనులకు ప్రవేశాలు కల్పించాడు. అది ఒక అభ్యుదయ చర్య.

అంతేగాక ఆసమయంలో భారత అర్థశాస్త్రం గ్రంథం వ్రాయగా దానిని మద్రాసులోని విజ్ఞాన చంద్రికాచుండలి 1914లో ప్రచురించింది. స్వంత రాష్ట్రానికి వచ్చే తలంపుతో 1921లో ఆశ్చర్యకరంగా అచట రాజీనామా చేశారు. వారు హతాశులైనారు.

1921లో దేశముతా స్వాతంత్రోద్యమంలో చేరివుంది. పొరపాటుగా జస్టిస్ పార్టీలో చేరి, తెలుసుకుని వైదొలిగాడు. తరువాత యునైటెడ్ నేషనల్ పార్టీ స్థాపించి రాజాపానగల్ మంత్రివర్గం పై విమర్శల వర్షం కురిపిస్తూ ప్రజల్లోకొచ్చాడు.

విద్యకు తక్కువ నిధులను కేటాయించటం పై విమర్శలెక్కువ చేశాడు. ముఖ్యమంత్రి పానగల్ రాజా పై విరుచుకుపడ్డాడు. ఆంధ్రవిశ్వవిద్యాలయం స్థాపనకు వత్తిడి చేశాడు.

1926లో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించబడింది. దానికి రెడ్డిగారినే ప్రధము ఉపాధ్యక్షుని చేశారు. ఉపాధ్యక్షునిగా ప్రథమంలో బెజవాడ నుండి విధులను నిర్వర్తించేవాడు. బెజవాడను ఫ్లోవాడ అనేవాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయంకు అన్నీ తానే అయినాడు. విశ్వవిద్యాలయానికి వారు ఆ భూములు అనువైనదిగా నిర్ణయించాడు. నిబంధనలు మొదలు చిహ్నాన్ని, ధ్యేయాన్ని తానే రచించాడు. చిహ్నంలో "తేజస్వినావధీతమను అని చేర్చి విద్యపై తనకున్న గౌరవాన్ని వెల్లడించాడు.

ఉపాధ్యక్షుడుగా ఉంటూనే సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని అతివాదాన్ని వ్యతిరేకించి జాతీయవాది అయినాడు. సోదర సోదరీమణులు చేస్తున్న త్యాగాలు, పడుతున్న బాధలు చూసి ప్రస్తుత పదవిలో ఉండలేనని ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశాడు. తరువాత సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని ఉపాధ్యక్షునిగా నియమించారు.

రాజకీయాల్లో పూర్తిగా మునిగాడు. 1935లో చిత్తూరు జిల్లా బోర్డు అధ్యక్షునిగా ఎన్నికైనాడు. తరువాత శాసన మండలికి ఎన్నికైనాడు. 1936లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి ఖాళీ అయినందున తిరిగి రామలింగారెడ్డినే ఉపాధ్యక్షుడుగా ప్రభుత్వం కోరింది. ఆయన అంగీకరించాడు.

1949 వరకూ ఉపాధ్యక్షుడుగా పనిచేసి మైసూరు విశ్వవిద్యాలయం ప్రోఛ్చా గా వెళ్ళాడు. తరువాత ఆంధ్రవిశ్వవిద్యాలయం "డాక్టర్ ఆఫ్ లెటర్సు" ఇచ్చి గౌరవించింది. తరువాత అనారోగ్యంతో రాజీనామా చేశారు.

రామలింగారెడ్డి గొప్పకవి. ఆయన వ్రాసిన "మునలమ్మ మరణం" ఇప్పటికీ గొప్ప కథా కావ్యమే. దానికి పింగళి లక్ష్మీకాంతం అంతటివారు సుదీర్ఘ పీఠిక వ్రాశారు. కవిత్వం సంప్రదాయ పద్ధతిలో వున్నా భావం ఆధునికం. రెండు పదుల వయసు కూడ నిండని విద్యార్థి

వయసులో వ్రాసిన ఈ కావ్యంలో "మునలమ్మ అనే మహిళ చేసిన త్యాగం వాస్తవ కథ చెప్పబడింది. ఇదొక సాహిత్య చరిత్ర..

"కవిత్వ తత్వ విచారము' గ్రంథం ఇప్పటికీ ఎప్పటికీ గొప్ప తెలుగు సాహిత్య విమర్శనా గ్రంథమే. దీనిని ఆంధ్ర విశ్వవిద్యాలయం 1941లో ప్రచురించింది. తెలుగు సాహిత్య విమర్శ అంశాన్ని ఎవరు ప్రస్తావించినా కవిత్వ తత్వ విచారము గ్రంథాన్ని పేర్కొనవలసిందే. ఇదొక మైలురాయి.

ఇంకా "అర్థశాస్త్రాని"ని అంకితం చేస్తూ వ్రాసిన "అంవకాలు" పద్యాలు, ఇతర ఖండికలు ఆయన కవిత్వానికి అద్దం వడతాయి. 1936లో వ్రాసిన "నవయామిని", సంస్కృత కావ్యం బిల్హణీయం, ఆంగ్లకవి బెర్నార్డ్ షా గ్రంధాలను గుర్తు చేస్తాయి.

ఆయన "వంచమి" వ్యాస సంపుటి, దానిలో సీత, ద్రౌపది పాత్రల ఔచిత్యం నేటి స్త్రీవాద కవులకు బుద్ధి పాఠాలు చెప్పేవిగా ఉన్నాయి.

"రంగనాథ రామాయణము కాకతీయ పాలకు సాచుంతరాజు (13వ శతాబ్దం నాటి) గోన బుద్ధారెడ్డి రాసినదేనని నిర్ధారించాడు. రామలింగారెడ్డి గొప్ప వ్యాసకర్త. ఆయన రాసిన వ్యాసాలు "వ్యానమంజరి"లో దొరుకుతాయి. ఇవిగాక ఆయన వ్రాసినవిగానే, ఆయనపై వ్రాసినవి గాని దాదాపు 35 గ్రంథాలున్నవి.

రెడ్డిగారు నునిశ్చిత బ్రహ్మచారి అయినా వివాహ వ్యవస్థను గురించి 8 విధాలైన వివాహాల గురించి ప్రాచీన సాహిత్యంలోనూ, ఆధునిక సాహిత్యంలోనూ తనకాలవు నమాజంలోను ఉన్న వాస్తవికతను గొప్పగా స్పష్టం చేశాడు తన వ్యాసాలలో. రెడ్డిగారు గొప్ప సామాజిక శాస్త్రవేత్త. ఆయన వ్రాసిన "భారత అర్థశాస్త్రము", ప్రజల, మేధావుల, ప్రభుత్వాల దృష్టి నాకర్షించింది. కౌటిల్యుడు తనకాలం నాటి అర్థశాస్త్రం వ్రాస్తే, రామలింగారెడ్డి వ్రాసిన అర్థశాస్త్రం తన కాలంనాటి అర్థశాస్త్రంగా, సామాజిక శాస్త్రంగా, వనరుల వినియోగ శాస్త్రంగా వలువురి ప్రశునల నందుకుంది.

దీనిలో దేశ వనరులు, పెట్టుబడులు, శారీరక శ్రమ, వుత్పత్తి, విలువలు, వ్యక్తి ప్రాధాన్యతలు చెప్పబడ్డాయి. ఇందులో అర్థసాధన లేకుండా ధర్మపోషణ సాధ్యం కాదనే సూత్రాన్ని బలంగా చెప్పారు. కానీ భారతదేశం అప్పటికే అస్తవ్యస్తంగా ఉండినది. నివారణోపాయాలను కూడ చెప్పాడు. పైన చెప్పుకున్నట్లు అసాధారణ కవిగానే కాక అసాధారణ వ్యక్తిగా కూడ పేరు పొందాడు.

ఆయన జీవితంలో ముఖ్యమైన ఘట్టాలు చాలవున్నై కవిగా మునలమ్మ మరణము, భారత అర్థశాస్త్రము, కవిత్వ తత్వ విచారము వగైరాలే కాక, వేమనను ఆయన కవిత్వానిని, సి.వి.బ్రౌన్ తరువాత కవులలోకి, ప్రజలలోకి తెచ్చింది రామలింగారెడ్డిగారే. లేకుంటే వేమన కవిత్వానికి ఇంత ప్రావకం వచ్చి వుండేది కాదేమో.

మొదట వేమన వద్యాల విషయం ఆకాశవాణి ద్వారా వెలుగులోనికి తెచ్చి, వ్యాసాల ద్వారా, సమావేశాల ద్వారా కవులు, రచయితలలోనికి తెచ్చి వేమన కవిత్వానికి ప్రాచకం తెచ్చాడు. ఇదొక గొప్ప విషయం.

అంతేకాక భారత ప్రభుత్వ ఉపకార వేతనంతో కేంబ్రిడ్జికి వెళ్ళి తరువాత కేంబ్రిడ్జ్ యూనియన్

ఉపాధ్యక్షుడైనాడు. ఒక భారతీయునికి, అదీ ఒక విద్యార్థికి ఎనలేని గౌరవం. తిరిగి వచ్చిన తరవాత బరోడా మహారాజా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా చేసి మైసూరు యువరాజుతో కలిసి యూరప్ సందర్శన కెళ్ళాడు.

మైసూరు మహారాజా కళాశాలకు ప్రిన్సిపాల్ అయినాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా రెండు దఫాలు ఎన్నిక కాబడ్డాడు (1922-26 మరియు 1985). ఆంధ్రమహాసభకు అధ్యక్షుడైనాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడటానికి, వాలేరులో స్థాపించుటకు ముఖ్యకారకుడైనాడు. దానిని సాధించుటకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడైనాడు

చిత్తూరు జిల్లా బోర్డు అధ్యక్షుడైనాడు (1935-36). అంతర్విశ్వవిద్యాలయాల బోర్డు చైర్మన్ గా ఎన్నుకోబడ్డాడు (1937). బ్రిటీషు ప్రభుత్వంవారు, ఆయన సేవలను గుర్తించి లినర్" బిరుదునిచ్చి గౌరవించారు (1942).

మైసూరు విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్‌గా పదవి నలంకరించారు. రామలింగారెడ్డి పండితుడు, గ్రంధకర్త. ముఖ్యంగా సాహితీ విమర్శకుడు, వక్త, రాజకీయవేత్త, పరిపాలకుడు, వ్యవహర్త, సంసారి, స్నేహపాత్రుడు, మార్గదర్శి విద్యావిధాన సంస్కరణాభిలాషి, ఏ రంగంలో తీసుకున్నా అగ్రస్థానమే.

ఎవరి పొగడ్తలు ఆయనకక్కరలేదు. ఎవరి విమర్శలకు ఆయన చలించలేదు. గుర్తుంచుకోవలసిన ప్రతిభాశాలి.రెడ్డిజాతికి మనకీర్తి తెచ్చిన మహావ్యక్తి. ❇

# అనవేముని బిరుదులు

అతని బిరుదులు ఎక్కువగా శ్రీశైలం శాసనంలో మనం చూడవచ్చు. పరిచితానేకగతి విశేషవారణ మారణోపాయుడు - ఏనుగులను వేటాడి చంపడంలో దిట్ట అని. ప్రజాపరిచిత చతుర్విధోపాయుడు - ప్రజలకు అపరిచితంగా వున్న సామ, దాన, భేద, దండోపాయాలు వుపయోగించడంలో తెలిసినవాడు.

క్షురికానసహాయం - కత్తిని సాయంగా తెచ్చుకున్నవాడు. కరవాలవైనతేయ - సాక్షాత్తు కత్తి పట్టుకున్న గరుడుడు - కలియుగ భేతాళ - కలియుగంలో బేతాళుడు.

సంగ్రామ ధనంజయ-యుద్ధంలో అర్జునుడి వంటివాడు. మహనీయాంధ్ర దేశ పట్టాభిషిక్త - మహనీయమైన ఆంధ్రదేశానికి పట్టాభిషిక్తుడు.

ప్రజాతోషకారి-ప్రజలను సంతోషపెట్టేవాడు. అనవేముడు ధర్మప్రభువు, సత్యసంధుడు. అందుకే ప్రజలు యీతనిని కొండవీటి రాజులందరిలో ధర్మాత్ముడని వేనోళ్ళ పొగిడారు. హేమాద్రికవి రచించిన చతుర్వరచింతామణి గ్రంథంలోని వ్రత మరియు దాన కాండల్లో చెప్పిన దానాలు చేశాడు.

శ్రీశైలం, కుమారాచలము, పంచారామములలో నిత్యనైవేద్యాలకు ఏర్పాట్లు చేశాడు. కాశీ విశ్వేశ్వరునకు అనేక భోగములు దత్తము చేశాడు. ఈతడు షట్కాల శివపూజా ధురంధరుడు. నిత్యము అరుణోదయ, తపనోదయ, సంగవ, మధ్యాహ్న, సాయంకాల, అర్ధరాత్రులనే షట్కాలాలలో శివార్చన చేసే శివ భక్తుడు. అనవేముడు వీరాన్నవేముడని పేరు గాంచాడు. ❇

# సోషల్ మీడియా సెన్సేషన్ "గద్వాల్ బిడ్డ" మృతి

కొన్నేళ్ల కిందట వివాదాస్పద వ్యాఖ్యలతో అతడు వెలుగులోకి వచ్చిన బాలుడు "గద్వాల్ బిడ్డ" మల్లికార్జున్ రెడ్డి మరణించాడు. అనారోగ్య సమస్యలతో ఈ బాలుడు కన్నుమూశాడు.

సోషల్ మీడియా సంచలనం "గద్వాల్ బిడ్డ"గా ఫేమస్ అయిన బాలుడు ఇకలేడు. ఎస్ మల్లికార్జున్ రెడ్డి అనే బాలుడు అనారోగ్యంతో ఆదివారం చనిపోయాడు.



జోగులాంబా గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం జిల్లేడుదిన్నె గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి అంటే సోషల్ మీడియాలో తెలియనివారు ఉండరు.

కొన్నేళ్ల కిందట దళితులపై చేసిన వ్యాఖ్యలతో అతడు వెలుగులోకి వచ్చాడు. దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో, పెద్దలు మందలించడంతో తాను చేసింది తప్పు అని తెలుసుకుని క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దు మణిగింది.

చిన్నతనంలోనే సోషల్ మీడియాలో భారీగా ఫాలోయర్లను సంపాదించుకున్న వారిలో మల్లికార్డున్ తప్పక ఉంటాడు. అతడిపై మీమ్స్ సైతం వాట్సాప్‌లో షేర్ అవుతుంటాయంటే బాలుడి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడికి చిన్నతనం నుంచి ఆస్తమాతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో ఆదివారం మల్లికార్జున్ రెడ్డి తుదిశ్వాస విడిచాడు.

తన డైలాగ్స్, హావభావాలతో సోషల్ మీడియాలో నెటిజన్లకు, ఫాలోయర్లకు హాస్యాన్ని పంచిన బాలుడు చిన్న వయసులో చనిపోయాడని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నారు.

సోషల్ మీడియాలో 'గద్వాల్ బిడ్డ' మల్లికార్జున్ రెడ్డి వీడియోలు వైరల్ అవుతుంటాయి. కొందరు చిన్నారులు తమ ముద్దు ముద్దు మాటలతో వైరల్ అవుతుంటే..

కొందరు కామెడీ చేస్తారు, మరికొందరు విలక్షణ కామెడీ, లేదా వివాదాస్పద వ్యాఖ్యలతో ట్రెండ్ అవుతుంటారు.

మల్లికార్జున్ మొదట వివాదాస్పద కామెంట్లతో వెలుగులోకి వచ్చినా.. ఆపై అతడి మాటలు ఇతరులకు భిన్నంగా ఉండటంతో సోషల్ మీడియాలో అతడి మీమ్స్ వైరల్ అవుతుంటాయి.

దర్శకుడు రాంగోపాల్ వర్మ పై మల్లికార్జున్ రెడ్డి చేసిన వీడియోకు విశేష స్పందన లభించింది. వర్మపై కామెంట్స్ చేస్తూ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.

# పేదల ఊసే లేని బడ్జెట్ : బడ్జెట్ గురించి చిదంబరం గారి వ్యాసం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2022-23 ప్రజల ప్రాధాన్యతలను విస్మరించి, కార్పొరేట్లకు, సంస్కరణల కొనసాగింపునకు పెద్దపీట వేసింది.

కరోనా కారణంగా ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణ స్థాయి క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో పన్నులలో కనీస వెసులుబాటు కల్పించకపోవడం, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటం తప్ప ఆత్మ నిర్భర్ నినాదంలో భాగం కాజాలదు.

ప్రభుత్వ ఆదాయం పెద్ద ఎత్తున వృద్ధి చెందడానికి ప్రధాన కారణం తీవ్రమైన పన్ను వసూళ్ళే. మొత్తం పన్నుల రూపంలో ఆదాయం 64.9% మేరకు, వ్యక్తిగత ఆదాయపు పన్ను 47.2% మేరకు, జీఎస్‌టి వసూళ్ళు 61.4%కు పెరిగాయి.

అయినప్పటికీ వ్యక్తిగత ఆదాయపు పన్ను స్లాబులో ఎలాంటి మార్పు ప్రకటించకుండా వేతన జీవులకు ఈ బడ్జెట్ మరోసారి నిరాశను మిగిల్చింది. అనేక నిత్యావసర, అత్యవసర వస్తూత్పత్తుల మీద, సర్వీసుల మీద జీఎస్‌టి భారాన్ని తగ్గించాలన్న డిమాండును పరిగణనలోకి తీసుకోలేదు.

మరోవైపు కార్పొరేట్ ట్యాక్సును 12% నుంచి 7%కి తగ్గించటం ప్రభుత్వ ప్రకటిత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగమే.

కేంద్ర బడ్జెట్ మొత్తం నిధులలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు గతంలో 3.97 శాతం కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో దానిని 3.51 శాతానికి తగ్గించారు.

'ఆత్మనిర్భర్ భారత్' క్రింద వ్యవసాయానికి లక్ష కోట్లతో నిధి ఏర్పాటు చేస్తామని చేసిన ప్రకటన అమలుకు నోచుకోలేదు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలుకు కనీస ప్రయత్నం కానరాలేదు. ఇటీవలే దేశంలో అతిపెద్ద రైతాంగ ఉద్యమం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వందలాది రైతు సంఘాలు లేవనెత్తిన అనేక కీలక డిమాండ్లకు సంబంధించి రేఖామాత్ర ప్రస్తావన కూడా లేకపోవడం ఉద్దేశపూర్వకమే.

కనీస మద్దతు ధర అందించటానికి నిధులు కేటాయించకపోగా, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని గత బడ్జెట్‌లో ప్రభుత్వం ఇచ్చిన హామీని మరిచి, ప్రస్తుతం అమలులో ఉన్న పలు వ్యవసాయ అభివృద్ధి పథకాలకు కూడా బడ్జెట్‌లో కోత విధించారు.

సంస్కరణలు ఆదాయ అంతరాలను పెంచుతున్నాయని, సంపద కేంద్రీకరణకు దారి తీస్తున్నాయిని, ప్రభుత్వాలు పేదరికంలోకి నెట్టబడి, ప్రైవేటు వ్యక్తులు సంపన్నులవుతున్నారని అనేక అంతర్జాతీయ నివేదికలు పేర్కొంటున్నాయి.

ఈ నేపథ్యంలో ఎయిరిండియా వ్యూహాత్మక అమ్మకపు ప్రక్రియ టాటా గ్రూపు యాజమాన్యానికి బదిలీ చేయడం ద్వారా ముగిసినదని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని 65 వేల కోట్లుగా నిర్దేశించామని, ఎల్ఐసిలో ఐపిఓ ప్రక్రియను త్వరలోనే చేపడతామని, నీలాంచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌ను అమ్మడానికి వ్యూహాత్మక భాగస్వామిని ఎంపిక చేసామనే బడ్జెట్ ప్రకటనలు, సంస్కరణల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల వాటాలను, ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టే కార్యాచరణ కొనసాగింపే. ప్రజల కొనుగోలు శక్తి పెంచే చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం, దీనికి

భిన్నంగా ఎరువుల రాయితీలో 25%, ఆహార సబ్సిడీలో 28%, పెట్రోలియం సబ్సిడీలో 11% కోతలు విధించి తద్వారా ప్రజలపై మరింత భారం మోపింది.

టోకు ధరల సూచీ ప్రకారం ప్రైస్ ఇండెక్స్ 13.56 శాతం, వినిమయ ధరల సూచీ ప్రకారం 5.6 ఉన్న ద్రవ్యోల్బణం స్థాయిని భవిష్యత్తులో 2.6 స్థాయికి కట్టడిచేయడం ఆచరణ సాధ్యం కాని అంశం.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల భారాలు తగ్గించడానికి, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు వంటి కనీస ప్రత్యామ్నాయాలకు బడ్జెట్‌లో స్థానమేలేదు.

పేదల పలుకే లేకుండా, మధ్యతరగతి మాటే రాకుండా, రాబోయే 25 సంవత్సరాలకు జరిగే ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ పునాది వేస్తుందని ఆర్థిక మంత్రి పేర్కొనటం, వర్తమానాన్ని విస్మరించి భవిష్యత్‌ను ఊహించటమే.

దేశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలను జరుపుకుంటున్న ఈ 'అమృత్ మహోత్సవం' నుంచి 'అమృత కాలం'లోకి అడుగుపెడుతున్న భారత్‌ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఈ బడ్జెట్ తొలి అడుగు అన్న ఆర్థిక మంత్రి వ్యాఖ్యలకు భిన్నంగా, దేశంలో స్వాతంత్ర్యానంతరం పెద్ద ఎత్తున జరిగిన రైతాంగ పోరాటం ఒక ప్రక్క,

కోట్లాది మంది కార్మికులు సమ్మెలకు సిద్ధమౌతున్న పరిస్థితులు మరోప్రక్క చూసినప్పుడు, అడుగులు పడుతోంది భారమౌతున్న ప్రభుత్వ విధానాలకి ప్రత్యామ్నాయం కోసంగానే భావించాలి.

భారత్ ఒక యువదేశం. దేశ జనాభా నడిమి వయస్సు (మీడియన్ ఏజ్) 28.43 సంవత్సరాలు. మనకు తీవ్ర సవాళ్లు విసురుతున్న ఒక కఠోర సమస్య-

**( తరువాతి భాగం 46వ, పేజీలో )**

**( 38 వ, పేజీలోని భాగం తరువాత )**

పురుడు పోసుకుంది. కొంతకాలానికి చిన్నపరెడ్డి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముగ్గురు వ్యక్తులు చంపబడ్డారు. రామకృష్ణారెడ్డి కొద్ది రోజులు జైలుకు వెళ్ళాదు కానీ కేసు నిరూపించబడలేదు.

## రాజకీయరంగంలో

1983లో టీడీపీ ఆవిర్భావం జరిగింది. రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. సీమలో ఆధిపత్య పోరుకి పార్టీలు వేదిక అయ్యాయి. ఈ సమయంలో ప్రత్యర్థి బిజ్జం వర్గం కాంగ్రెసులోనే ఉండటం మూలాన, చల్లా టీడీపీలో చేరారు.

ఇది ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం. 1983 – 2020 వరకు మూడు సార్లు ఎమ్మెల్యేగా (1983–1999–2004) వివిధ నియోజక వర్గాల నుండి గెలుపొందారు. మరణించే నాటికి ఎమ్మెల్సీగా కొనసాగారు.

ముఖ్యంగా సీమ ప్రాంతంలో ఎన్నికలు అంటే అది కొదమ సింహాల పోరు! గెలిచినా ఓడినా ఒకటే విలువ! తోడుగా ఫాక్షన్ పంజా. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఓటమి అనేది వెనకడుగు కాదు. ఎవ్వరి బలాబలాలు వాళ్లకి ఉంటాయి.

1983 ఎన్నికల్లో టిడిపి నుండి పోటీచేసి పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపొందారు. నిత్యం ప్రజలతో మమేకమై రోడ్లు, తాగునీరు, విద్యుత్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దఎత్తున శ్రీకారం చుట్టారు.

1989లో డోన్ అసెంబ్లీ స్థానం పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ ప్రజల మధ్యే తిరిగారు. 1991లో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా టిడిపి నుండి బరిలో నిలిచి, కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాపరెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. కానీ నిరాశ చెందలేదు.

1994లో కోవెలకుంట్ల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి

( 45వ, పేజీ తరువాత...)

నిరుద్యోగం. కేంద్రంలో అధికారానికి పోటీ పడినప్పుడు నరేంద్ర మోదీకి ఈ విషయం బాగా తెలుసు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తానని 2014 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆయన పదే పదే హామీ ఇచ్చారు.

యువ ఓటర్లు పూర్తిగా ఆయనకే మద్దతునిచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన వైఖరి మారిపోయింది. పకోడీలు అమ్మడం కూడాఉద్యోగమేనని ఆయన ఉద్ఘాటించారు!

గత ఏడు సంవత్సరాలలో నిరుద్యోగం బాగా పెరిగిపోయింది. కరోనా విపత్తు, లాక్‌డౌన్‌లతో నిరుద్యోగుల సంఖ్య బాగా పెరిగిపోయింది 60 లక్షల ఎమ్ఎస్ఎమ్ఇ (సూక్ష్మ, చిన్న, మధ్య, తరహా వ్యాపార సంస్థలు) మూతపడ్డాయి. లక్షలాది కార్మికులుఉద్యో గాలు కోల్పోయారు.

దర్జీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ మొదలైన స్వయం ఉపాధి కార్మికులూ వీధినపడ్డారు. నష్టపోయిన
ఉద్యోగాలు మళ్లీ పునరుద్ధరణ అయ్యే అవకాశాలు ఎంతమాత్రం లేవు.

నిరుద్యోగిత రేటు ప్రస్తుతం పట్టణాలలో 8 శాతంగా, పల్లె ప్రాంతాలలో 6 శాతంగా ఉంది. లాక్‌డౌన్ అనంతరం పనికి తిరిగివచ్చిన వారికి వేతన కోతలు స్వాగతం పలికాయి.

గత రెండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 84 శాతం కుటుంబాలు ఏదో ఒక మేరకు ఆదాయాన్ని కోల్పోయాయి. ఈ నేపథ్యంలో రాబోయే ఐదు సంవత్సరాలలో 60 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని 2022-23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ హామీ ఇచ్చింది. కొత్తగా ఏడాదికి 12 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తారన్న మాట! ఏటా కార్మిక శ్రేణుల్లో కొత్తగా ప్రవేశిస్తున్న వారి సంఖ్య 47.5శాతం. ఈ వాస్తవాలు చెబుతున్న సత్యమేమిటి? నిరుద్యోగం పెరుగుతోంది- ముఖ్యంగా ఏమంత విద్యావంతులు కానివారే ఎక్కువగా నిరుద్యోగులవుతున్నారు.

సంక్షేమం ఒక విశాల భావన. జీవనాధారం, ఉద్యోగం, ఆహారం, ఆరోగ్య భద్రత, విద్య, సామాజిక భద్రత, విశ్రాంతి, వినోదం మొదలైనవన్నీ ఆ భావన పరిధిలోకి వస్తాయి.

ఈ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకే సంక్షేమ చర్యలను ఉద్దేశించుతారు. ఉదాహరణకు జీవనాధారాల సమస్యకు పరిష్కారంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలుపరుస్తున్నారు.

ఆహార సమస్యకు పరిష్కారంగా జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తీసుకువచ్చారు. విద్యాహక్కు చట్టం, ఆరోగ్య బీమా పథకం మొదలైనవి కూడా ఈ కోవలోనివే. వీటికి కొత్త బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉన్నాయి?

గ్రామీణ ఉపాధి హామీ, ఆరోగ్య బీమా, ఆహార భద్రతకు గత ఆర్థిక సంవత్సర కేటాయింపుల కంటే కొత్త బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయి! ఇంకా పెట్రోలియం, ఎరువులు, మధ్యాహ్న భోజన పథకం, పంటల బీమా మొదలైన వాటి కేటాయింపులు కూడా అదే విధంగా ఉన్నాయి మరి. మొత్తం సబ్సిడీ బిల్లులో 27 శాతం కోత పడింది.

ఇది చాలా విపరీతమైన తగ్గింపు. మరి సంక్షేమం ఎలా సమకూరుతుంది?నిరుపేదలకు ప్రత్యక్ష నగదు బదిలీ, ఉచిత రేషన్ల ప్రసక్తే బడ్జెట్‌లో లేదు. సామాజిక భద్రతా పెన్షన్లు యథాతథంగా ఉన్నాయి. పోషకాహారలోపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకునే అవకాశాలు లేవు.

గత రెండు సంవత్సరాలుగా పాఠశాల బాలలకు విద్య సరిగ్గా అందుతోందా? మధ్య తరగతి ప్రజలకు పన్నుల ఉపశమనం లేదు. వినియోగదారులకు జీఎస్టీ భారం తగ్గనేలేదు.

సంక్షేమాన్ని గాలికి వదిలేశారు! మరి ఇలాగాక ఎలా అర్థం చేసుకోవాలి? సంపద సృష్టిని నేను సమర్థిస్తాను. కొత్త పెట్టుబడికి మూలం సంపదే. పర్యవసానంగా కొత్త మదుపులకు అది దోహదం చేస్తుంది.

పెరుగుతున్న ఆదాయాలు సంపద సంచయానికి దారితీస్తాయి. ఆదాయం, సంపద రెండూ మదుపులను పెంచుతాయి నవకల్పనలకు, దాతృత్వ కార్యకలాపాలకు, ఇతర ఉపయోగాలకు ఊతమవుతాయి.

సంపద సృష్టిని నేను వ్యతిరేకించను. సంపద సంచయాన్ని నేను కచ్చితంగా వ్యతిరేకిస్తాను. సంపద సంచయంతో సమాజంలో అసమానతలు పెరుగుతాయి.

ఒక అధ్యయనం ప్రకారం అసమానతలు తీవ్రంగా ఉన్న దేశాలలో భారత్ ఒకటి. కోట్లాది పేద ప్రజల జీవనాధారాలు, సంక్షేమాన్ని విస్మరించి, పెట్టుబడి సాంద్ర మదుపులు, అధునాతన శాస్త్ర సాంకేతికతలు, డిజిటైజేషన్ ప్రాతిపదికన వార్షిక బడ్జెట్‌ను రూపొందించడం పేదలను అపహాస్యం చేయడమే కాదూ?

పేదలకు సహాయపడడానికి మరిన్ని ఆర్థిక వనరులు అవసరమయితే అందుకు సరైన మార్గం కుబేరుల సంపదను ఉపయోగించుకోవడమే.

142 మంది సంపన్న భారతీయుల మొత్తం ఆస్తుల విలువ రూ.53,00,000 కోట్లు. ఆ ఆర్థిక వనరులు పేదల సంక్షేమానికి ఉపయోగపడేలా పటిష్ఠ చర్యలు చేపట్టడం ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. ❊

# సైదాపురంలో ఏం జరిగింది?

సైదాపురం గ్రామపెద్దలు మాలీ పటేల్ రాపోలు కొండల్ రెడ్డి , క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి గార్లు గ్రామంలో శాంతి భద్రతలు, ఐక్యత, వీరి లక్ష్యం. ఈ క్రమంలో మొదటినుండి కూడా గ్రామంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా, ముగ్గురిలో ఎవ్వరో ఒకరి ఇంటి తలుపులు తట్టేవారు. కాదనకుండా లేదనకుండా సాయం కోరి వచ్చిన ప్రజలకు పెద్దలు వెన్నుదన్నుగా నిలబడేవారు ఈ పెద్దమనుషులకి సర్కారుతో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. కానీ ఇది తటస్థం.

1947 డిసెంబర్ నాటికి సాయుధ పోరాటం క్రమంగా ఊపందుకుంటున్నది. క్రమంగా పరిసర ప్రాంతాల్లోనే కాదు సైదాపురం గ్రామంలోనూ రజాకార్ల ఆగడాలు చెదురు మదురుగా ఆరంభం అయ్యాయి. గ్రామాల్లో రజాకార్లు సృష్టించే అలజడికి చేసే అల్లర్లకు, పాల్పడే దొంగతనాలకు, దగా పడ్డ ప్రజలను పెద్దమనుషులు ఎప్పటికప్పుడు తమ వంతుగా ఆదుకుంటున్నారు.

సాయుధ దళాలకు సహకరించడానికి పెద్దమనుషులు మొదట ఒప్పుకోలేదు. ఆంధ్రమహాసభతో సంబంధం లేకుండా తమ గ్రామంలో రక్షణ దళాలు ఏర్పాటు చేసుకోవాలి అనుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సైదాపురం ప్రాంతంలో దళాలు తమ కార్యకలాపాలు జరుపుకోవాలి అంటే గ్రామపెద్దల అండదండలు కావాలి. అందుకే సైదాపురం దళంలో ఉన్న పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కల్లూరి భద్రారెడ్డి గార్లచొరవతో ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు గ్రామపెద్దలను కలిసాడు. ప్రభుత్వం తీరు తెన్నులను వివరిస్తూ సుదీర్ఘ మంతనాలు చేసాడు. ❊

# తెలంగాణ సాయుధ పోరాటయోధులు : ఆరుట్ల

బొమ్మిరెడ్డి నాగిరెడ్డి (డిసెంబర్ 2,1912 – ఫిబ్రవరి 25, 2004) తెలుగు సినీనిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత.

ఈయన డిసెంబర్ 2, 1912న కడప జిల్లా, కొండాపురం మండలంలోని పొట్టిపాడు గ్రామంలో అమ్మమ్మ ఇంట, రైతు కుటుంబంలో జన్మించాడు. ఈయన స్వస్థలం, సింహాద్రిపురం మండలంలోని ఎద్దులయ్యగారి కొత్తపల్లె (వై.కొత్తపల్లె) గ్రామం.



ఆ పల్లెటూరి వీధిబడిలో రామాయణ మహాభారతాలు, భాగవతం లాంటి పురాణగ్రంథాలను మాత్రమే బోధించేవారు. ధర్మబద్ధమైన జీవితం ఎలా గడపాలో ఉపాధ్యాయుడు పిల్లలకు రోజూ చెప్పేవాడు. ప్రాచీన గ్రంథాల్లోని సూక్తులను, సుభాషితాలను పిల్లలచేత కంఠస్థం చేయించేవాడు.

ఆ ఉపాధ్యాయుడి వద్ద చదువుకున్న నాగిరెడ్డి పది, పన్నెండేళ్ళు వచ్చేనాటికే పురాణేతిహాసాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోగలిగాడు. అవన్నీ ఆయన ఆలోచనావిధానాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి.

ఆ తర్వాత ఆయన మద్రాసు (ఈనాటి చెన్నై) నగరాన్ని చేరుకుని కొన్నేళ్ళపాటు పాఠశాల విద్య అభ్యసించాడు. పాఠశాల విద్య పూర్తి కాకుండానే ఆయన తన కుటుంబం నడుపుతున్న ఎగుమతి వ్యాపార బాధ్యతలు చేపట్టవలసివచ్చింది.

యువకుడుగా అతని స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఖాదీ ఉద్యమంలో పాల్గొన్నాడు. కానీ వ్యాపార నిమిత్తం బర్మా వెళ్ళవలసి వచ్చింది. అయితే రెండవ ప్రపంచ యుద్ధసమయంలో వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నది. ఆయన మళ్ళీ జీవితం కొత్తగా ప్రారంభించవలసివచ్చింది. ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించాడు. క్రమంగా ప్రచురణారంగప్రవేశానికి అదే దోహదం చేసింది. ఆంధ్రజ్యోతి అనే సామాజిక–రాజకీయ పత్రికను ప్రారంభించాడు.

అప్పుడే చక్రపాణి సాహచర్యం లభించింది. ఇద్దరూ కలిసి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక పత్రికను తీసుకురావాలనుకున్నారు.

దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఒక నెల ముందుగా చందమామ ఆవిర్భావం జరిగి దినదినప్రవర్ధమానం కాసాగింది. ఆ తర్వాత ఆయన సినిమా నిర్మాణరంగప్రవేశం చేశాడు.

1974లో ఆయన దృష్టి వైద్యరంగం మీదికి మళ్ళింది. మద్రాసులో రెండు ఆసుపత్రులను

నెలకొల్పాడు. కఠినశ్రమ, నిరాడంబరత, వినయం, నిర్దిష్ట పథకాలు రూపొందించడం, ఆయన సహజ గుణాలు. ఆయన పలికే ప్రతి మాటలోనూ, చేసే ప్రతి పనిలోనూ భారతీయ తాత్వికదృష్టి, ముఖ్యంగా భగవద్గీత ప్రబోధించే కర్మసిద్ధాంతప్రభావం స్పష్టంగా కనిపించేది.

ముద్రణ, ప్రచురణ, సినిమా రంగాల నుంచీబీ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలనుంచీ ఎన్నో అవార్డులూ, సత్కారాలూ ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయి. విశ్వవిద్యాలయాలు గౌరవడాక్టరేట్లతో సత్కరించాయి.

మొదట్నుంచి నాగిరెడ్డికి పబ్లిసిటీ విభాగం పట్ల ఆసక్తి ఉండేది. ఆయన తన అన్నగారైన బి.ఎన్.రెడ్డి స్థాపించిన వాహినీ సంస్థలో భాగస్వామిగా చేరాడు. రెండవప్రపంచయుద్ధ కాలంలో (1941లో) వాళ్ళ సరుకు తీసుకువెళ్తున్న ఓడ బాంబుదాడిలో ధ్వంసం కావడంతో పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది. ఆ పరిస్థితుల్లో వ్యాపారం కొనసాగించలేక తన స్వగ్రామమైన ఓరంపాడు చేరాడు.

ఆ తర్వాత వాహినీ వారి భక్తపోతనకు దర్శకత్వం వహించిన కె.వి.రెడ్డి నాగిరెడ్డిని మద్రాసుకు పిలిపించి ఆ చిత్రం తాలూకు పబ్లిసిటీ వ్యవహారాలు అప్పజెప్పాడు. సరిగ్గా అదే సమయంలో జెమినీ వారి బాలనాగమ్మ విడుదలైంది.

జెమినీ వారు తమ చిత్రాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయిస్తారు. దానికి దీటుగా ఉండడానికి నాగిరెడ్డి మద్రాసులో హనుమంతుడి భారీ కటౌట్లు పెట్టించి వినూత్న రీతిలో ప్రచారం చేయించాడు. ఆ పబ్లిసిటీ చిత్ర విజయానికి బాగా తోడ్పడింది. దాంతో కె.వి.రెడ్డి ఆయనకు 500 రూపాయలు బహుమతిగా ఇచ్చాడు. ఆ మొత్తంతో నాగిరెడ్డి ఒక ఆస్టిన్ కారు కొన్నాడు.

1950లో నిర్మాతగా మారి చక్రపాణితో కలిసి విజయా ప్రొడక్షన్స్ స్థాపించాడు. ఉన్నతమైన ప్రమాణాలతో పండితపామర జనరంజకంగా సినిమాలు తీసిన విజయా సంస్థ తెలుగు సినిమా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని సృష్టించింది.

1950లో వచ్చిన షావుకారుతో మొదలైన ప్రస్థానం 1962లో వచ్చిన గుండమ్మ కథ వరకు ఉచ్ఛస్థితిలో కొనసాగింది. విజయుడనేది మహాభారత వీరుడు అర్జునుడి పేర్లలో ఒకటి.

గెలుపును సూచించే ఆ పేరునే నాగిరెడ్డి తమ సంస్థకు ఎన్నుకున్నాడు. ఆ పేరు విజయా సంస్థకు సార్థకం కావడమే గాక పత్రికా ప్రచురణ, వైద్యం లాంటి ఇతర రంగాల్లో కూడా ఆయన్నే అంటిపెట్టుకుని ఆయన్ను విజయాధినేతగా మార్చింది. అర్జునుడి పతాకంపై పర్వతాన్ని మోసుకొస్తున్న హనుమంతుడి బొమ్మ ఉంటుంది.

"జెండాపై కపిరాజు(హనుమంతుడు)" అని అందుకే అంటారు. అర్జునుడి ఆ పతాకమే విజయావారి లోగోలోనూ ఉంటుంది. లోగోలో "క్రియా సిద్ధి స్సత్వే భవతి" అనే ఆర్యోక్తి ఉంటుంది.

విజయాసంస్థ ఏర్పడిన నాటి నుంచి 'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' వరకు వారి ప్రతి సినిమాలోనూ హీరో ఎన్.టి. రామారావు గారే. ఆయనతో బాటు విజయావారి ఆస్థాన నటులుగా ఉన్నవాళ్ళు ఎస్వీ.రంగారావు, సూర్యకాంతం, రేలంగి,

# లోకోత్తమ యోధుడు మా తరిమెల్ల నాగిరెడ్డి

నాగిరెడ్డి గారి తండ్రి సుబ్బారెడ్డి, తల్లి ఆదిలక్ష్మమ్మ, భార్య లక్ష్మీకాంతమ్మ తమ్ముళ్ళురంగారెడ్డి, కృష్ణారెడ్డి, రావదానరెడ్డిబీ కుమార్తె: సుజాత, చెల్లెళు రమాదేవి, ఉమాదేవి.

తరిమెల నాగిరెడ్డి గారిది అనంతపురం జిల్లా తరిమే గ్రామం. భూస్వామ్య కుటుంబం. తండ్రి కాంగ్రెస్ పార్టీ. భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మరియు నాగిరెడ్డి, బాహబావమరదులు సంజీవరెడ్డి తల్లి తరిమెలవారి ఆడపడుచు. నాగిరెడ్డి పాఠశాల విద్య గ్రాములోనే జరిగింది.



హైస్కూలు విద్య థియోసాఫికల్ హైస్కూలూ అడయాలో, యన్.యన్.యన వరకు రిషివ్యాలీలో, కళాశాల విద్య మద్రాను లయోలా కాలేజిలో, ఎం.ఎ. మరియు లా బెనారెన్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివాడు. విశ్వవిద్యాలయంలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడైనాడు. ఈయనే తొలి ఆంధ్రదేశ యూనియన్ అధ్యక్షుడు.

విద్యార్థి దశ నుండి నమానత్వం పై దృష్టి సారించాడు. లయోలా కాలేజి యాజమాన్యము, నాగిరెడ్డి, జవహర్‌లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుడు, తదువరి రామస్వామి ముదలియారకు నత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రచారానికెళ్ళినందుకు, వ్యాస రచన పోటీల్లో మహమ్మద్ బీన్ తుగ్లక్ ను ప్రశంసించినందుకు చాలసార్లు జరిమానా విధించింది.

విశ్వవిద్యాలయంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై కమ్యూనిస్టు అయి బలగాన్ని కూడగట్టాడు. భారతదేశంలో మార్క్సిజాన్ని అమలు చేయవచ్చని నమ్మాడు. విశ్వవిద్యాలయ ఉపకృపతిని నిలదీశాడు. మహాత్మాగాంధీకి అది తెలిసి క్షమాపణ చెప్పమని నాగిరెడ్డికి లేఖ రాశాడు. నాగిరెడ్డి ఒప్పుకోలేదు. తిరస్కరించాడు.

చంద్ర పుల్లారెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి కూడ అక్కడే కమ్యూనిన్నలైనారు. నాగిరెడ్డి 1939లో బెనారెలో కమ్యూనిస్టు పార్టీ కార్డు హోల్డర్ అయినాడు. నాగిరెడ్డికి 20-10-1943న వివాహం జరిగింది.

తెలంగాణా రైతుల పోరాటానికి మద్దతు ప్రకటించి రాయలసీమలో ఉద్యమ నిర్మాణ బాధ్యతలు స్వీకరించి భూస్వాముల పై పోరాటం చేశాడు. భూ వంపిణీ ఆయన ధ్యేయం.

తన తండ్రిపై కూడ ఉద్యమించాడు. కుటుంబంలో తన భాగానికి వచ్చిన భూమిని పేదలకు వంచాడు. ఇంతటి ప్రజాస్వామిక విప్లవమార్గం అవలంభించాడు. 1940లో కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక ఏడాది జైలు శిక్ష అనుభవించాడు.

చురుకైన జీవితం అనుభవిస్తూ జాతీయస్థాయి నాయకత్వ స్థాయికి ఎదిగాడు. పార్టీ వర్గాలలో ఆయన టి.ఎన్.గా సుపరిచితుడు.ఆయన జీవితంలో జైలు

జీవితం, అజ్ఞాతవాసం, శాసనసభ్యత్వం, లోకసభ్యత్వం, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకత్వం, రాష్ట్రంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ లాంటివి కొన్ని భాగాలు.

1952 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా బావ నీలం సంజీవరెడ్డి పై పోటీచేసి, జైలులో ఉండి కూడ గెలిచి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికై శాసనసభలో ప్రతిపక్ష నాయకుడై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అయి ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించాడు.

1957 పార్లమెంటు ఎన్నికలలో అనంతపురం లోకసభ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచాడు. పైడి లక్షయ్య ఓడిపోయాడు. 1962లో పుల్లూరు నుండి, 1967లో అనంతపురం నుండి ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనాడు.

కేవలం ఎన్నికల ద్వారా, శాసనసభల ద్వారా విముక్తి సాధ్యం కాదని 1969లో శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చాడు. అప్పటికే కమ్యూనిస్టులలో భావ సారూప్యత తొలగి సి.పి.ఐ.గా కొందరు, సి.పి.ఐ.(యమ్)గా కొందరు చీలిపోయినప్పుడు నాగిరెడ్డి సి.పి. ఐయమ్)లో ఉన్నాడు. కాని కాలక్రమేణా సి.పి.ఐ.(యమ్) కూడ తన వేగాన్ని అందుకోలేక పోయింది.

సి.పి.ఐ.(యమ్) నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్ విప్లవకారుల సమన్వయ కమిటీని స్థాపించాడు. అవుడే నక్సలైటు ఉద్యమం, శ్రీకాకుళ సాయుధ తిరుగుబాటు వచ్చాయి. విప్లవోద్యమ నిర్మాణానికి అంకితమైనాడు. దేశం తాకట్టులో విలవిలలాడుతుందని భావించి దానిపై విప్లవోద్యమాలలో వున్నాడు.

"తాకట్టులో భారతదేశం" గ్రంథం రాశాడు. ఫలితంగా ప్రభుత్వం కేసుపెట్టి జైలుకంపింది. సెషన్సు కోర్టులో కూడ తాను నమ్మిన తాకట్టులో భారతదేశం పరిస్థితినే విన్నవించాడు. స్వేచ్ఛకి, నిజాయితీకి, విప్లవానికి నాగిరెడ్డి పర్యాయపదమై పోయాడు. ఇంతలో ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితిని విధించింది. అజ్ఞాతంలోకి వెళ్ళాడు. హైద్రాబాదు కుట్ర కేసు, పార్వతీపురం కుట్రకేసు నాగిరెడ్డిపై వచ్చాయి.

తన జీవితమంతా ప్రభుత్వాలతో, పోలీసులతో పోరాటాలతోనే పోయింది. ప్రజాసేవకే అంకితమయాడు. ఆదిలో బ్రిటీషు వలసవాదం - సామ్రాజ్యవాదానిని వ్యతిరేకించాడు. భూస్వాముల పై ప్రత్యక్ష పరోక్ష యుద్ధం చేశాడు. శాసనసభ్యుడుగా, పార్లమెంటు సభ్యుడుగా ప్రభుత్వంపై పోరాటం చేశాడు. తండ్రిని కూడ ఉపేక్షించలేదు.

1940లోనే రెండవ ప్రపంచయుద్ధంలో మనదేశం పాత్రకు వ్యతిరేకంగా "యుద్ధం - దాని ఆర్థిక ప్రభావం" పుస్తకం వ్రాసినందుకు అరెస్టు కాబడి జైల కెళ్ళి 1 సంవత్సరం శిక్ష అనుభవించాడు. తిరుచిరాపల్లె జైలు నండి విడుదలై జైలు వెలుపలి వాకిట్లోకి రాగానే భారత రక్షణ చట్టం క్రింద డిటెన్యూగా అరెస్టు చేసి తీసుకెళ్ళారు పోలీసువారు.

విడుదలైనాక 1946లో "ప్రకాశం ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేశారు. ఒక సంవత్సరం జైలులో ఉన్నాడు. 1951లో మొదటి సాధారణ ఎన్నికల ముందు డిటెన్యూగా నిర్బంధించారు. జైలులో వుండే గెలిచాడు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో అరెస్టు

(తరువాతి భాగం 52 వ, పేజీలో)

(10వ, పేజీ తరువాత...)

రమణారెడ్డి తదితరులు. వీరి నటనాప్రతిభ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

ఆ కాలంలో నటులు ఇతర సంస్థలు తీసే సినిమాల్లో హీరో వేషం వేయడం కంటే విజయావారి సినిమాల్లో ఎక్స్‌ట్రా వేషం వేయడమే మిన్నగా భావించేవారు. చాలా మంది నటులకు విజయావారి సినిమాల్లో నటించాలనే కోరిక మాయాబజార్తో తీరింది. ఆ సినిమాలో నాటి చిత్రరంగంలోని నటులందరూ కనిపిస్తారు.

అక్కినేని నాగేశ్వరరావుకు విజయావారి సినిమాల్లో నటించే అవకాశం మొదట మిస్సమ్మ సినిమాతో వచ్చింది. చిత్రరంగంలో అడుగుపెట్టడమే హీరోగా అడుగుపెట్టిన ఆయన ఆ సినిమాలో పూర్తిస్థాయి హాస్యపాత్ర పోషించాడు. మాయాబజార్ తర్వాత ఆయనకు గుండమ్మకథలో సహనాయకుడి పాత్ర వేసే అవకాశం వచ్చింది. అది ఆయనకు నూరవ సినిమా కూడా. అది గొప్ప అదృష్టంగా భావించిన ఆయన ఆ సినిమాకు పారితోషికం తీసుకోలేదు. కానీ నాగిరెడ్డి ఆయనకు ఇవ్వవలసిన మొత్తాన్ని ఒక విద్యాసంస్థకు విరాళంగా ఇచ్చేశాడు. ఎల్వీ ప్రసాద్ (షావుకారు, పెళ్ళిచేసిచూడు, మిస్సమ్మ) బీ కె.వి.రెడ్డి (పాతాళభైరవి, మాయాబజార్, జగదేకవీరునికథ, మొ), కమలాకర కామేశ్వరరావు (చంద్రహారం, గుండమ్మకథ) కె.వి.రెడ్డి, కమలాకర కామేశ్వరరావు లిద్దరూ మొదట్నుంచి విజయ-వాహినీ సంస్థల్లోనే పనిచేస్తున్నారు. ఇద్దరిలో ఎవరికి దర్శకుడిగా అవకాశమొచ్చినా ఇంకొకరిని సహాయదర్శకుడిగా తీసుకోవాలనుకున్నారు. ఆ అవకాశం మొదట కె.వి.రెడ్డికే వచ్చింది.

(51వ, పేజీ తరువాత...)

**అయినాడు.**

**1962లో, 1964లో భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు. 1969లో ప్రివెంటివ్ డిటెన్షన్ అక్టు క్రింద అరెస్టు చేశారు. హైకోర్టు ఆర్డరుతో ఆ సంవత్సరం డిసెంబరు 1వ తేదీన విడుదల అయాడు. కాని అదే డిసెంబరు 19వ తేదీన భారతీయ శిక్షాస్మృతి 121ఎ సెక్షన్, మరికొన్ని సెక్షన్ల క్రింద (భారతదేశం పై యుద్ధానికి కుట్ర వగైరాలు) నేరం మోపి అరెస్టు చేయగా 1972లో విడుదలైనాడు.**

**చివరగా 26-6-1975న ఇందిరాగాధీ అత్యవసర వరిస్థితిని విధించగా అజ్ఞాతంలోకి వెళ్ళాదు. అనారోగ్యుడైనాడు. వెంకట్రామయ్య అనే మారుపేరుతో హైదరాబాదూ ఉస్మానియా జనరల్ అనువత్రిలో చేరాడు.**

**28-7-1976న ఉదయం అనువులు బాశాడు. తన చెల్లెలు రవు పార్థివ దేహాన్ని ఇంటికి తరలిస్తుండగా దారిలో అనంతపురం గవర్నమెంటు అనువత్రికి తీసుకెళ్ళారు.**

**వత్తిడి తట్టుకోలేక హాస్పిటల్ వద్ద శవపరీక్ష జరిగే వరకు ప్రజల నందర్శనకు అవకాశమిచ్చారు. తరువాత శవాన్ని నీలం థియేటర్ వరకు 30,000 మంది ప్రజలే తీసుకొని వెళ్ళారు.**

**తరిమెలలో నాగిరెడ్డి స్మారక స్థూపం వేశారు. నాగిరెడ్డి" అన్నాడు కానూ సన్యాల్. "లోకోత్తరుడు మా తరిమెల నాగిరెడ్డి" అన్నాడు విద్వాన్ విశ్వం.**

❊

# సాయుధ పోరాటంలో రెడ్లు

సుందరరెడ్డి గారు నెల్లూరుజిల్లా బత్తులవల్లి గ్రామంలో గుంట్ర చెంచరెడ్డి, రంగమ్మ గార్లకు జన్మించాడు. ఆయన విద్యాభ్యాసం తన మేనమామవులకం రాచుక్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో చీరాలలో సాగింది. 1934లో హిందీ సాహిత్యరత్న అభ్యసించుటకు అలహాబాద్ హిందీవరకు వెళ్ళాడు. అక్కడ లాలదూర్ శాస్త్రి, పురుషోత్తమదాన్ టాండన్లు ఆయనకు అధ్యాపకులు. సహాయ నిరాకరణోద్యమంలో అలహాబాద్ హిందీ విద్యాపీర్ మూతవడగా లాల్బహదూర్ శాస్త్రి సిఫారసుతో సుందరరెడ్డి కాశీ విద్యాపీలో - శాస్త్రి పట్టా కోసం ప్రవేశించాడు. తరువాత అదికూడ మూతబడగా ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదివాడు.

1941 ఆగములో మేనమామ కుమార్తె వజ్రమ్మతో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలిగారు.

28-10-1942 తేదీన డా? కట్టమంచి రామలింగారెడ్డి గారు సుందరరెడ్డిని ఆంధ్రా యూనివర్శిటీలో హిందీ ట్యూటరుగా నియమించాడు. 1944లో హిందీ వందిత నిగా పదోన్నతి పొందాడు. 1965 వరకు ఆంధ్రా యూనివర్శిటీలో సంస్కృతి శాఖ, హిందీశాఖల కొరకు ప్రయత్నాలు చేశాడు. 1965లో హిందీశాఖ ప్రారంభమైంది. తన చొరవతో సందరరెడ్డి హిందీశాఖకు సొంతభవనం ఏర్పాటు చేయించాడు. తరువాత సుందరరెడ్డి ఆంధ్రా యూని వర్శిటీలో హిందీశాఖ ఉపన్యాసకులుగా, రీడరుగా, ఆ శాఖకు ప్రప్రథమ ఆచార్యునిగా వదోన్నతులు పొందాడు. ఆయన నిర్దేశకత్వంలో సుమారు 50 మంది వరి శోధకులు హిందీలో డాక్టరేట్లు, యం.ఫిల్. పట్టాలు పొందారు. ఆయన సాహిత్యంపై కూడ వరి శోధనలు జరిగి డాక్టరేట్ పట్టాలు కొందరు పొందారు. ఆయన దాదావు 12 ప్రముఖ గ్రంథాలు రాశారు.

ప్రొ. సుందరరెడ్డి హిందీ భాషలో అనేక గ్రంథాలు రాశాడు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కూడ వలుగ్రంథాలు రాశాడు. ఆయనపై గ్రంథాలు వెలువడ్డాయి.

సుందరరెడ్డి చేసిన హిందీ భాషా సేవలను కొనియాడుతూ వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలు వలు బిరుదులు, పురస్కారాలను ఇచ్చాయి. 1966లో హిందీ ప్రచార్ సభ

హైదరాబాదు శాఖవారు "సాహత్యాచార్య (డి.లిట్.) బిరుదు ప్రదానం చేశారు. 1974లో కాశీలోని రామచరితమానస్ వారు తామ్ర పత్రాన్నిచ్చి గౌరవించారు. దక్షిణ భారత హిందీ

ప్రచారసభ



మద్రాస్ సంస్థ తరవున జరిగిన స్వర్ణోత్సవ సభలో భారత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా "నర్వశ్రేష్ఠ రచనాకా వురస్కారాన్నందుకున్నారు. ఆయన రచించిన "బోద్ ఔర్ బోధ్ కు 1976లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారమిచ్చి గౌరవించింది. 1984లో ప్రయాగలోని హిందీ సాహిత్య నమ్మేళన్ నంన "సాహిత్య వాచన్పతి" బిరుదునిచ్చి సన్మానించింది.

1988లో బీహార్ ప్రభుత్వం "అహిందీ భాషీ పాందీ నేవీ నమ్మాన్" బిరుదు నిచ్చింది. 1990లో ఆంధ్ర విశ్వవిద్యాలయం డి.లిట్. నిచ్చి గౌరవించింది. 1993లో ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షుడైనాడు. 1996లో ఆగ్రాలోని కేంద్రీయ హిందీ సంస్థాన్ వారు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా "నుబ్రహ్మణ్య భారతి" పురస్కారం అందించారు.

1997లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం "సౌహార్ద్ పురస్కారమిచ్చి నత్కరించింది. నుందరరెడ్డి దేశంలోని వలు విశ్వవిద్యాలయాలలో దాదాపు 200కు పైగా వరిశోధనా వలు నవచ్చించారు.

నుందరరెడ్డి చేస్తున్న హిందీ భాషా సేవను గుర్తించి భారత ప్రభుత్వం ఈయనను వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలలో పాందీ నలహా మండలి సభ్యునిగా నియమించింది. కేంద్ర సలహా ముందళ్ళ సభ్యునిగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, తంతి, తపాలా మంత్రిత్వశాఖ మరితర శాఖలు నియమించుకున్నాయి.

1976లో మారిషన్లో జరిగిన ప్రపంచ పాందీ మహాసభలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరవున ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షునిగా, ఉత్తర దక్షిణ భారతదేశంలోని విశ్వవిద్యాలయాల ప్రొఫెనర్లు రీడ్లు నియామకాల ఎంపిక నమితి సభ్యునిగా, విశాఖ పొందీ వరిషత్ గౌరవ అధ్యక్షునిగా మలితర హిందీ నంబంధిత, పుస్తక, రచన, ప్రచురణ కమిటీలలో నుందరరెడ్డి సేవ నిరుపమానమైనది.

సుమారు 40 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో కొనసాగి, అపార అనుభవాన్ని గడించి, వేలాదిమంది విద్యార్థులను, పరిశోధకులను, అధ్యావకులుగా, సాహిత్యవేత్తలుగా తీర్చిదిద్ది నటువంటి ప్రొ, సుందరరెడ్డి 1979 ఏప్రిల్ నెలలో వదవీ విరమణ చేశాడు.

వదవీ విరమణానంతరం న్యూఢిల్లీలోని యు.జి.వి. ఈయనను ఎమిటన్ ప్రొఫెసర్‌గా నియమించింది.

30-3-2005న స్వర్గస్తులైన ఆచార్య నుందరరెడ్డి జీవితం నేటి తరం అధ్యావకులకు ఆదర్శం. ఆయన వ్యక్తిత్వం మరియు రచనలు అనుసరణీయం. దక్షిణ భారత హిందీ సేవకులలో ముందరరెడ్డి సుస్థిరస్థానాన్ని నంపాదించాడు.

పట్టుదల, కార్యదక్షత, అంకితభావం పుష్కలంగా గల నందరరెడ్డి నేడు మన మధ్య లేకపోయినప్పటికి ఆయన రచనలు మరియు హిందీ భాషాభివృద్ధికి దేశమంతటా వివిధ హిందీ భాషేతర రాష్ట్రాలలో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ❋

# ప్రజారంజక పాలకుడు – వెంకట రెడ్డి

విజయ నగర రాజుల కాలంలో రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వీర కృష్ణారెడ్డి అను క్షత్రీయుడు పాతపల్లె, సూగూర్ గ్రామాలను కొని అభివృద్ధి చేసి ఈ సంస్థాన స్థాపనకు బీజాలు వేశాడు.

వీరి మునిమనుమడు గోపాలరావు. గొప్ప పండితుడు. పాలకుడు. ఎనిమిది భాషలలో విద్వాంసుడు. అందుకే ఇతనిని అష్టభాషి బహిరీ గోపాలరావుగా పిలుస్తారు. ఇతనికి మొదట్లో సంతానం లేకపోవడంచే బంధువుల బిడ్డ వెంకటరెడ్డిని దత్తత తీసుకున్నాడు. తరువాత సంతానం కలిగినా ఈ దత్తపుత్రుడే పాలకుడయ్యాడు.

వెంకటరెడ్డి తన దత్తుతల్లి పేర జానంపేట ను, దత్తుతండ్రి పేరిట గోపాలపేటను ఏర్పాటు చేశాడు. మొగలుల రాజ్యాధికారాన్ని ధిక్కరించాడు. తత్ఫలితంగా దక్కను సుబేదారు జానంపేటపై దండెత్తగా వీరోచితంగా తన సేనలతో పోరాడి, చివరకు సైన్యాన్ని కోల్పోయి, దిక్కుతోచని దుస్థితిలో అభిమానవంతుడై తప్పించుకునిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని వీరత్వాన్ని కీర్తిస్తూ ఈ ప్రాంతపు శారదగాండ్రు పాటలు కట్టి ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో పాడుతూనే ఉంటారు.

వెంకటరెడ్డి అనంతరం అతని కుమారుడు బహిరి చినగోపాలరావు (తాతగారిపేరు) పాలకుడయ్యాడు. ఇతను కుతుబ్ షాహీ రాజులకు సన్నిహితముగా ఉండేవాడు. అసఫ్ జా అర్కాట్ మీదికి యుద్ధానికి వెళ్తూ, తన రాజధాని బాధ్యతలను గోపాలరావుకు అప్పగించాడంటే, వారికి ఇతనెంత విశ్వాసియో అర్థమవుతుంది. ఈ గోపాలరావు 1746 లో మరణించాడు.

ఇతని అనంతరం ఇతని కుమారుడు సవై వెంకటరెడ్డి సూగూరు పాలకుడయ్యాడు. ఇతనే రాజధానిని సూగూరు నుండి శ్రీరంగపురం (నేటి శ్రీరంగాపురం) నకు మార్చాడు. ఇతని కాలం నుండి దాదాపు 50 సంవత్సరాల పాటు శ్రీరంగపురం రాజధానిగా భాసిల్లినది. తరువాతి కాలంలో రాజధాని వనపర్తికి మార్చబడింది. తొలిదశలోని వనపర్తి రాజులు 2000 మంది పదాతి దళము, 2000 మంది అశ్విక దళాలు కల సైన్యమును నిర్వహించేవారు. 1727 వరకు సంస్థానానికి సుగూరు రాజధానిగా ఉండేది. దాని పేరు మీదుగా సంస్థానాన్ని సుగూరు సంస్థానము అని పిలిచేవారు. కానీ తర్వాత కాలంలో వనపర్తిని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. పరిపాలనా సౌలభ్యము కొరకు సంస్థానమును “సుగూరు”, “కేశంపేట్” అను రెండు తాలూకాలుగా విభజించి, ఇద్దరు తహసీల్దారులను నియమించారు. 1823లో రాజా రామకృష్ణరావు తరువాత ఆయన దత్తపుత్రుడు మొదటి రామేశ్వరరావు సంస్థానాధీశుడయ్యాడు. ఆధునిక భావాలున్న రామేశ్వరరావు మంచి పరిపాలనదక్షుడు. తన రాజ్యపు చుట్టుపక్కల అమలులో ఉన్న బ్రిటీషు పాలనా విధానాలను అనుసరించే ప్రయత్నాలు చేశాడు.

1830 కాలంలో కొల్లాపూరు సంస్థానానికి వనపర్తి సంస్థానానికీ తీవ్రమైన ఘర్షణ జరిగిందని యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య పేర్కొన్నారు. 1843 మార్చి 17న నిజాము సికందర్ ఝా, రాజా రామేశ్వర రావుకు గౌరవ చిహ్నముగా “బల్వంత్” అను బిరుదును ప్రధానము చేశారు.

రెడ్డి సామాజికవర్గంలో కేవలం 8 ఉప వర్గాలు మాత్రమే ఉన్నాయని నేను అనుకోవడం లేదు. ఏది ఏమైనా నా రాష్ట్రమైన తెలంగాణను పరిగణనలోకి తీసుకున్నంత వరకు ఉన్నాయి. మోటాటి రెడ్డి – అటువంటి వర్గం క్రింద " వనపర్తి" , " గోపాల్‌పేట్ " సంస్థం పాలకులు ప్రసిద్ధి చెందారు .

పాకనాటి రెడ్డి – ఈ ఉపవర్గం రెడ్డిలు రాయలసీమ (పాకనాడు ప్రాంతం) పరిసర ప్రాంతం నుండి తెలంగాణకు వలస వచ్చినట్లు చెబుతారు. వారిలో " గద్వాల్", "దోమకొండ", "పాపన్నపేట", "ఆత్మకూర్-అమర్చింత""బోరవెల్లి" సంస్థానం పాలకులు ప్రసిద్ధి చెందారు .

చౌదరి రెడ్డి(సౌదరి రెడ్డి ) – "చౌదరి/చౌదరి" వంటి బిరుదులను ఇచ్చిన తెలంగాణ ఇస్లామిక్ పాలన సమయంలో ఇతరులతో పోలిస్తే ఈ వర్గం చాలా ఆలస్యంగా జోడించబడిందని భావించబడుతుంది . కోమటి వర్గాన్ని షావుకార్లుగా పిలిచినట్లే తెలంగాణలో స్థానికంగా కొన్ని సార్లు రెడ్డిలను సౌదార్లు అని పిలిచేవారు.

దేశ్‌ముఖ్ రెడ్డి – "దేశ్‌ముఖ్" కూడా జమీందారీ కుటుంబాలకు ఇచ్చిన బిరుదు కాబట్టి ఈ వర్గం కూడా ఇస్లామిక్ పాలన యొక్క ఆవిష్కరణ. ప్రత్యేక ఉప కేటగిరీ కాకుండా దేశ్‌ముఖ్ టైటిల్ పైన 3 ఉప వర్గాలకు కూడా ఇవ్వబడింది.

గుడాటి రెడ్డి – నేను విన్నంత వరకు పైన పేర్కొన్న 4 వర్గాలు కూడా గుడాటి రెడ్డిలు ఎక్కువగా భూములను కలిగి ఉన్న భూములను కలిగి ఉండటమే కాకుండా సంప్రదాయబద్ధంగా పాలించేవారు. కాబట్టి వారిని ఎక్కువగా పటేల్ అని పిలుస్తారు, అక్కడ ఇతర 4 వర్గాలను డోరా (లార్డ్) దిగువ చివర పటేల్ అని పిలుస్తారు మరియు వారు ఏదైనా సమస్థానాలను కలిగి ఉన్నట్లయితే రాజా కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారు.

రెడ్డి గాండ్ల – ఈ సంఘం రెడ్డిని బిరుదుగా పెట్టినా . వారిని సాంప్రదాయ రెడ్డి సామాజికవర్గంలో భాగంగా చూడలేదు. వారి ప్రధాన వృత్తి " గానుగ " అంటే చమురు సంబంధిత పని.

ఇవి కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో మనం కనుగొనగలిగేవి కూడా ఉండవచ్చు

పంతా రెడ్డి – వారిలో రెడ్డి రాజవంశానికి చెందిన రాజ కుటుంబం ప్రసిద్ధి చెందింది .

పెదకంటి రెడ్డి, భూమంచి రెడ్డి, దేశేటి రెడ్డి

పలనాటి రెడ్డి (పలనాడు ప్రాంతానికి చెందిన వారు)

వెలనాటి రెడ్డి (వెలనాడు ప్రాంతానికి చెందిన వారు)

ప్రసిద్ధ వ్యక్తుల గురించి నాకు ఖచ్చితంగా తెలియదు. వారు లింగాయత్ సూత్రాలకు కట్టుబడి ఉంటారు అంటే జానేయు/జంధ్యం ధరించడంశాఖాహార ఆహారాన్ని అనుసరిస్తారు.

# రెడ్డి రాజుల రాజ్య వైభవం

ఒక కాలాన్ని, ఆ కాలపు పరిస్థితులను గురించి అధ్యయనం చేయడానికి శిలాశాసనాలు, కట్టడాలు, నాణాలు, ఆ రోజులలో విలసిల్లిన వివిధ సాహిత్యగ్రంధాలను పరిశీలించినప్పుడు లేదా ఆ కాలంలో వచ్చిన పాలనాపరమైన గ్రంధాలలో చరిత్రకారులు వ్రాసుకున్న సూచనల ఆధారంగా పూర్వపు రోజులలో ఎలా ఉండేదనే విషయాన్ని తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది.

కానీ, రెడ్డి రాజుల కాలంలో వ్రాయబడిన గ్రంధాలు, వారి వైభవాన్ని గురించి ప్రశంసించబడిన గ్రంధాలు కాలగర్భంలో కలిసిపోయాయి. అయినా సరే, సాహిత్య కళాపోషకులు కావడం చేత, ప్రజారంజక పరిపాలనతో అందరి మన్నలను పొందిన పరిపాలన చేత కొన్ని రచనలలో రెడ్డి రాజుల ప్రశస్థి, పరిపాలన విధానాలను వివరించారు.

రెడ్డి రాజులు అప్పటికే కాకతీయ రాజులు అందుబాటులోకి తెచ్చిన సప్తాంగసమన్విత విధానాన్ని అనుసరించారు. అంటే 1. రాజు, 2. మంత్రి, 3. రాజ్యం, 4. దుర్గం, 5. కోశం, 6. సైన్యం, 7. మిత్ర రాజ్యాలు.రాజు సర్వాధికారి, మంత్రి, సేనాపతి మరియు పురోహితుడు సహాయకులుగా ఉండేవారు.

పరిపాలన సౌలభ్యం కోసం భూములను సీమలుగా, వాటిని నయంకరములు, నాడులు, స్థలాలు తిరిగి వాటిని గ్రామాలుగా విభజించేవారు. ప్రభుత్వానికి ముఖ్య ఆధాయం భూమి శిస్తు.

ఇది పంటలో ఆరవ వంతుగా నిర్ణయించారు. నాయంకరులు, సామంతులు చెల్లించే కప్పం మరో ఆదాయమార్గంగా ఉండేది. ధాన్యం రూపంలో వసూలు చేసిన ధాన్యం రాచగాదెలో నిల్వచేసేవారు.

ప్రోలయవేమారెడ్డి పరిపాలన కాలంలో పుల్లరి పేరుతో బీడు భూములపై శిస్తు, ఇల్లరి అనగా ఇంటి పన్ను మరియు దండాదాయం అనగా జరిమానాల ద్వారా వసూళ్లు. రేవు పట్టణాలలో వాణిజ్య సుంకాలు ఉండేవి. పరిపాలన వ్యవస్థలో అతి చిన్నది గ్రామం. గ్రామ పరిపాలనకు భటులు ఉండేవాళ్లు. వారు రెడ్డి, పెదకాపు, పురోహితుడు, కరణం, తలారి ఉండేవారు. కులవృత్తుల వారికి జీతాలు కాకుండా మేరలు ఉండేవి. కమ్మరి, కుమ్మరి, కంసాలి, వడ్రంగి, చాకలి, మంగలి, శెట్టి, చర్మాకారులు... ఇవి ఆ కాలంలో గ్రామకుల వృత్తులు. దీని వలన అందరికి పని లభించే విధంగా ఉండేది.

రాజు గారి ఆధీనంలో రాచ ఊళ్లు ఉండేవి. ఇవి కవులకు, రైతులకు రాజుగారు అంకితం ఇచ్చేవారు. సేనాపతుల ఆధీనంలో కొన్ని భూములు ఉండేవి. కాని, అమ్మడానికి హక్కు ఉండదు. జాగిర్ధారీ గ్రామాలు అనేవారు. బ్రాహ్మణులు వంశపారంపర్యంగా అనుభవించే అగ్రహారాలు, ఇవిగాక ఆలయాల నిమిత్తం దానమిచ్చిన భూములు కూడా ఉండేవి. గ్రామస్థాయిలో రెడ్డి, కరణం కలిసి ప్రభుత్వం.

తలారి గ్రామరక్షక భటుడు. వ్యవసాయం భూములకు నీటి ఆధారం అయిన చెఱువులు, కుంటల మరమత్తుకోసం మాన్యంగా కొంత భూమిని వ్యవహరించేవారు. రాజ్యంలో భూమి అంతా రాజుదే. ప్రత్యేక పట్టాలు ఏమి ఉండవు. సమిష్టిగా వ్యవసాయం చేసి, ప్రభుత్వానికి చెల్లించవలసిన

**(తరువాత భాగం 60వ, పేజీలో)**

( 52 వ, పేజీ తరువాత )

స్త్రీల ధన మాన ప్రాణాలను దోచుకుంటున్నారని తెలిసి 19-5-1948న వరంగల్ జిల్లా కొడకండ్లలో రజాకార్ల శిబిరంపై సాయుధ దాడిచేసి కొందరిని మట్టుబెట్టాడు.

పాలకుర్తిలో జరిగిన సభకు రజాకార్ల పోలీసుల నుండి గట్టి ప్రతిఘటన ఎదురైంది. చాకలి ఐలమ్మ ఇల్లు, పొలంపై ఐడి కుటుంబసభ్యులను రజాకార్లు, భూస్వాములు కొట్టి వంటను దోచుకొనిపోయి తప్పుడు కేసు పెట్టినవుడు బి.ఎన్., తన దళసభ్యులు పాలకుర్తికి పోయి ఐలమ్మకు రక్షణగా నిలిచి ఆమెపొలంలోని వంటను తిరిగి ఆమెకు చేర్చారు.

అవుడు పోలీసులు దేశముఖ్ గూండాలు బి.ఎన్.ను అరెస్టు చేసి చెప్పటానికి అలవిగాని అవమానం చేశారు.

1946లో బి.ఎన్. అజ్ఞాతంలోకి పోయి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిర్బంధ ధాన్యం లేవీ వసూళ్ళను వ్యతిరేకిస్తూ అనేక గ్రామాలలో ఉద్యమాన్ని నిర్మిస్తూ, నిజాం సాయుధ గూండాల పోలీసు దాడులను వ్యతిరేకిస్తూ యువకులకు సాయుధ శిక్షణ నిచ్చాడు.

తుంగతుర్తి, ఆలేరు, నోముల గ్రామాలలో రజాకార్లపై సాయుధ దాడులను చేశాడు. రజాకార్లపై దాడులకు గెరిల్లా దళాలను నిర్మించాడు. దున్నేవాడిదే భూమి కార్యక్రమాన్ని, భూమి వంపకం కార్యక్రమానిని బి.ఎన్. దేవులపల్లి వెంకటేశ్వరరావుతో కలిసి చేపట్టాడు. దాదాపు మూడు వేల గ్రామాలలో వది లక్షల ఎకరాల భూమిని తెలంగాణా ప్రజలు గ్రామ కమిటీల నాయకత్వంలో స్వాధీనం చేసుకొని వంచుకున్నారు. దాదాపు మూడువేల గ్రామాలలో నిజాం ప్రభుత్వానిని స్తంభింపజేసి ప్రజారాజ్యాలను స్థాపించారు. నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూ ముందుకు సాగారు.

చెరువుల్లో పూడికల తీస్తూ అధిక ఆహారోత్పత్తులను సాధించారు. యూనియన్ సైన్యాలు కూడ ప్రవేశించినందున బి.ఎన్. సైన్యం అజ్ఞాత ప్రాంతాలకు చేరుకున్నారు.

20-10-1961న పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్యగారలు బి.ఎన్.తో చర్చించకుండానే తెలంగాణా సాయుధ బోరాట విరమణ నిర్ణయం తీసుకున్నారు. దీనిని బి.ఎన్. వ్యతిరేకించాడు. చర్చలు జరిగాయి. కొంతకాలం సాయుధ పోరాట విరమణ తీసుకొని ఎన్నికలలోకి ప్రవేశించారు.

తెలంగాణా సాయుధ పోరాట విరమణానంతరం, బి.ఎన్. 1954 వరకు అజ్ఞాతంలో వుండి అరెస్టు కాబడి 1957 ఎన్నికలలో సూర్యాపేట శాసనసభకు ఎన్నికైనాడు. తరువాత 1967లో కూడ శాసనసభకు ఎన్నికైనాడు. ఆ తరువాత మూడుసార్లు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు కమ్యూనిస్టు పార్టీ తరవునే ఎన్నికైనాడు.

నల్లగొండ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా, రైతుసంఘం అధ్యక్షుడుగా, జాతీయ జలవనరుల స్థాయీసంఘం సభ్యునిగా ప్రజాసేవే పరమావధిగా భావించి జీవితాన్ని కర్పూరంగా కరిగించారు.

**( తరువాతి భాగం 65 వ, పేజీలో )**

# భోళా శంకరుని "శివ(ఉద్భవ) రాత్రి"

మాఘ కృష్ణ చతుర్దశి రోజును జరుపుకునే తెలుగు పండుగ మహా శివరాత్రి, శివరాత్రిని తెలుగువారు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు.



## మహా శివరాత్రి చరిత్ర

కైలాసంలో పరమేశ్వరుడు నిత్యం తపస్సులో ఉండేవాడు. కైలాసానికి సమీపంలో పర్వత రాజు హిమవంతుడు, అతని భార్య మేనకా నివాసం ఉండే వారు.

వారి కుమార్తె పార్వతీ దేవి. పార్వతీ దేవి శివుడిని ఆరాదించేది, శివుడిని వివాహం చేసుకోవాలనే నిశ్చయంతో ఉండేది.

ఒకరోజు నారద మహర్షి పార్వతీ దేవి అభీష్టాన్ని హిమవంతుడికి వివరిస్తాడు. అపుడు హిమవంతుడు పార్వతీ దేవిని శివుడి పూజకు పంపుతాడు. ధ్యానంలో ఉన్న శివుడిని ప్రసన్నం చేసుకోవటానికి పార్వతీ దేవి పూజలు చేస్తూ కైలాసంలోనే ఉండేది.

ఇది ఇలా ఉండగా తారకాసురుడు అనే రాక్షసుడు స్వర్గాన్ని ఆక్రమణ చేసాడు. అతని ఆగడాలకు అంతులేకుండా పోయింది. దేవతలందరు కలత చెంది బ్రహ్మ దేవుడిని ఆశ్రయిస్తారు.

తారకాసురుని అంతం శివుడికి జన్మించే కుమారుని చేతిలో ఉందని తెలిసిన బ్రహ్మదేవుడు శివ పార్వతుల వివాహం గురించి తలంచి, మన్మదుడిని పిలిపిస్తాడు. మన్మధుడు, అతని భార్య రతీదేవి కలిసి శివుని తపస్సును భంగం చేయటానికి వెళతారు.

మన్మధుడు బాణాలను శివుడిపై విసరగా, తపోభంగం కలిగిన శివుడు ఉగ్ర రూపంతో మూడవ కన్ను తెరవగా, మన్మధుడు భస్మం చెందాడు. ఇదంతా గమనించిన పార్వతీ దేవి శివుడిని కేవలం భక్తితో మాత్రమే ప్రసన్నం చేసుకోగలమని అక్కడినుండి బయలుదేరి, తాను శివుడి ప్రసన్నం కోసం తపస్సు చేయటం ప్రారంభించింది.

పార్వతీ దేవి తపస్సులో ఉండగా శివుడు ఒక మహర్షి రూపంలో వచ్చాడు.

అతను పార్వతితో శివుడు మోసగాడనీ, అతన్ని నమ్మవద్దనీ చెపుతాడు. శివుడిని పరమ భక్తురాలైన పార్వతీ దేవి ఆ మునిపై ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. అప్పుడు ముని శివుడిగా మారి, తన భక్తికి మెచ్చానని, తనను వివాహం చేసుకుంటానని చెపుతాడు.

సకల దేవతలా సమక్షంలో శివపార్వతుల వివాహం జరుగుతుంది. ఈ సందర్భంగానే "మహా శివరాత్రి" ని జరుపుకుంటాము.

## శివరాత్రి పూజావిధి :

శివరాత్రి పూజను దీక్షగా నిర్వహించవలసి ఉంటుంది. శివుడు అభిషేక ప్రియుడు. ఉపవాస దీక్ష మరియు జాగరణలు శివరాత్రి ప్రత్యేకతలు. ఉపవాసం అనగా కేవలం ఒంటిపూట భోజనం మాత్రమే కాదు, భూషణం, సాత్విక ఆహారం తీసుకోవటం, శారీరక మానసిక శౌచలం కలిగి ఉండటం వంటివి ఉండాలి.

ప్రదోష వేళ అనగా సూర్యాస్తమయం, చంద్రోదయానికి మధ్య కలం నుండి శివుడికి అభిషేకం, పూజలు అర్ధరాత్రి లింగోద్భవ సమయం వరకూ అభిషేకాలు చేస్తూ ఉండాలి. మారేడు దళాలపై దీపపు దిమ్మెలను ఉంచి, ఆవునెయ్యితో దీపాలను వెలిగించాలి. శివరాత్రి నాడు విలిగించే దీపాలలో 3 వత్తులను వేయాలి.

శివలింగానికి పానమట్టం ఉన్న వైపు దీపాలు వెలిగిస్తే కుటుంబ సౌఖ్యం కలుగుతుందనీ, పానమట్టానికి అవతలి వైపు దీపాలు వెలిగిస్తే వైరాగ్యం కలుగుతుందనీ నమ్మకం.

రాత్రి జాగరణ తరువాత మరుసటిరోజు పూజలు నిర్వహించి, శివుడికి నైవేద్యాలు సమర్పించి, తాము స్వీకరించి ఉపవాస దీక్షను విరమిస్తారు.

## శివరాత్రి విశిష్టత :

శివుడిని బోళాశంకరుడు అంటారు, అంటే భక్తులను తొందరగా కరుణించి వారిని ఆదుకునే దైవంగా శివుడు ప్రసిద్ధి చెందాడు. శివరాత్రి చాలామంది భక్తులకు ఇష్టమైన పండుగగా, శివుడు ఇష్టదైవంగా నిలిచాడు.

(57వ, పేజీ తరువాత...)

మాడలు అనే పేరుతో పిలిచేవాళ్లు. చెఱువులు, బావులలో ఏతాము, కపిల ద్వారా నీటిపారుదల జరిగేది. పంటలలో వరి, జొన్న, సజ్జ , చెఱకు, ప్రత్తి ముఖ్యమైనవి. జొన్నకలి, జొన్న అంబలి ఎక్కుగా ఆహారంగా స్వీకరించేవారు.

ప్రభుత్వానికి వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, వాణిజ్యం, పన్ను వసూళ్లు, పచ్చికబీళ్లు, పార్కులు, నగదురూపంగా అనుచానంగా వచ్చే ఆదాయవనరులు. భూములు కొలవడానికి గడి అనే కొలబద్ధ ఉండేది. ఆ కొలతను నిర్ణీతంగా ఉండడానికి ఆలయంలో కూడా దీని కొలత చెక్కించి పెట్టేవాళ్లు. తూకములను మాడలలో పిలిచేవారు. బంటు పనికి రోజుకి ఒక మాడ ఉండేది.

వ్యాపారం చేయడానికి శెట్టి, కోమట్లు ముఖ్యం. స్వదేశీ అనగా స్థానిక రాజ్య వర్తకులు, ఇతర రాజ్యాల నుండి వచ్చే వర్తకులను పరదేశీ అని పిలిచేవారు. వాణిజ్యం కోసం ప్రత్యేక అనుమతి పత్రాలను ప్రభుత్వం నుండి పొంది ఉండాలి. మోటుపల్లి రేవును ప్రోలయ మల్లారెడ్డి కైవసం చేసుకొని ఆ రేవు పట్టణాన్ని అభివృద్ధి చేశారు. రెడ్డి రాజుల ఓడల గురించి మార్కోపోలో వివరించారు. ఆ ఓడలు పెద్దవి.

ఒక్కో ఓడలో 150 నుండి 300 మంది పనివారు ఉండేవారు. ఓడలో 6000 మిరియపు బస్తాలు నిలుపుచుండిరి. వర్తకులు ప్రయాణించుటకు అనుకూలంగా 60 గదులో ఓడలో ఉండేవని వ్రాసుకున్నారు.

రెడ్డి రాజులు హైందవులు. ప్రోలయవేమా రెడ్డి, అనపోతారెడ్డి, అనవేమా రెడ్డి శివభక్తులు, కుమారగిరి రెడ్డి, కాటయవేమా రెడ్డి విష్ణు భక్తులు. శైవ, వైష్ణవ బేధాలని పక్కకి నెట్టి ముస్లిం పాలకుల వ్యధ నుండి రక్షించడానికి కంకణం కట్టుకున్నారు.

# రెడ్డి సంఘాల నాయకులకు విజ్ఞప్తి

ఒకప్పుడు రెడ్డి దొరలు .. వారి దుర్మార్గాలు గురించి ఇతర వర్గాలు పెద్ద పెద్ద పుస్తకాలు రాశాయి . కానీ ఆ దుర్మార్గంలో పాలుపంచుకున్న దొరల అనుచరుల గురించి ఎవ్వరూ రాయలేదు. ఎందుకు రాయలేదు అని ఎవ్వరూ ప్రశ్నించలేదు. ఈ క్రమంలో రెడ్డి దొరలు ఒక్కరే వేలెత్తి చూపబడ్డారు.



మంచి చెడు అన్నీ వర్గాల్లో ఉన్నది అనేది జగమెరిగిన సత్యం. అణగారిన వర్గాల అభివృద్ధి అందరి ధ్యేయం. కానీ ఒక వర్గాన్ని నేరుగా వేలెత్తి చూపడం ఆక్షేపణీయం.

తెలుగు సినిమా / సాహిత్య చరిత్రలో ఒక్క రెడ్డి వర్గం తప్ప ఏ ఇతర వర్గాలు వేలెత్తి చూపబడలేదు. నిందించబడలేదు. ఈ నేపథ్యంలో ఏ కులమైనా అది ఆస్తిత్వం... ఆత్మగౌరవం. అన్ని కులాలను గౌరవించాల్సిన అవసరం అందరికీ ఉంది. మరి –

రెడ్డి కులాన్ని కించపరుస్తూ సినిమాలు వస్తుంటే రెడ్డిసంఘాల నాయకులు ఏం చేస్తున్నారు ? సినిమా దర్శకులకు నటినటులకు హెచ్చరిక జారీ చేయకపోతే చరిత్రలో రెడ్డి సామాజిక వర్గం వక్రీకరణకు గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి స్పందించండి.

రెడ్డి గురించి మాట్లాడితే కులగజ్జి అంటారు. ఇక్కడ ప్రదర్శించేది కులగజ్జి కాదు, మనకు తెలియకుండా ఏదో ఒక కులంలో పుట్టడం వల్ల ఆ తాలూకు ఆత్మగౌరవం కోసం ప్రాకులాడటమే.

ఆస్తిత్వ భావుటాను ఎవ్వరో కిందికి లాగుతుంటే పడిపోవడానికో జారిపోవడానికో చూస్తూ ఊరుకోవడానికో మనసొప్పక ఈ వినతి. ❉

# సాహిత్యలోకపు వరాభి - మన పట్టాభి

పట్టాభిరామిరెడ్డి పుట్టింది నెల్లూరులో, తండ్రి రామిరెడ్డి గొప్పదాత, ధనిక, సంప్రదాయ, రాజకీయ కుటుంబం, స్వాతంత్ర సమరయోధుల కుటుంబం. తల్లిదండ్రులు, తోబుట్టువులు స్వాతంత్రోద్యమ కాలంలో జైళ్ళ కెళ్ళారు.

పట్టాభిరామిరెడ్డి గారింటికి గాధీ వచ్చినప్పటి నుండి ఆయన స్వాతంత్రోద్యములో పనిచేశాడు. బెజవాడ గోపాలరెడ్డి పట్టాభిరామిరెడ్డికి మేనమామ, బావకూడాను. పుచ్చులపల్లి సుందరయ్య ఈయనకు బంధువు.

పట్టాభిరామిరెడ్డి స్కూల్, హైస్కూలు విద్య నెల్లూరులో జరిగింది. ఇంటర్మీడియెట్ ప్రెసిడెన్సీ కళాశాల మద్రాసులో చేశాడు. బి.ఎ.కు కలకత్తా శాంతినికేతన్లో చేరాడు. యమ్.ఎ., ఇంగ్లీషు లిటరేచర్ కలకత్తాలో వేరు కాలేజీలో చదివాడు.

అమెరికా కొలంబియా విశ్వవిద్యా లయంలో గణితంలో డిగ్రీ పొందాడు. బెంగుళూరులో ప్రవాసాంధ్రుడైనాడు. రవీంద్రనాధ ఠాగూర్ పై గురుత్వ భావం.ప్రముఖకవి శ్రీశ్రీ కంటే ముందే వరాభి వచన కవిత్వంలో ముందుకొచ్చాడు. ఈయన తిరుగుబాటు కవి. అహంభావ కవి. తన 14వ ఏటనే పద్యం వ్రాయటం మొదలుపెట్టాడు.

నెల్లూరు పత్రిక జమీన్ రైతులో ప్రచురింపబడేవి ఆయన వచన కవితలు. 1939లో "ఫిడేలు రాగాల డజన్" ప్రచురించాడు. దానిలో 12 కవితలుంటవి. ఆధునిక కవిత్వం అనే సాహిత్యపు తాజమహలకు రాళ్ళెత్తిన మొదటి నలుగురు కూలీలలో వరాభి ఒకరు. ఆధునిక కవితా సుందరి ఎక్కిన పల్లకిని మోసిన మొదటి బోయీల్లో వరాభి ఒకరు. ఆయన మరియు శిష్టా, నారాయణ బాబు, శ్రీశ్రీ ఒక కోవలోని వారు.

జననా వేసినా వేధించేవి పన్నలు, ఉదంతికన్నా వదంతి గొప్పది" లాంటివి. తరువాతి పుస్తకం "కవిత నా యిత". "వాణి నా రాణి" అని ఒక కవి అంటే "కవిత నాదయిత" అని వరాభి కావ్యమే ప్రచురించాడు. ఈయన మళ్ళీ మళ్ళీ చదువుకునే గ్రంధాలు మనుచరిత్ర, పానశాల, శ్రీ శ్రీ మహాప్రస్థానం.

అప్పాజోశ్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ (అమెరికా)వారు తమ ఏడవ పురస్కారాన్ని 2000 సంవత్సరంలో బెంగుళూరులో వరాభికిచ్చి గౌరవించారు.

చిత్ర నిర్మాతగా అద్భుత కీర్తి గడించాడు. ప్రముఖ తెలుగు చిత్ర దర్శకుడు కె.వి. రెడ్డి గారితో కలిసి జయంతి పిక్చర్స్ సంస్థ స్థాపించి ఆ బ్యానరుపై పెళ్ళినాటి ప్రమాణాలు, శ్రీకృష్ణార్జున యుద్ధం, భాగ్యచక్రం సినిమాలు తీశాడు.

కర్నాటక రాష్ట్రంలో యు.ఆర్. అనంతమూర్తి వ్రాసిన నవల ఆధారంగా "సంస్కార్ చిత్రం తీశాడు. అందులో వరాభి తన భార్య స్నేహలతారెడ్డిని నాయికూరాలిగా, గిరీష్ కర్నాడ్ నాయకుడుగా సినిమా తీశాడు. దానిని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. తరువాత ఒంగోలు యు.వి., ప్రముఖ సినీ నటుడు

(ఆయన కూడ కవిత్వంలో రవీంద్రనాథ్ ఠాగూర్ అభిమానే) కొంగర జగ్గయ్యగారి సహకారంతో పోరాడగా నిషేధం ఎత్తివేశారు. అంతేకాదు 1970లో దానికి రాష్ట్రపతి స్వర్ణకమలం అవార్డు వచ్చింది.

కన్నడ భాషలో కేంద్ర ప్రభుత్వం బంగారు పతకం వచ్చిన మొదటి సినిమా అదే. దరిమిలా ఆ సినిమా కొన్ని అంతర్జాతీయ బహుమతులు పొందింది. తరవాత చండమారుతం సినిమా తీశాడు. ఇది ఇందిరాగాధీ ఎమర్జన్సీ దూగతాలపై తీశాడు.

కేంద్రం ముందు నిషేధం విధించి తరువాత ఎత్తివేశారు. ఆ తరువాత శృంగారమాన, దేవరకాడు, సినిమాలను కన్నడ భాషలో తీశాడు. ఇవి జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన చిత్రాలే.

వరాభి తల్లి తండ్రులతో విభేదించి స్పానిష్ యువతి స్నేహలతా పావెను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఈమె తమిళ బెంగాలీ దంపతుల బిడ్డ. వీరికి నందన కూతురు, కోణార్క్ కొడుకు, కీర్తన కోడలు, కేయాజుయి వనమరాలు ఉన్నారు. కుల, మత, భాష, ప్రాంత భేదాలు లేని కుటుంబం..

స్నేహలతారెడ్డి 1977లో ఇందిరా గాధీ ప్రకటించిన ఎమర్జన్సీకి బలైంది. డా? రాముడునోహర్ లోహియా జార్జి పెర్నాండెలు వరాభి కుటుంబానికి మిత్రులు. వరాభి కూడ సోషలిస్టు భావుకుడు.

ఎమర్జన్సీలో జార్జి ఫెర్నాండెజ్ అండర్ గ్రౌండ్ కెళ్ళాడు. ఒక రోజు ఆయన వరాభి ఇంటికి రాగా (స్నేహపూర్వకంగా) స్నేహలతారెడ్డి భోజనం పెట్టిందని, తదువరి ఆయన ఎక్కడికి వెళ్ళింది స్నేహలతారెడ్డి చెప్పలేదని అరెస్టు చేసి జైలులో పెట్టారు. 8 నెలలు జైలులో వుండగా పూర్తి అనారోగ్యం వచ్చింది. చనిపోతుందనే అనుమానంతో ఆమె చనిపోక కొద్దిరోజులు ముందు విడుదల చేయగా అనతికాలంలో ఆమె మరణించింది.

నమ్మిన సిద్ధాంతానికి బద్ధుడైయుండి తండ్రి విభేదించినా, ఆస్తి తీసుకొనకుండా వేదగానే జీవించి ప్రపంచ ఖ్యాతి పొందాడు. చివరికి సొత ఇల్లు కూడ లేకుండా రికార్డులు మాత్రం మిగిల్చి వరమువదించిన కీర్తిముతుడు వరాభి రెడ్డి జాతికి కీర్తి తెచ్చిన మహానీయ సంస్కారి. ❊

## మన వేమన పద్యాలు



**ఉదధిలోన నీళ్ళు ఉప్పులుగా జేసె**
**పసిడి గలుగు వాని పిపిన జేసె**
**బ్రహ్మదేవు సేత పదడైన సేతరా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

బ్రహ్మదేవుడు అపారమైన సముద్రాన్ని సృష్టించాడు. కానీ దానిలోని నీరు తాగటానికి వీలులేకుండా ఉప్పుగా ఉంచాడు. అలాగే ఒక సంపన్నుడిని పుట్టించి పిసినిగొట్టు వానిగా మార్చాడు. బ్రహ్మదేవుడు చేసిన పని బూడిదతో సమానం అని అర్థం.

# సాహిత్య వనంలో విరబూసిన వేమన పద్యరత్నాలు

వేమన పద్యాలు తెలుగు సాహిత్యవనంలో విరబూసిన రత్నాలహారాలు. వేమనయోగి పండిత లోకానికే పరిమితమైన 'వేదాంతము' ను అతి సామాన్య మానవునికి కూడా అందుబాటులో వుండేటట్లు స్వచ్ఛమైన అచ్చమైన తేనెలాంటి తేట తెలుగు పద్యాలలో వివరించిన మహానుభావుడు వేమన. తన భావాలను సూటిగాను, స్పష్టముగానురీ తన పద్యాల ద్వారా మృదుమధురమైన భాషలో విప్పి చెప్పినాడు.

ఈ స్పష్టత ప్రాపంచిక విషయాలందు మరీ ఎక్కువ. కాని వేదాంత విషయం జటిలమైనది. కనుకనే ఈ జటిలత్వము వేమనయోగి చెప్పిన వేదాంత విషయ సంబంధమైన కందాది పద్యాలలో కూడా కనిపించుచున్నది. కొన్ని పద్యాలు ప్రపంచ విషయాలకు సంబంధించినట్టు కనిపించుచున్నప్పటికినీ, అవి వేదాంత విషయాలను ప్రకటపరచుచున్నట్టు సూక్ష్మదృష్టి కలవారికి తెలియబడును.

ప్రతి పద్యానికి ఆనాటి చారిత్రక, నైసర్గిక, సాంఘిక నైతిక, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థలతో సంబంధం ముడిపడివుంది. అందువల్లనే ఒకే పద్యం అనేక కోణాలలో అనేక అర్థాలను ఇవ్వగలుగుతుంది. ఇందులకు ఈ క్రింది వేమన పద్యమే నిదర్శనము.

**యువిధము లమర వేమన పద్యంబు**

**లర్ధ మిచ్చు వాని నరసి చూడ**

**చూడ జూడ గలుగు చోద్యమౌ జ్ఞానంబు**

**విశ్వదాభిరామ వినుర వేమ**

వేమన మొదట అన్ని రకాల సాధనలు, యోగాలు చేసి నిజం తెలియలేక చివరకు అంభికా శివయోగి' అను గురువును చేరుకొని సేవించి, ఆతని నుండి ' అచల పరిపూర్ణ రాజయోగము' ను సంపూర్ణముగా గ్రహించినాడు.

గురువ్యాజ్ఞ ప్రకారం తాను తెలిసికొన్న యోగాన్ని ప్రజలందరకు తెలియజేయుటకు వేమన ఉద్యుక్తుడయ్యాడు. అందుకు సాధనంగా వేమన పద్యాన్ని ఎన్నుకున్నాడు. కనుక వేమన మొదట వేదాంతి. తదుపరి కవి. కనుక ఎవరైతే వేమన యొక్క సంపూర్ల వేదాంత వైఖరిని తెలిసికోగలరో, వారే వేమనయోగి పద్యాలకు సరియైన వ్యాఖ్యానాన్ని అందించగలరు ప్రతి పద్యానికి శబ్ద, శబ్దార్థ, లక్ష్య, లక్ష్యాలు వుంటాయి.

సంపూర్ణమైన విషయాన్ని తెలుసుకో గోరువాడు మొదట శబ్దమును విని, తర్వాత దాని అర?మును గ్రహించి, ఆ తర్వాత లక్ష్యమును తెలిసికొని, అటు తర్వాత లక్షార్థమును



సాధించవలెను. ఈ గమనమును సులభతరము చేయుటకు వేమన ప్రతీ పద్యంలో ఏదో ఒక ఉపమానాన్ని చాలా అందముగా ఉపయోగించాడు.

ఆ ఉపమానాలన్నియు జన జీవన స్రవంతిలో నుండి పుట్టినవే.

అవి సామాన్య మానవులకు అతి చేరువలో యుండుట వల్ల ఇంకనూ వారి నాలుకల్లో నాట్యమాడుచూనే వున్నాయి. ఇప్పటి వరకు వేమన యోగి పద్యాలకు సి.పి. బ్రౌన్ మొదలుకొని అనేక మంది వ్యాఖ్యానాలు వ్రాసారు. సి.పి.బ్రౌన్ కు వేమన యొుక్క సంపూర్ణ వేదాంత స్వరూపము తెలియబడనప్పటికినీ ఎంతో శ్రమపడి తన సహచర పండితుల సమక్షంలో తర్జనభర్జనలు జరిపి, మూలం మీద గౌరవం వుంచి, విపరీతార్థాలకు పోకుండా వేమన పద్యాలకు లఘు వ్యాఖ్యలు ఆంగ్లంలో వ్రాసాడు

మిగతావారు ఎక్కువ వరకు వేమన చెప్పిన నీతి పద్యాలనే ఏరుకొని, వాటికి చిలుక పలుకులు పలికినట్లు వ్యాఖ్యానాలు వ్రాసినారు. కాని వేమన కేవలం నీతి సూత్రాలను తన పద్యాలయందు వల్లించిన నీతిబోధకుడే కాడు. ఆతడు మొదట 'తత్వవేత్త' అని మరువరాదు. వేమన చెప్పిన కర్మ, భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముముక్కత్వ, యోగముల గూర్చి మనవారు అసలేపట్టించుకొనలేదు.

ఈ విషయంలో బ్రౌనే కొంతవరకు నయం. ఈతనికి నిజాయితీ ఎక్కువ. అందువల్లే తనకు అర్థంగాని కొన్ని పద్యపాదాలను వేమనకే వదలి పెట్టినాడు. ఇక దేశీయులు నీతి ఒక్కటే ముఖ్యం కాదని తెలిసికోవాల్సివుంది. అంటే నీతి అవసరం లేదని కాదు. నీతి అనగా నడక. ఏమీ తెలిసికోకుండా తాను సంఘంలో చాలా మంచిగా నడచుకొను చున్నాననుకోవడం భ్రమ మాత్రమే. ❉

**( 58 వ, పేజీ తరువాత )**

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు దళితులకు న్యాయం జరగటం లేదని భావించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చి సొంతంగా కమ్యూనిస్ట్ పార్టీని ఏర్పాటు చేసుకొని తిరిగి దానిని సి.పి.ఐ.(యం)లోనే విలీనం చేసి చివరి నిముషం వరకు కమ్యూనిస్టుగానే వున్నాడు. బి.ఎన్. సంస్కరణవాదిగా కూడ ప్రసిద్ధుడు. వితంతువు సరోజినిని పెండ్లి చేసుకున్నాడు. తన సొంత భూమిని పేదలకు పంచాడు.

తోబుట్టువులంతా పోరాటయోధులే. దాయం శశిరేఖ, మల్లుస్వరాజ్యం, సరస్వతి, కుశలవరెడ్డి ఉద్యమాలలో ఉన్నారు. శిక్షలు అనుభవించారు. తెలంగాణా చరిత్రలో ఏడు దశాబ్దాలు బి.ఎన్. నిర్వహించిన పాత్ర అజరామరం.

రైతులు, భూమి, వ్యవసాయ కూలీలు, బి.ఎన్.కు ప్రాణం. భూస్వాముల బానిసతనాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాం ప్రభుత్వాన్ని, రజాకార్లను, నిజాం పోలీసులను ఎప్పుడూ ఎదిరిస్తూనే జీవించాడు. భూమి, భుక్తి కోసం జరిగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచం గర్వించదగ్గ పెద్ద ప్రజాయుద్ధం.

రెండువందల ఎకరాల కామందుల ఇంట పుట్టినా భూస్వామిక వ్యవస నుంచి, వెట్టినుంచి సమాజాన్ని విముక్తం చేయటానికి తుపాకీ పట్టి అగ్రభాగాన నిలిచిన బి.ఎన్. రాజకీయ స్ఫూర్తి, పోరాట స్ఫూర్తి, నిరాడంబరత, నిస్వార్థ జీవనం, అంకిత భావం నేటి తరానికి మార్గదర్శకం. ఇట్టి రెడ్డి యోధుని చరిత్ర సువరాక్షరాలతో లిఖించవలసిందే. ❉

# రెడ్డి జాగృతి – చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/– 3 సంవత్సరాలు – రూ. 1000/–(పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు. ❄

## రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న " రెడ్డి జాగృతి " మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

### రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.
2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.
3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.
4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.
5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❄

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com









రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటే లక్ష్యంగా















రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటే లక్ష్యంగా

RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, Feb 2022

